అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి.
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలని, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :181 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ శనివారం- 06 - జనవరి - 2026

## తిరుమలలో పోటెత్తిన భక్తులు - సామాన్యులకు వైకుంఠ ద్వార దర్శనం



ప్రశాంతంగా శ్రీ వేంకటేశ్వరస్వామి వైకుంఠ ద్వార దర్శనం

వేకువజామున తిరుప్పావై సేవ అనంతరం సర్వదర్శనాలు ప్రారంభం

– పెద్దసంఖ్యలో తరలివస్తున్న భక్తులు

తిరుపతి : తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి వైకుంఠ ద్వార దర్శనం ప్రశాంతంగా సాగుతోంది. మొదటి 3 రోజులు ఎస్ఎస్‌డీ టోకెన్లు కలిగిన మిగతా..2లో

## ఏపీ, తెలంగాణ మధ్య నీటి పంచాయితీల కోసం ప్రత్యేక కమిటీ



ఏపీ, తెలంగాణ మధ్య నదీ జలాల వివాదాల పరిష్కారానికి కేంద్రం కమిటీ

సీడబ్ల్యూసీ ఛైర్మన్ నేత ృత్వంలో పనిచేయనున్న నిపుణుల బ ృందం

గతేడాది జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో దీనిపై నిర?యం

క ృష్ణా? జల వివాదాల ట్రిబ్యునల్-2 గడువును పొడిగించిన కేంద్రం

పెండింగ్ ప్రాజెక్టులు, నీటి పంపిణీపై కమిటీ సమగ్ర అధ్యయనం

హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య దశాబ్దకాలంగా కొనసాగుతున్న క ృష్ణా?, గోదావరి నదీ జలాల వివాదాల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ఓ ఉన్నతస్థాయి నిపుణుల కమిటీని ఏర్పాటు చేస్తూ కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వ శాఖ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. మిగతా..2లో

## రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా ఈ నిర్ణయం



- అసెంబ్లీ సమావేశాలను బహిష్కరించాలని నిర్ణయించినట్లు వెల్లడి
- బీఏసీలో తీసుకున్న నిర్ణయాలకు విరుద్ధంగా సభను నిర్వహిస్తున్నారని విమర్శ
- ముఖ్యమంత్రిని విమర్శించవద్దని చెప్పడమేమిటని స్పీకర్‌పై ఆగ్రహం

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా అసెంబ్లీ సమావేశాలను బహిష్కరించాలని నిర్ణయించుకున్నట్లు

## హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం

- మూసీ పునరుజ్జీవనానికి ప్రత్యేక కార్యాచరణ.. మార్చి 31 డెడ్‌లైన్
- ప్రాజెక్టుకు ఏడీబీ రూ.4 వేల కోట్ల రుణం.. గోదావరి జలాల తరలింపు
- మూసీకి మహర్దశ.. రూపురేఖలు మార్చే బృహత్ ప్రణాళిక ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి
- గండిపేట నుంచి గౌరెల్లి వరకు 55 కి.మీ. ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం
- బాపూఘాట్‌లో ప్రపంచంలోనే ఎత్తైన గాంధీ విగ్రహం ఏర్పాటుకు ప్రణాళిక



మిగతాది 2లో

హైదరాబాద్ : హైదరాబాద్ మహానగర అభివ ృద్ధిలో అత్యంత కీలకమైన మూసీ నది పునరుజ్జీవనంపై తెలంగాణ ప్రభుత్వం పూర్తిస్థాయిలో ద ృష్టి సారించింది. మార్చి 31వ తేదీలోగా ప్రాజెక్టు అంచనాలు పూర్తి చేసి, టెండర్లు పిలవడం ద్వారా అభివ ృద్ధి పనులను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి స్వయంగా వెల్లడించారు.

## కేసీఆర్‌కు దగ్గరగా ఉన్న నేతలను దూరం చేసేలా కవిత మాట్లాడుతున్నారు

- కవిత ప్రస్తుతం బీఆర్ఎస్‌లో ఉన్నారా లేదా అనే విషయం వెల్లడించాలన్న మంత్రి
- కేసీఆర్‌ను విమర్శిస్తే స్పందించిన కవిత, హరీశ్ రావుపై విమర్శలకు స్పందించలేదని వ్యాఖ్య
- కేసీఆర్ వదిలిన రాజకీయ బాణంగా కవిత ఉన్నారన్న కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

హైదరాబాద్: కవిత ప్రస్తుతం కేసీఆర్‌కు సన్నిహితంగా ఉన్న బీఆర్ఎస్ నాయకులందరినీ దూరం చేసే ధోరణిలో మాట్లాడుతున్నారని తెలంగాణ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. కేసీఆర్ రోజూ అసెంబ్లీకి వస్తే బీఆర్ఎస్ పుంజుకుంటుందన్న కవిత వ్యాఖ్యలు ఆమె రాజకీయ భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. అసెంబ్లీ లాబీల్లో ఆయన మీడియాతో మాట్లాడుతూ, కవిత ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీలో ఉన్నారో లేదో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కవిత చేసిన వ్యాఖ్యలను మంత్రి తీవ్రంగా ఖండించారు. కేసీఆర్‌పై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలకు కవిత వెంటనే స్పందించారని, కానీ హరీశ్ రావుపై చేసిన విమర్శలపై ఎందుకు మౌనంగా ఉన్నారో చెప్పాలని కోమటిరెడ్డి

## వల్లభనేని వంశీకి హైకోర్టులో తాత్కాలిక ఊరట



- అరెస్ట్ చేయవద్దంటూ న్యాయస్థానం మధ్యంతర ఉత్తర్వులు
- వంశీతో పాటు మరో 8 మందిపై కేసు నమోదు
- ప్రస్తుతం అజ్ఞాతంలో ఉన్న వంశీ

## దేశంలో వైట్ కాలర్ ఉగ్రవాదం పెరుగుతోంది'

**దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న విద్యావంతులు**

ఢిల్లి : దేశంలో 'వైట్ కాలర్' ఉగ్రవాదం పెరుగుతున్న ధోరణి ఆందోళన కలిగిస్తోందని రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. అత్యంత విద్యావంతులైన కొందరు సమాజానికి, దేశానికి వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో భూపాల్ నోబుల్స్ విశ్వవిద్యాలయం 104వ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమంలో రాజ్‌నాథ్ సింగ్ పాల్గొన్నారు. గతేడాది నవంబర్ 10న ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన కారు బాంబు పేలుడును ప్రస్తావిస్తూ వైట్ కాలర్ ఉగ్రవాదంపై ఆవేదన వ్యక్తం చేశారు. జ్ఞానంతో పాటు విలువలు, నైతికత ఎంత అవసరమో ఆ ఘటన తెలియజేస్తుందని చెప్పారు. రోగులకు ప్రిస్క్రిప్షన్‌పై " అని రాసే వైద్యుల చేతుల్లో " ఉండటం దురద ృష్టకరమని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. మరోవైపు దేశంలోని డిఫెన్స్ స్టార్టప్‌లు అద్భుతమైన పనితీరు కనబరుస్తున్నాయని ఈ సందర్భంగా రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. రాబోయే 15 నుంచి



20 ఏళ్లలో ఆయుధాల తయారీలో భారత్ పూర్తి స్వయం సమ ృద్ధి సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు."వైట్-కాలర్ ఉగ్రవాదం అనే ఆందోళనకరమైన ధోరణి ఈ రోజు దేశంలో పెరుగుతోంది. అత్యంత విద్యావంతులైన వారిలో కొందరు సమాజానికి, దేశానికి వ్యతిరేకంగా పని చేస్తున్నారు. మీరు చూశారు. ఢిల్లీలో బాంబ్ బ్లాస్ట్ జరిగింది. అది చేసింది ఎవరు ఓ వైద్యుడు. రోగులకు ప్రిస్క్రిప్షన్ పైన ఆర్ఎక్స్ రాసిన తర్వాత వైద్యులు మందులు రాస్తారు.

## ఇండోర్‌లో నీరు కాదు విషాన్ని పంపిణీ చేస్తోంది'

**బీజేపీపై రాహుల్ గాంధీ ఫైర్**

- మధ్యప్రదేశ్‌లో కలుషిత నీరు తాగి పలువురు మృతి
- ఈ క్రమంలో ఎక్స్ వేదికగా బీజేపీ సర్కార్ పై మండిపడ్డ రాహుల్ గాంధీ
- పేదలు ఎప్పుడు మరణించినా మోదీ మాత్రం మౌనంగానే ఉంటారని విమర్శలు



ఢిల్లి : మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో కలుషిత నీరు తాగి పలువురు మ ృతి చెందడంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. అక్కడి పరిపాలన కుంభకరు?డిలా నిద్రపోతోందని మండిపడ్డారు. ఇండోర్ ప్రజలకు నీరు కాకుండా, విషాన్ని పంపిణీ చేస్తోందని

## చంద్రబాబు మౌనంగా ఉండడం దారుణం



- ఉపాధి హామీపై కేంద్రం కుట్ర పన్నుతోందని షర్మిల ఆరోపణ
- సీఎం చంద్రబాబు ఏమీ మాట్లాడడం లేదంటూ తీవ్ర విమర్శలు
- 'జీ రామ్ జీ' చట్టంతో రాష్ట్రంపై రూ.4,500 కోట్ల భారం పడుతుందని వెల్లడి
- మోదీ చేతిలో చంద్రబాబు తోలుబొమ్మలా మారారంటూ ఘాటు వ్యాఖ్యలు
- కొత్త చట్టాన్ని రద్దు చేసేలా కేంద్రంపై ఒత్తిడి తేవాలని కూటమికి డిమాండ్

## మావోయిస్టులకు మరో ఎదురు దెబ్బ... తెలంగాణ డీజీపీ ఎదుట లొంగిపోయిన కీలక నేత

- డీజీపీ ఎదుట లొంగిపోయిన మావో నేత బర్సే దేవా
- హిడ్మా ఎన్‌కౌంటర్ తర్వాత మావోలకు భారీ ఎదురుదెబ్బ
- హిడ్మా, బర్సేలది ఒకే గ్రామం

హైదరాబాద్: ఇప్పటికే అనేక సమస్యలను ఎదుర్కొంటున్న మావోయిస్టు పార్టీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. గత కొన్ని నెలలుగా ఎదుర్కొంటున్న సమస్యలు, ఎన్‌కౌంటర్లు, నేతల ఆరోగ్య సమస్యలు, అంతర్గత గ్రూపు సమస్యలు ఇప్పటికే పార్టీని బలహీనపరిచాయి. ఈ సంక్షోభంలో మరో కీలక మావోయిస్టు నేత బర్సే



దేవా ఈ రోజు తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి సమక్షంలో పోలీసుల ఎదుట లొంగిపోయారు. బర్సే దేవా మావోయిస్టు గెరిల్లా లిబరేషన్ ఆర్మీ చీఫ్‌గా పనిచేస్తూ, పార్టీ కార్యకలాపాలను పర్యవేక్షిస్తున్న నేత. ముఖ్యంగా ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు కీలక నేత హిడ్మా మరణించిన తర్వాత, పార్టీకి అవసరమైన ఆయుధాలు, వ్యూహాలు, రక్షణ కార్యకలాపాలన్నింటిని బర్సే దేవా చూసుకుంటున్నారని పోలీసులు తెలిపారు. బర్సే దేవా, హిడ్మా ఒకే గ్రామానికి చెందినవారని, దీంతో మావోయిస్టు పార్టీలో ఆయన పాత్ర మరింత కీలకమని విశ్లేషకులు చెబుతున్నారు. పోలీసులకి లొంగిన తర్వాత, బర్సే దేవా దగ్గర మౌంటెన్ ఎల్ఎంజీని స్వాధీనం చేసుకున్నారు. అలాగే ఆయన పర్యవేక్షించిన మిలిటరీ ఆపరేషనల్ కమాండ్ సభ్యులు కూడా పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఈ పరిణామంతో, మావోయిస్టు పార్టీకి కీలకంగా నిలిచిన నాయకత్వ వ్యవస్థలో పెద్ద గ్యాప్ ఏర్పడింది. మిగతా..2లో

## గుడివాడలో దారుణం.. టీడీపీ నేతపై అటాక్..

- గుడివాడలోని గుడ్‌మేన్ పేటలో టీడీపీ నేతపై హత్యాయత్నం జరిగింది.
- దీంతో స్థానికంగా తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.
- గుడ్‌మేన్ పేట సెంటర్‌లో టిడిపి నేత ఇమ్మాన్యుయెల్‌పై కత్తులు, రాళ్లతో మూకుమ్మడి దాడి చేశారు..



కృష్ణా జనవరి 2: గుడివాడలోని గుడ్‌మేన్ పేటలో టీడీపీ నేతపై హత్యాయత్నం జరిగింది. దీంతో స్థానికంగా తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గుడ్‌మేన్ పేట సెంటర్‌లో టిడిపి నేత ఇమ్మాన్యుయెల్‌పై కత్తులు, రాళ్లతో మూకుమ్మడి దాడి చేశారు వైసీపీ వర్గీయులు. ఇమ్మాన్యు యెల్‌ను చంపేందుకు ప్రయత్నిస్తుండగా.. మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

## మావోయిస్టులకు మరో ఎదురు దెబ్బ... తెలంగాణ డీజీపీ ఎదుట లొంగిపోయిన కీలక నేత

రేపు బర్సే దేవాను మీడియా ముందు ఉంచి, ఆయన లొంగిపోవడంలో వచ్చే ప్రాముఖ్యత, స్వాధీనం చేసిన ఆయుధాల వివరాలు, మిలిటరీ ఆపరేషనల్ కమాండ్ సభ్యుల గురించి డీజీపీ శివధర్ రెడ్డి అధికారికంగా వివరించనున్నారు. ఈ సంఘటన తెలంగాణలోని మావోయిస్టు ఉద్యమానికి పెద్ద దెబ్బగా భావిస్తున్నారు. గతంలో, అనేక మంది కీలక నేతలు ఎన్‌కౌంటర్‌లో మరణించడం, ఆరోగ్య సమస్యలు, పార్టీ అంతర్గత విభజనలు వంటి కారణాలతో ఇప్పటికే ఎంతోమంది సరెండర్ అయ్యారు. తాజాగా బర్సే దేవా కూడా పోలీసుల ఎదుట లొంగిపోయిన తరువాత, పార్టీ వ్యూహాలపై తీవ్ర ప్రభావం పడుతుందని విశ్లేషకులు చెబుతున్నారు. మావోయిస్టు ఉద్యమం ఇప్పటి వరకు చూసుకున్న వ్యూహాలను సరిచూసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడినట్లు తెలుస్తోంది.

## గుడివాడలో దారుణం.. టీడీపీ నేతపై అటాక్..

స్థానికులు అడ్డుకున్నారు. దీంతో వారిపైనా వైసీపీ వర్గీయులు దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఇమ్మాన్యుయెల్‌తో సహా మరో ఇద్దరికి స్వల్ప గాయాలు అయ్యాయి. స్థానికులు పెద్ద ఎత్తున ఘటనా స్థలికి రావడంతో వైసీపీ వర్గీయులు పారిపోయారు. గాయపడిన వారిని హుటాహుటిన గుడివాడ ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించారు. గత రాత్రి నూతన సంవత్సర వేడుకల్లో వైసీపీ నేత రాజేష్‌తో స్వల్ప ఘర్షణ జరిగింది. దీనికి కొనసాగింపుగా ఈ దాడి జరిగిందని స్థానికులు చెబుతున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన గుడివాడ టూ టౌన్ పోలీసులు.. దర్యాప్తు చేపట్టారు. విషయం తెలుసుకున్న కూటమి పార్టీల నాయకులు బాధితులను పరామర్శించారు. మరోవైపు హాస్పిటల్ ప్రాంగణానికి గుడ్‌మేన్ పేట వాసులు భారీగా చేరుకున్నారు.

### ప్రాణహానీ..

వైసీపీ నాయకుల నుండి తనకు ప్రాణహాని ఉందని టీడీపీ నేత ఇమ్మాన్యుయెల్ ఆవేదన వ్యక్తం చేశారు. 15 మంది వరకు తనపై దాడి చేశారన్నారు. వైసీపీ నేతలు రాజేష్, ఎలీషా ప్రోత్బలంతోనే ఈ దాడి జరిగిందని ఆరోపించారు. స్థానికులు స్పందించి అడ్డుకోకుంటే ఇమ్మాన్యుయెల్‌ను చంపేసేవారని కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు.

## కొండగట్టు క్షేత్రానికి ఏపీ డిప్యూటీ సీఎం పవన్

నుంచి 11 గం.30ని. మధ్య డిప్యూటీ సీఎం పవన్ కొండగట్టు క్షేత్రంలో పర్యటించనున్నారు. గతంలో ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత కొండగట్టు ఆంజనేయ స్వామిని దర్శించుకున్న పవన్ .. ముక్కులు చెల్లించుకున్నారు. ఆ సమయంలో అక్కడ నిర్మాణాలకు సంబంధించిన అంశాలను అర్చకులు పవన్ కు వివరించారు. కొండగట్టు క్షేత్రంలో నిర్మాణాలపై సీఎం చంద్రబాబుతో పవన్ సమావేశమయ్యారు. టీటీడీ సహకారంతో కొండగట్టు క్షేత్రంలో నిర్మాణాలు చేయాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సీఎం చంద్రబాబును కోరారు. చంద్రబాబు ఆదేశాలతో టీటీడీ ఛైర్మన్ తో పవన్ చర్చించారు. అనంతరం రూ.35.19 కోట్లు మంజూరుకు టీటీడీ బోర్డు అంగీకారం తెలిపింది. ఈ నిధులతో కొండగట్టు ఆలయంలో దీక్ష విరమణ మండపం, 96 గదుల సత్రం నిర్మాణాలు చేపట్టనున్నారు. ఒకేసారి 2 వేల మంది భక్తులు దీక్షలు విరమించేలా మండపాన్ని నిర్మించనున్నారు. శనివారం పవన్ తో కలిసి టీటీడీ ఛైర్మన్ బి ఆర్ నాయుడు, ఎమ్మెల్సీ హరిప్రసాద్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం , టీటీడీ బోర్డు మెంబర్లు బి.ఆనందసాయి, ఇతర నేతలు పాల్గొనున్నారు. ఆలయం అభివ ృద్ధి పనుల శంకుస్థాపన అనంతరం జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకులు, శ్రేణులతో పవన్ కళ్యాణ్ సమావేశం కానున్నారు. ఆ తర్వాత ఇటీవలి తెలంగాణ పంచాయతీ ఎన్నికల్లో జనసేన మద్దతుతో గెలిచిన వారితో భేటీ అవనున్నారు. ఈ భేటీలు, సమావేశాలు కొడిమ్యాల సమీపంలోని బ ృందావనం రిసార్టులో జరగనున్నాయి.

## వల్లభనేని వంశీకి హైకోర్టులో తాత్కాలిక ఊరట

ఢిల్లీ : వైసీపీ కీలక నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి ఏపీ హైకోర్టులో తాత్కాలిక ఊరట లభించింది. బెజవాడ మాచవరం పోలీసులు నమోదు చేసిన హత్యాయత్నం కేసులో తనను అరెస్టు చేయకుండా ముందస్తు బెయిల్ ఇవ్వాలని వంశీ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా వంశీని అరెస్టు చేయవద్దంటూ కోర్టు మధ్యంతర ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణను వెకేషన్ బెంచ్‌కు వాయిదా వేస్తూ నిర్ణయం తీసుకుంది. కేసు వివరాల్లోకి వెళితే... నూతక్కి సునీల్ అనే వ్యక్తి ఈ నెల 17న మాచవరం పోలీస్ స్టేషన్‌లో వంశీపై ఫిర్యాదు చేశాడు. వల్లభనేని వంశీ అనుచరులు తనపై దాడికి పాల్పడ్డారని, తనను హత్య చేయడానికి ప్రయత్నించారని ఆరోపించాడు. ఈ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు వంశీతో పాటు మరో ఎనిమిది మందిపై హత్యాయత్నం సహా పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. కేసు నమోదైన విషయం బయటకు రావడంతో వంశీ ఒక్కసారిగా అందుబాటులో లేకుండా పోయారు. ఆయన అజ్ఞాతంలోకి వెళ్లినట్టు పోలీసు వర్గాలు తెలిపాయి. వంశీతో పాటు ఈ కేసులో నిందితులుగా ఉన్న ఇతరులు కూడా కనిపించకపోవడంతో, వారిని పట్టుకునేందుకు పోలీసులు ప్రత్యేక బ ృందాలను ఏర్పాటు చేశారు. కొన్ని బృందాలు హైదరాబాద్ కేంద్రంగా గాలింపు చర్యలు చేపట్టినట్టు సమాచారం. ఈ నేపథ్యంలో వంశీ హైకోర్టును ఆశ్రయించి ముందస్తు బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేశారు. తనపై పెట్టిన కేసు రాజకీయ ప్రేరణతో కూడినదని, తప్పుడు ఆరోపణల ఆధారంగా కేసు నమోదు చేశారని వంశీ తన వాదనలో పేర్కొన్నారు. ఇరు పక్షాల వాదనలు విన్న హైకోర్టు, ప్రస్తుతం వంశీని అరెస్టు చేయవద్దంటూ పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది.

## ఇండౌర్‌లో నీరు కాదు- విషాన్ని పంపిణీ చేస్తోంది'

బీజేపీ నేత ృత్వంలో ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. మురికిగా, దుర్వాసన వస్తోన్న నీటిపై గతంలో ప్రజలు పదేపదే ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు.

### బీజేపీపై రాహుల్ విమర్శలు

"ఇండౌర్?లో నీరు కాదు. కేవలం విషాన్ని పంపిణీ చేస్తోంది. అదే సమయంలో అక్కడి పరిపాలన కుంభకరు?డిలా నిద్రపోతోంది. దీంతో ఇంటింటా విషాదం అలుముకుంది. పేదలు నిస్సహాయంగా ఉండిపోయారు. దీనికి తోడు బీజేపీ నాయకుల అహంకారపూరిత ప్రకటనలు. బాధిత కుటుంబాలకు ఓదార్పు అవసరం. ప్రభుత్వం దానికి బదులుగా అహంకారాన్ని ప్రదర్శిస్తోంది. మురికిగా, దుర్వాసనతో కూడిన నీటిపై గతంలో ప్రజలు పదేపదే ఫిర్యాదు చేశారు. అయినా ఎందుకు పట్టించుకోలేదు? మురుగు నీరు తాగునీటిలో ఎలా కలిసింది? అలాంటి నీటి సరఫరాను సకాలంలో ఎందుకు నిలిపివేయలేదు? బాధ్యులైన అధికారులు, నాయకులపై ఎప్పుడు చర్యలు తీసుకుంటారు?" అని రాహుల్ గాంధీ ఎక్స్?లో పోస్ట్ చేశారు. అలాగే ఇండౌర్?లో జరిగిన నీటి కాలుష్యం ఘటనకు మధ్యప్రదేశ్?లోని డబుల్ ఇంజిన్ ప్రభుత్వమే బాధ్యత వహించాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ఇది పరిపాలన, జవాబుదారీతనంలో వైఫల్యం అని ఆరోపించారు. ఒక ప్రాంతంలో దగ్గు సిరప్?కు సంబంధించిన మరణాలు, మరోచోట ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఎలుకల వల్ల పిల్లలు చనిపోవడం, ఇప్పుడు మురుగునీరు కలిసిన తాగునీటి వల్ల మరణాలు సంభవించాయని విమర్శించారు. మధ్యప్రదేశ్ దుష్పరిపాలనకు కేంద్రంగా మారిందని ఎద్దేవా చేశారు.

## ఏపీ, తెలంగాణ మధ్య నీటి పంచాయితీల కోసం ప్రత్యేక కమిటీ

కేంద్ర జలవనరుల సంఘం (సీడబ్ల్యూసీ) ఛైర్మన్ ఈ కమిటీకి అధ్యక్షత వహిస్తారు. కృష్ణా?, గోదావరి నదీ యాజమాన్య బోర్డుల (కేఆర్ఎంబీ, జీఆర్ఎంబీ) ఛైర్మన్లు, జాతీయ జల అభివ ృద్ధి సంస్థ (ఎన్‌డబ్ల్యూడీఏ) చీఫ్ ఇంజినీర్‌తో పాటు ఇరు రాష్ట్రాల జలవనరుల శాఖల ఉన్నతాధికారులు ఇందులో సభ్యులుగా ఉంటారు. గతేడాది జులైలో కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన రిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో ఈ కమిటీ ఏర్పాటుకు నిర?యం తీసుకున్నారు. ఆ సమావేశంలో ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొని చర్చించారు. ఇటీవల డిసెంబర్‌లో తెలంగాణ ప్రభుత్వం తమ ప్రతినిధులను నామినేట్ చేయడంతో కమిటీ ఏర్పాటు ప్రక్రియ వేగవంతమైంది. ఇరు రాష్ట్రాల మధ్య నీటిని సమానంగా పంచడం, పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు, కొత్త ప్రతిపాదనలు వంటి కీలక అంశాలపై ఈ కమిటీ సమగ్రంగా అధ్యయనం చేసి, పరిష్కార మార్గాలను సూచిస్తుంది. ఇదే సమయంలో, కృష్ణా? జల వివాదాల ట్రైబ్యునల్-2 (కేడబ్ల్యూడీటీ-2) గడువును కూడా కేంద్రం 2026 జులై వరకు పొడిగించింది.

## కేసీఆర్‌కు దగ్గరగా ఉన్న నేతలను దూరం చేసేలా కవిత మాట్లాడుతున్నారు

నిలదీశారు. ఇది చూస్తుంటే కవిత కేసీఆర్ వదిలిన రాజకీయ బాణంగా ఉన్నారని ఆరోపించారు. నల్గొండ జిల్లాకు కేసీఆర్ హయాంలో జరిగిన అన్యాయాన్ని కవిత ప్రశ్నించి ఉంటే బాగుండేదని ఆయన అభిప్రాయపడ్డారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తప్పు చేసిందని కవిత స్వయంగా అంగీకరించడం హర్షణీయమని మంత్రి అన్నారు. బీఆర్ఎస్ నేతలు దోచుకున్నారని కవిత స్వయంగా ఆరోపిస్తున్నారని ఆయన గుర్తు చేశారు.

## రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా ఈ నిర్ణయం

బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు వెల్లడించారు. అదే సమయంలో స్పీకర్ తీరును వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. శాసనసభ నుంచి వాకౌట్ చేసిన అనంతరం గన్ పార్కు వద్ద పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి హరీశ్ రావు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, బీఏసీ సమావేశంలో తీసుకున్న నిర?యాలకు విరుద్ధంగా సభను నిర్వహిస్తున్నారని ఆరోపించారు. సభను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బూతుల మయం చేశారని ఆయన దుయ్యబట్టారు. ఆయన వ్యాఖ్యలపై నిరసన తెలిపేందుకు ప్రధాన ప్రతిపక్షంగా తమకు అవకాశం ఇవ్వాలని సభాపతిని కోరితే, ముఖ్యమంత్రిని విమర్శించవద్దని ఆయన చెప్పడం ఏమిటని ప్రశ్నించారు. ప్రధానమంత్రిని రాహుల్ గాంధీ విమర్శించడం లేదా? మరి ముఖ్యమంత్రిని విమర్శించవద్దని చెప్పడం ఏం ప్రజాస్వామ్యమని నిలదీశారు.

# తిరుమలలో పోటెత్తిన భక్తులు - సామాన్యులకు వైకుంఠ ద్వార దర్శనం

మొదటి పేజి తరువాయి

వారికి ప్రాధాన్యతనిచ్చిన టీటీడీ ఈ రోజు నుంచి నేరుగా వచ్చిన భక్తులను అనుమతిస్తోంది. వేకువజామున తిరుప్పావై సేవ అనంతరం సర్వదర్శనాలు ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో శ్రీవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్దసంఖ్యలో తరలివస్తున్నారు. ఆక్టోపస్ భవనం పాయింట్ నుంచి నారాయణగిరి ఉద్యానవనంలోని క్యూలైన్ల ద్వారా భక్తులను వైకుంఠం క్యూకాంప్లెక్స్-2 లోని కంపార్ట్‌మెంట్లకు తరలివస్తున్నారు. ఎలాంటి టోకెన్లు లేకుండా వైకుంఠద్వార దర్శనానికి వచ్చే సామాన్య భక్తులకు ఇబ్బందులు లేకుండా దర్శనం చేసుకొనేందుకు విస్త ృత ఏర్పాట్లు చేసినట్లు టీటీడీ సీవీఎస్ఓ మురళీక ృష్? తెలిపారు. పాచికాల్వ గంగమ్మ ఆలయం నుంచి నారాయణగిరి ఉద్యానవనంలో ఏర్పాటు చేసిన షెడ్ల వరకు దాదాపు రెండున్నర కిలోమీటర్ల మేర ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటు చేశామని అన్నారు. తిరుమలలోని వివిధ ప్రాంతాల్లో ఉంటూ వైకుంఠ ద్వార సర్వదర్శనానికి వెళ్లాలనుకొనే భక్తులను క్యూలైన్ ప్రారంభ ప్రాంతానికి ఉచిత బస్సుల ద్వారా తరలిస్తున్నట్లు తెలిపారు. అన్నప్రసాదాలు, పాలు, నీళ్లు వంటి పానీయాలను నిరంతరం భక్తులకు అందిస్తూ దర్శనానికి అవకాశం



కల్పిస్తామని సీవీఎస్ఓ వెల్లడించారు. రూ.20 లక్షల విరాళం: టీటీడీ ఆధ్వర్యంలోని ట్రస్టులకు నిన్న (శుక్రవారం) రూ.20 లక్షల విరాళం అందింది. హైదరాబాద్‌కు చెందిన రైడాన్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో వంగల హర్షవర్ధన్.. శ్రీ వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్ట్ రూ.10 లక్షలు విరాళంగా అందించారు. గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ జాయింట్ డైరెక్టర్ నేలబొట్ల శుభ సౌజన్య శ్రీ బాలాజీ ఆరోగ్యం వరప్రసాదిని స్కీంనకు రూ.10 లక్షలు అందజేశారు. ఈ మేరకు రూ. 20 లక్షల డీడీలను టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడుకు ఆ సంస్థల ప్రతినిధుల తరుపున తిరుపతి బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి కన్వీనర్ కుప్పాల గిరిధర్ కుమార్ అందజేశారు. తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిపై అచంచలమైన భక్తితో టీటీడీ ట్రస్టులకు భక్తులు విరాళాలు అందించడం పట్ల బీఆర్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు. తిరుమాడ వీధుల్లో స్వర? రథోత్సవం: అదేవిధంగా ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారిని భక్తులు వైకుంఠ ద్వారం ద్వారా దర్శించుకున్నారు. 10 రోజుల పాటు కొనసాగే ఈ దర్శన భాగ్యం మంగళవారం గోవిందనామ స్మరణల మధ్య ప్రారంభమైంది. సోమవారం అర్ధరాత్రి దాటాక 12.05 గంటలకు టీటీడీ అధికారులు, అర్చకులు శ్రీవారి ఆలయం తెరచి, మూలమూర్తికి ధనుర్మాస కైంకర్యాలు పూర్తిచేశారు. అనంతరం వీవీఐపీలు, వీఐపీలకు వైకుంఠ ద్వారం మీదుగా దర్శనాలు ప్రారంభించారు. ఉదయం 7.20 గంటలకు ఈ-డిప్‌లో టోకెన్లు పొందిన భక్తులను సర్వదర్శనానికి అనుమతించారు. ఈ పర్వదినం సందర్భంగా తిరుమాడ వీధుల్లో స్వర? రథోత్సవం వైభవంగా జరిగింది. ఉదయం 9 నుంచి 10.30 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్ప స్వామివార్లకు రథరంగ డోలోత్సవాన్ని నేత్రపర్వంగా నిర్వహించారు. పెద్దసంఖ్యలో మహిళలు, భక్తులు రథాన్ని లాగారు.

# దేశంలో వైట్ కాలర్ ఉగ్రవాదం పెరుగుతోంది'

మొదటి పేజి తరువాయి

ఐతే కొందరి వైద్యుల చేతుల్లో ఆర్‌డీఎక్స్ ఉంది. జ్ఞానంతో పాటు సంస్కారం కూడా ఉండాలి."

– రాజ్?నాథ్ సింగ్?, రక్షణమంత్రి

నీతి, నైతికత ముఖ్యం

'విద్య ఉద్దేశం కేవలం వ ృత్తిపరమైన విజయం మాత్రమే కాదు, నైతికత, నీతి, మానవ వ్యక్తిత్వ వికాసం కూడా. నవంబర్? 10న ఎర్రకోట వెలుపల బాంబు పేలుడు జరిగింది. ఈ ఘటనలో 15 మంది మరణించారు. ఈ పేలుడుకు కారణమైన ఐ20 కారులను డాక్టర్ ఉమర్ ఉన్? నబీ నడిపాడు. ఈ కేసు దర్యాప్తులోనే వైట్?-కాలర్ ఉగ్రవాద ముఠా గురించి తెలిసింది. దీని ఫలితంగా ముజమ్మిల్ గనాయ్?, అదీల్ రథర్?, షహీనా సయీద్? అనే ముగ్గురు వైద్యులతోపాటు, మరికొందిరిని అరెస్టు చేశారు" అని రాజ్?నాథ్ తెలిపారు.

### రక్షణ రంగ స్టార్టప్‌లు

దేశంలో ప్రస్తుతం అనేక రక్షణ రంగ స్టార్టప్?లు అదుతేంగా పనిచేస్తున్నాయని రాజ్?నాథ్? సింగ్ పేర్కొన్నారు. రానున్న 15-20 ఏళ్లలో ఆయుధాల విషయంలో భారత్ పూర్తిగా స్వావలంబన సాధిస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తంచేశారు. క ృత్రిమ మేధస్సు, మెషిన్ లెర్నింగ్?, ఇతర సాంకేతికతలు ప్రజల జీవితాలను, పనితీరుని మారుస్తున్నాయని అన్నారు. వీటిని భారతదేశ అభివ ృద్ధిని మరింత ముందుకు నడిపించడానికి సానుకూలంగా ఉపయోగించుకోవాలని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం భారత్? ప్రపంచంలో నాల్గో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అని, 2030 నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించే దిశగా పయనిస్తోందని రాజ్?నాథ్ సింగ్ అన్నారు. ఈ ప్రయాణంలో విశ్వవిద్యాలయాలు కీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. మరోవైపు ఆత్మగౌరవం, అహంకారం మధ్య ఉన్న తేడాను అర్థం చేసుకోవాలని, వాటి మధ్య ఉన్న సన్నని గీతను ఎప్పుడూ దాటవద్దని ప్రజలను కోరారు. ఆత్మగౌరవాన్ని ఎప్పుడూ అహంకారంగా మారనీయవద్దని ఆయన అన్నారు.

### మేవాఢ్? రాజా ఘనత

రాజస్థాన్‌లోని ఉదయ్‌పుర్‌లో భూపాల్ నోబుల్స్ విశ్వవిద్యాలయాన్ని 1923లో మేవాఢ్? రాజా మహారాణా భూపాల్? సింగ్? జీ స్థాపించారు. నేటికి ఆ యూనివర్సిటీకి 104 వసంతాలు. ఈ సందర్భంగా రాజ్?నాథ్? సింగ్ ఆయనకు నివాళులు అర్పించారు.



మహారాణా భూపాల్? సింగ్ ఒక గొప్ప పాలకుడు మాత్రమే కాదని, దూరద ృష్టి కలిగిన విద్యావేత్త, నిబద్ధత కలిగిన దేశభక్తుడని కొనియాడారు. 'భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత సంస్థానాల విలీనం జరిగింది. ఆ సమయంలో మహారాణా భూపాల్ సింగ్ తన సంస్థానాన్ని స్వఛరేదంగా భారత్?లో విలీనం చేశారు. ఆయన తన రాజ్యం గురించి, సంపద, ఐశ్వర్యం గురించి చింతించలేదు' అని రాజ్?నాథ్ అన్నారు. వాస్తవానికి మహారాణా భూపాల్ సింగ్? 1930-48 వరకు మేవాఢ్? (ఉదయ్?పుర్?) సంస్థానాన్ని పాలించారు. 1948 నుంచి 1955లో మరణించే వరకు ఆయన రాజస్థాన్? మొదటి రాజప్రముఖ్‌గా పనిచేశారు.

# హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం

మొదటి పేజి తరువాయి

శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో ఈ అంశంపై జోక్యం చేసుకున్న సీఎం, మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్‌కు సంబంధించిన ప్రభుత్వ విస్త ృత లక్ష్యాలను, ప్రణాళికలను సభ్యులకు వివరించారు. ఈ బ ృహత్ ప్రాజెక్టు కోసం ఆసియా అభివ ృద్ధి బ్యాంకు (ఏడీబీ) రూ.4 వేల కోట్ల రుణం ఇచ్చేందుకు సూత్రప్రాయంగా అంగీకరించిందని, కేంద్రం నుంచి కూడా అవసరమైన అనుమతులు లభించాయని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రాజెక్టులో భాగంగా గోదావరి నుంచి 20 టీఎంసీల నీటిని తరలించి, అందులో 15 టీఎంసీలను నగర తాగునీటి అవసరాలకు, మిగిలిన 5 టీఎంసీలతో మూసీలో నిరంతరం శుద్ధమైన నీరు ప్రవహించేలా చూస్తామని స్పష్టం చేశారు. ప్రాజెక్టులో భాగంగా గండిపేట నుంచి గౌరెల్లి వరకు 55 కిలోమీటర్ల పొడవున ఎలివేటెడ్ కారిడార్ నిర్మించనున్నట్లు సీఎం చెప్పారు. దీంతో పాటు, బాపూ ఘాట్ వద్ద మూసా-ఈసా నదుల సంగమ ప్రదేశంలో '%ఎ%' ఆకారంలో



'గాంధీ సరోవర్' అభివ ృద్ధి చేస్తామన్నారు. ఇక్కడే ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనేది ప్రభుత్వ ఆలోచనగా వెల్లడించారు. మూసీ నది కాలుష్యం వల్ల పరివాహక ప్రాంతాల్లో పర్యావరణం, ప్రజల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటున్నాయని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమల వ్యర్థాలు, చెత్త సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకే ఈ ప్రాజెక్టును చేపడుతున్నామని స్పష్టం చేశారు. ఒకప్పుడు నిజాం హయాంలో మూసీ తీరంలో గొప్ప అభివ ృద్ధి జరిగిందని, 1908 వరదల తర్వాత ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ నిర్మించారని గుర్తుచేశారు. అదే స్ఫూర్తితో ఇప్పుడు మూసీకి పూర్వవైభవం తీసుకువస్తామని అన్నారు. ప్రాజెక్టులో భాగంగా మంచిరేవుల వద్ద పురాతన శివాలయాన్ని అభివ ృద్ధి చేయడంతో పాటు, మూసీ తీరంలో గురుద్వారా, మసీదు, చర్చి వంటివి నిర్మించి మతసామరస్యాన్ని చాటుతామని చెప్పారు. ప్రస్తుతం కన్సల్టెన్సీల ద్వారా సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) సిద్ధం చేస్తున్నామని, అది పూర్తయిన వెంటనే శాసనసభలో సభ్యుల ముందు ఉంచి, వారి సలహాలు తీసుకుని ముందుకు వెళ్తామని సీఎం హామీ ఇచ్చారు. మూసీ పరివాహక ప్రాంతాల్లోని పేదలకు మెరుగైన నివాసాలు కల్పిస్తామని, హైదరాబాద్‌ను పర్యావరణ హిత నగరంగా, ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.

# చంద్రబాబు మౌనంగా ఉండడం దారుణం

మొదటి పేజి తరువాయి

అమరావతి : ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వంపైనా, కేంద్రంలోని ఎన్డీయే సర్కారుపైనా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై (%చీ=జు+ూ%) కేంద్రం కుట్రలు చేస్తుంటే, సీఎం చంద్రబాబు మౌనంగా ఉండటం దారుణమని ఆమె మండిపడ్డారు. బీజేపీ తెస్తున్న నల్ల చట్టాలకు రాష్ట్ర ప్రభుత్వం చప్పట్లు కొట్టడం అత్యంత సిగ్గుచేటని విమర్శించారు. షర్మిల మాట్లాడుతూ, "గ్రామీణ ఆంధ్రప్రదేశ్ అభివ ృద్ధికి ఉపాధి హామీ పథకం ఊతమిచ్చింది. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో దేశంలోనే తొలి జాబ్ కార్డును మన రాష్ట్రంలోనే అందించాం. ఈ పథకం ద్వారా ఏటా 80 లక్షల మంది పేదలకు ఉపాధి హక్కుగా మారింది" అని వెల్లడించారు. దేశంలోనే ఈ పథకాన్ని సమర్థంగా వినియోగించుకుంటున్న రాష్ట్రాల్లో ఏపీ అగ్రస్థానంలో ఉందని తెలిసినా, కేంద్రం 'జీ రామ్ జీ' పేరుతో కొత్త చట్టం తీసుకొచ్చి దానికి గండి కొడుతోందని ఆరోపించారు. ఈ అక్రమ చట్టంతో రాష్ట్రంపై ఏటా రూ.4,500 కోట్ల భారం పడుతుందని, ఈ నిజాన్ని తెలిసి కూడా చంద్రబాబు ఏమీ మాట్లాడకుండా ఉండడం బాధాకరమన్నారు. "గోరుచుట్టుపై రోకలి పోటులా ఈ కొత్త చట్టం మారింది. ఇప్పటికే ప్రతినెలా జీతాలు ఇవ్వడానికే అప్పులు చేసే ప్రభుత్వం, ఈ పథకానికి అవసరమైన 40 శాతం నిధులను ఎక్కడి నుంచి తెస్తుంది?" అని షర్మిల ప్రశ్నించారు. నిరుద్యోగంలో నంబర్ వన్ గా ఉన్న రాష్ట్రంలో ఉపాధికి ఉరి పెడుతుంటే ప్రజలకు ఏం సమాధానం చెబుతారని నిలదీశారు. "మీరు రాష్ట్రానికి ముఖ్యమంత్రా లేక మోదీ చేతిలో తోలుబొమ్మనా?" అని చంద్రబాబును ఉద్దేశించి ఆమె ఘాటుగా వ్యాఖ్యానించారు. ఉపాధి హామీ పథకానికి ఊపిరి తీస్తున్న 'జీ రామ్ జీ' చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని కూటమి పార్టీలను ఆమె కోరారు. పాత నరేగా చట్టాన్ని పునరుద్ధరించేలా బేషరతుగా



మద్దతు పలకాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో, కూటమి పార్టీల నిర్లక్ష్యాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో ఎండగడుతుందని షర్మిల హెచ్చరించారు.

# ప్రభుత్వ బడుల మూసివేతను అడ్డుకుందాం!

రాష్ట్రంలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను జీరో ఎన్‌రోల్‌మెంట్ (వివిధ కారణాలు) వల్ల 1,441 పాఠశాలలు తాత్కాలికంగా మూసివేయబడినాయి. దేశవ్యాప్తంగా జీరో ఎన్‌రోల్‌మెంట్ స్కూళ్లు అత్యధికంగా ఉన్న రాష్ట్రాల్లో మన తెలంగాణ టాప్‌లో ఉన్నట్టు కేంద్ర ప్రభుత్వం ఇటీవల పార్లమెంట్‌లో ప్రకటించింది. పార్లమెంట్ సాక్షిగా అపఖ్యాతి పాలైన తెలంగాణ, ఆ అవమానం నుంచి బయటపడేందుకు గాను ఆ స్కూళ్లనే మూసివేయాలని నిర?యం తీసుకోవడం విడ్డూరం. పాఠశాలల పనితీరు గ్రేడింగ్ సూచికలో జీరో ఎన్‌రోల్‌మెంట్ పాఠశాలలు ఎక్కువగా ఉంటే స్కోర్ తగ్గుతుందని, యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇనార్మేషన్ సిస్టం ఫర్ ఎడ్యుకేషన్ (యూడైస్) నివేదికలో చూపొద్దని కూడా విద్యాశాఖ నిర?యం తీసుకున్నది. 2024-25 విద్యా సంవత్సరం లెక్కల ప్రకారం రాష్ట్రంలో 2,245 జీరో ఎన్‌రోల్‌మెంట్ పాఠశాలలున్నాయి. వాటి ల్లో 1,441 చోట్ల పిల్లలు లేరు. టీచర్ల పోస్టులు లేవు. మరో 600 పాఠశాల ల్లో విద్యార్థులు లేరు కానీ, టీచర్ పోస్టులున్నాయి. అందుకే, ఈ 1,441 ప్రభుత్వ బడులను తాత్కాలికంగా మూసివేయనున్నారు. సర్కార్ బడుల ను మూసివేయడమే కాదు, వాటిలోని ఫర్నీచర్‌ను సమీప అంగన్‌వాడీ కేంద్రాలు ఉపయోగించుకునేలా విద్యాశాఖ ఆదేశాలివ్వడం గమనార్హం. రాష్ట్రంలో అప్పర్ ప్రైమరీ స్కూళ్లు కూడా మూసివేసే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఏకంగా 3,144 స్కూళ్లు కనుమరుగు కాబోతున్నాయి. ఈ స్కూళ్లను సమీప బడుల్లో విలీనం చేసే అంశంపై ఏడాది కింద నిర్వహించిన విద్యా సంస్కరణ అంశంపై క్యాబినెట్‌లో చర్చించి ఆ బడుల విలీనంపై నివేదిక సమర్పించాలని ప్రభుత్వం అధికారులను అదేశించింది. అంటే, ఇటు 2 వేల జీరో ఎన్‌రోల్‌మెంట్ బడులు, అటు అప్పర్ ప్రైమరీ స్కూళ్లు మొత్తం కలిపి 5 వేలకు పైగా ప్రభుత్వ పాఠశాలలు కాలగరేలో కలిసిపోనున్నాయన్న మాట. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య సైతం ఈసారి తగ్గింది. 2025-26 విద్యా సంవత్సరంలో పిల్లల సంఖ్య పెంచాలని విద్యాశాఖ చేసిన ప్రయత్నాలు ఫలించకపోగా, గతేడాది కంటే విద్యార్థుల సంఖ్య ఈయేడు తగ్గడం గమనార్హం. 2023-24లో విద్యార్థుల సంఖ్య 18.06 లక్షలు ఉండగా, 2024-25 నాటికి ఆ సంఖ్య 1.28 లక్షలు తగ్గి 16.78 లక్షలకు చేరుకున్నది. భారత రాజ్యాంగం ఆర్టికల్ 21 ఏ ప్రకారం.. ప్రభుత్వం తాను శాసనం ద్వారా నిర?యించిన రీతిలో 6 నుంచి 14 ఏండ్ల వయస్సు కలిగిన బాలబాలికలందరికీ ఉచితంగా, నిర్బంధంగా విద్యను అందించవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉన్నది. ఈ హక్కును ప్రజలు అడగవలసిన అవసరం ఉన్నది. ప్రభుత్వ పాఠశాలలు మూసివేస్తూ పోతే పేదవానికి విద్య దూరమయ్యే పరిస్థితి భవిష్యత్తులో నెలకొంటుంది. ఫీజు కట్టగలిగే స్తోమత ఉన్నవాడు తన పిల్లలను ప్రైవేట్ పాఠశాలల్లో చదివించుకుంటాడు, మరి పేద పిల్లల పరిస్థితి ఏమిటి రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల్లో సరిపడా ఉపాధ్యాయులను, బోధనా సామగ్రిని, మౌలిక వసతులను కల్పించలేకపోవడం, సరిపడా బడ్జెట్ కేటాయించకపోవడం వల్లనే ప్రభుత్వ బడులు మూసివేత దశకు చేరుకుంటున్నాయి. ఉపాధ్యాయుల పనితీరును పర్యవేక్షించే పర్యవేక్షణాధికారులు లేకపోవడం కూడా కొన్ని ప్రభుత్వ పాఠశాలల నాణ్యతను దెబ్బతీస్తున్నాయి. ఫలితంగా తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలల వైపు వెళ్తున్నారు. దిగువ మధ్యతరగతి ప్రజలు సైతం అప్పులు తెచ్చి మరీ తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలో చేర్పిస్తున్నారు. ఈ ఆధునిక పోకడ కనుమరుగై, ప్రభుత్వ బడులకు మళ్లీ మహర్దశ రావాలంటే నాణ్యమైన విద్యను ప్రజలకు అందించవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నది. గతంలో విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రతి పిల్లవానికి అందుబాటు దూరంలో ప్రభుత్వ బడులుండాలి. కానీ, వాటిని గ్రామాల్లో మారుమూలన నెలకొల్పారు. నేటి బడుల మూసివేతకు ఇది కూడా ప్రధాన కారణమే. ప్రభుత్వ



బడుల్లో చేరికలు తగ్గిపోతున్నాయి. కానీ, వేలకు వేలు ధారపోసి చదువును కొనలేని పేద, బడుగు బలహీనవర్గాల పిల్లలకు ప్రభుత్వ బడులే ఆశా దీపాలవుతున్నాయి. ఈ పరిస్థితుల్లో సర్కారీ బడుల్లో బోధనా నాణ్యత పెంపుపై ప్రభుత్వాలు ద ృష్టిసారించాలి. లేకపోతే, నిస్సహాయ కుటుంబాల చిన్నారులకు ఇంకా అన్యాయం చేసినట్టవుతుంది. ఏ దేశమైనా అన్నిరంగాల్లో అభివ ృద్ధి చెందాలంటే చదువే ఆలంబనవుతుంది. ఇదిలా ఉంటే విద్యలో నాణ్యత సన్నగిల్లుతున్నది. పిల్లలు విద్యను ఎంతవరకు నేర్చుకుంటున్నారనే విషయాన్ని తెలిపే నిరుటి వార్షిక నివేదిక ప్రకారం.. దేశీయంగా ఐదో తరగతి విద్యార్థుల్లో సగం మందే రెండో క్లాసు పాఠాలు చదువుతున్నారు. అంటే విద్యలో నాణ్యత పెంచవలసిన బాధ్యత ఉపాధ్యాయులపై ఎంతమేర ఉన్నదో అర్థం చేసుకోవాలి. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న 43,154 పాఠశాలల్లో, దాదాపు ప్రధాన భాగమైన 30 వేల పాఠశాలలు ప్రభుత్వ రంగంలోనే ఉన్నాయి. కనీసం వీటినైనా కాపాడుకోవాలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నది. ఇప్పటికైనా పాఠశాలల మూసివేత దిశగా అడుగులు వేయకుండా 'ప్రభుత్వ బడుల్లో విద్య' అనే అంశంపై గ్రామీణ ప్రజల్లో అవగాహన తీసుకురావాలి. ప్రభుత్వ బడుల్లో తమ పిల్లలను చేర్పించేటట్టుగా తల్లిదండ్రులను కార్యోన్ముఖులను చేయాలి. ప్రభుత్వం, ప్రజల సమన్వయంతోనే ప్రభుత్వ పాఠశాలలు బలోపేతమవుతాయని ఆశిద్దాం.

# యువ నాయకుడిగా ప్రజా క్షేత్రంలోకి..



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** యువ నాయకుడిగా ప్రజల ముందుకు వస్తున్న తనకు అవకాశం కల్పించాలని రాహుల్ పటేల్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్య లను ఎప్పటికప్పుడు పరిష్కారం చేసేందుకు క ృషి చేస్తాని వివరించాడు. కృషా? నగర్ లో పుట్టి పెరిగిన తాను ప్రజలకు అందుబాటులో ఉంటాని హామీ ఇచ్చారు. ఇప్పటికే పలు సేవా కార్యక్రమాలు చేస్తూ స్థానికులకు అండగా నిలిచారు.

# మైనార్టీల కోసం ఎమ్మెల్యే గళం..



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** మైనరీల సమస్యలను అసెంబ్లీలో లేవనేత్తిన ఘనత ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కే దక్కిందని శ్రీ రామ్ నగర్ నాయకుడు మహమ్మద్ హబీబ్ అలాం స్పష్టం చేశారు. హై టెన్షన్ వైర్ల కారణం స్థానికులు ప్రాణాలు కోల్పోతున్నారని, డ్రైనేజ్ సమస్య ప్రాణాలు తీసేలా ఉందన్నారు. రోజు వారి కూలి పని చేస్తుంకుంటూ..జీవనం సాగిస్తున్న వారి పిల్లల కోసం స్కూల్, కాలేజీ ఏర్పాటు చేస్తే చదువుని జీవితంలో ఎదుగుతారని తెలిపారు. మైనార్టీ లు ఎదురుకుంటున్న గ్రేవ్ యార్డ్ కోసం సుమారు 10 ఏళ్లుగా పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే నవీన్ యాదవ్ చొరవతో ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. భవిష్యత్తులో శ్రీ రామ్ నగర్, కార్మిక నగర్ ప్రాంతాల్లో ఉన్నా వారికి ఎంతగో ఉపయోగ పడతాయని వివరించారు..

# గ్రీన్ పొగాకుతో అనారోగ్య సమస్యలు



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** వినియోగం తగ్గితే పరిశ్రమలు సైతం తగ్గిపోతాయని పొగాకు, దుమాపణం వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న రఘునందన్ స్పష్టం చేశారు. సిగరెట్, గుట్కా పై కేంద్ర ప్రభుత్వం 40 శాతం పన్ను విదిస్తూ తీసుకున్న నిర?యాన్ని స్వాగతించారు. పొగాకు సాగు చేసే వారు సైతం అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలిపారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర?యంతో పొగాకు సిగరెట్టు గుట్కా నివారణకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఫిబ్రవరి ఒకటో తేదీ నుండి పెంచిన పన్ను ధరలు అమల్లోనికి వస్తాయని చెప్పి స్పష్టం చేశారు. సిగరెట్ పొగాకుతో వచ్చే అనర్ధాలపై ప్రజల్లో అవగాహన అవసరమని తెలిపారు. అవగాహన కల్పించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సైతం అనేక కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు. ప్రజల్లో అవగాహన అవసరమని.. అవగాహనతోనే నివారణ సాధ్యమన్నారు.

# ఎమ్మెల్యే ను కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నేతలు



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్ పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షుడు కిరణ్ కుమార్ మరియు అనిత కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృషా?రావుని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందరరేగా ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి, ఆయన ఆశీస్సులు తీసుకున్నారు. ఎమ్మెల్యే మాధవరం క ృషా?రావు వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ, పార్టీని మరింత బలోపేతం చేసేందుకు సోషల్ మీడియా వేదికగా ప్రజల మధ్య ప్రభుత్వ కార్యక్రమాలు, అభివ ృద్ధి పనులను విస్త ృతంగా తీసుకెళ్లాలని సూచించారు.

# నూతన సంవత్సర సందరరేగా ఎమ్మెల్యే మాధవరం కు శుభాకాంక్షలు





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** నూతన సంవత్సరం సందరరేగా కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం క ృషా?రావు కి పలువురు ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందరరేగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎమ్మెల్యేకు పుష్పగుచ్చాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే మాధవరం క ృషా?రావు వారందరికీ క ృతజ్ఞతలు తెలుపుతూ, నూతన సంవత్సరం అందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే ప్రజల ఆశీస్సులతో నియోజకవర్గ అభివ ృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు.

# సర్పంచ్ వెంకటేశ్వర్ అధ్యక్షతన కార్యదర్శి రమాదేవి ఆధ్వర్యంలో శివంపేటలో గ్రామసభ!!

**అక్షర విజేత, శివంపేట :** మేజర్ గ్రామపంచాయతీ శివంపేటలో పంచాయతీరాజ్ శాఖ ఆదేశాల మేరకు సర్పంచ్ రాజీపేటవెంకటేశ్వర్ అధ్యక్షతన గ్రామపంచాయతీ కార్యదర్శి నూతన గ్రామపంచాయతీ పాలకవర్గం నూతన గ్రామపంచాయతీ పాలకవర్గ మొదటిసమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో గ్రామ పాలకవర్గం సభ్యులు మరియు గ్రామ ప్రజలు అందరూ కలిసి గ్రామంలో అభివ ృద్ధి పనులపై చర్చించారు. అనంతరం కొన్ని తీర్మానాలు చేశారు. అందులో చెత్త సేకరణకు స్థలం గురించి, పల్లె దావకాన, నూతన గ్రామపంచాయతీ నిర్మాణం,మహిళా భవన నిర్మాణం, గ్రామంలో బెల్ట్ షాపులను రద్దు చేయాలి, పై విషయాల గురించి గ్రామ సభలో తీర్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇసు గారి మల్లేష్,



వార్డు సభ్యులు మీయ్యడి ముత్యాలు, ఇస్సారపు ప్రభావతి, పెద్ద గోని శ్రీనివాస్ గౌడ్, కోవూరి యాదగిరి, దేవన బోయిన బాలమణి, కోళ్ల కిషన్, కమలయ్య గారి మల్లేశ్వరి, కొడకంచి స్వాతి, రెడ్డిపల్లి స్వరూప, పెద్ద కోళ్ల విక్రమ్, మరియు వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు,



మరియు శివంపేట గ్రామ తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్,గ్రామ తెరాస అధ్యక్షులు లక్ష్మీ నరసయ్య, మాజీ ఉప సర్పంచ్లుబిసుకుంది అంజయ్య, బాసంపల్లి రామా గౌడ్, గ్రామ యువకులు తదితరులు గ్రామసభలో పాల్గొన్నారు.

# కూకట్‌పల్లి అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపేసింది

## కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం క ృషా?రావు



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తయ్యాయని, మూడు కమిషనర్లను మార్చి కూకట్‌పల్లి నియోజకవర్గాన్ని ముక్కలు చేశారని కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం క ృషా?రావు ఆరోపించారు. కూకట్‌పల్లి నియోజకవర్గ కార్పొరేటర్లతో కలిసి క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. స్టడీ టూర్ పేరుతో ప్రజాధనాన్ని వ ృథా చేస్తూ పది కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారని మండిపడ్డారు. నగరంలో రోడ్లు, డ్రైనేజీ లేక ప్రజలు దోమలతో ఇబ్బందులు పడుతున్నారని, కూకట్‌పల్లి నియోజకవర్గానికి నిధులు ఇవ్వకుండా అభివ ృద్ధిని ఆపేశారని తెలిపారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం రెండు వేల కోట్ల రూపాయల భూములను అమ్మిందని, రెండు కోట్ల రూపాయల అభివ ృద్ధి పనులకు కూడా బడ్జెట్ ఇవ్వడం లేదని విమర్శించారు. రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో ఒక్క శంకుస్థాపన కూడా జరగలేదని చెప్పారు. ఎన్ని కుట్రలు, ప్రలోభాలు పెట్టినా రాబోయేది కేసీఆర్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. ఫతే నగర్ బ్రిడ్జి, బాలానగర్ అండర్‌పాస్‌కు టెండర్లు అయినా పనులు ప్రారంభించకపోవడంపై రేవంత్ సర్కార్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్టడీ టూర్ పేరిట విహారయాత్రను కూకట్‌పల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ కార్పొరేటర్లు వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు బ్యానర్లు వేస్తే చర్యలు ఉండవని, బిఆర్ఎస్ నాయకుల బ్యానర్లు చించేస్తున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి పాలనను రాక్షస పాలన గా అభివరి?ంచారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందించినది కేసీఆర్ ప్రభుత్వమేనని గుర్తు చేస్తూ, కళ్యాణ లక్ష్మీ, రెండు వేల రూపాయల పెన్షన్లు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు బిఆర్ఎస్ ప్రభుత్వమే ఇచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఏమీ చేయలేదని, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను ఇబ్బంది పెట్టడమే చేస్తోందని విమర్శించారు. నల్ల చెరువు, సున్నం చెరువు అభివ ృద్ధి పనుల్లో హైడ్రా నాలా, రిటైనింగ్ వాల్ వేయకపోవడం వల్ల 20 సెంటీమీటర్ల వర్షం పడితే మళ్లీ ఇళ్లు మునిగే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. స్వఛ్ హైదరాబాద్‌ను చేసినది కేసీఆర్ ప్రభుత్వమేనని, నగరంలో చెత్త లేకుండా ప్రణాళికలు రూపొందించినది కేటీఆర్ అని చెప్పారు. మున్సిపల్ శాఖ ముఖ్యమంత్రి పరిధిలోనే ఉండటంతో గత రెండేళ్లుగా నిధులు మంజూరు చేయాలని వినతి పత్రాలు ఇస్తున్నా స్పందన లేదని తెలిపారు. నియోజకవర్గ సమస్యల పరిష్కారం కోసం త్వరలో పాదయాత్ర చేపట్టి, గడిచిన పదేళ్ల అభివ ృద్ధిని ప్రజలకు వివరిస్తూ పరిష్కారానికి నోచుకోని సమస్యలపై ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ప్రజల్లోనే ఎండగడతామని ఎమ్మెల్యే మాధవరం క ృషా?రావు స్పష్టం చేశారు. ఈ సందరరేగా కూకట్‌పల్లి నియోజకవర్గ కార్పొరేటర్లు మాట్లాడుతూ, జిహెచ్ఎంసి కాలపరిమితి ముగియబోతున్న సమయంలో స్టడీ టూర్ పేరిట మేయర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో విహారయాత్రకు ప్రజాధనం వ ృథా చేస్తున్నారని విమర్శించారు. రేవంత్ రెడ్డి సర్కార్ కార్పొరేటర్లకు రెండు కోట్ల రూపాయలు ఇస్తామని చెప్పి ఇప్పటివరకు రెండు రూపాయలు కూడా ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాధనం దుర్వినియోగం చేయడం ఇష్టం లేక కూకట్‌పల్లి బిఆర్ఎస్ కార్పొరేటర్లు స్టడీ టూర్‌కు వెళ్లడం లేదని తెలిపారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు ముద్దం నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, జూపల్లి సత్యనారాయణ, సబియా గౌసిద్దీన్, పగుడాల శిరీష బాబురావు, మహేశ్వరి శ్రీహరి, మందడి శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్లు తూము శ్రవణ్ కుమార్, పగడాల బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప దేవస్థానం 14వ వార్షికోత్సవ కార్యక్రమంలో సోదా..!





**అక్షర విజేత:హన్మకొండ/ పరకాల :** పరకాల పట్టణంలో అయ్యప్ప దేవస్థానం 14వ వార్షికోత్సవ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సోదా రామక ృష? పాల్గొన్నారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ.. దేవుడి ఆశీస్సుల వల్ల పరకాల పట్టణానికి సేవ చేస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో పలువురు పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు పాల్గొని అయ్యప్ప స్వామి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామక ృష? మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్ పసుల రమేష్, బండి సదానందం గౌడ్, ఏకు రాజు అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొన్నారు.

# మహిళా కార్మికులకు యూనియన్ అండగా ఉంటుంది

## హెచ్ ఎం ఎస్ జనరల్ సెక్రటరీ రియాజ్ అహ్మద్



**అక్షర విజేత బెల్లంపల్లి :** మందమర్రి ఏరియా కేకే ఓసీపీలో హెచ్ఎంఎస్ వైస్ ప్రెసిడెంట్ బెడ్డల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం గేట్ మీటింగ్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హెచ్ఎంఎస్ జనరల్ సెక్రటరీ రియాజ్ అహ్మద్ హాజరై యూనియన్ జెండా ఆవిష్కరించారు. పలువురు కార్మికులు యూనియన్ లో చేరారు. ఏరియా కార్మికులకు అండగా ఉంటామని, కేకే ఓసీపీలోని –కార్మికులకు హెచ్ఎస్ఏ వచ్చేవరకు హెచ్ఎంఎస్ పోరాడుతుందన్నారు. మహిళా కార్మికులకు యూనియన్ అండగా ఉంటుందని పేర్కొన్నారు.

# ఎమ్మెల్యే కు కార్పొరేటర్ శుభాకాంక్షలు



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** ఆంగ్ల నూతన సంవత్సరం పురస్కరించుకుని కూకట్‌పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృషా?రావుని ఓల్డ్ బోయిన్పల్లి 119వ డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే నివాసంలో జరిగిన ఈ భేటీలో కార్పొరేటర్ పుష్పగుఛరే అందజేసి, శాలువాతో ఎమ్మెల్యేను సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందరరేగా కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే మాధవరం కృషా?రావు సమర్థ నాయకత్వంలో కూకట్‌పల్లి నియోజకవర్గం, ముఖ్యంగా 119వ డివిజన్ అన్ని రంగాల్లో అభివ ృద్ధి పథంలో ముందుకు సాగుతోందని తెలిపారు. రాబోయే నూతన సంవత్సరంలో కూడా ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని, మరిన్ని అభివ ృద్ధి పనులు చేపట్టేందుకు ఎమ్మెల్యే మార్గదర్శకత్వం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హరినాథ్, బుర్రి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జన సమితి ఆధ్వర్యంలో అల్వాల్ నూతన కమిషనర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** తెలంగాణ జన సమితి ఆధ్వర్యంలో ఇటీవల నియమితులైన అల్వాల్ కమిషనర్ భోగేశ్వర్లుని నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందరరేగా కమిషనర్ భోగేశ్వర్లుకు పుష్పగుఛరే అందజేసి, వారి పదవీకాలం ప్రజలకు ఉపయోగకరంగా ఉండాలని ఆకాంక్షించారు. అల్వాల్ ప్రాంత అభివ ృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో కమిషనర్ సమర్థంగా పనిచేయాలని తెలంగాణ జన సమితి నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి మేడ్చల్%--%మల్కాజ్‌గిరి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏర్పుల దయాకర్, జిల్లా ఉపాధ్యక్షులు రెడ్డిపల్లి శ్రీనివాస్, అల్వాల్ డివిజన్ నాయకులు జంగం రవికుమార్, మనోజ్ కుమార్, నరసింహశ్రీనివాస చారి తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే ని కలిసిన అల్వాల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్

**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** మల్కాజ్‌గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ని వారి క్యాంపు కార్యాలయంలో అల్వాల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ భోగీశ్వరులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీలో మల్కాజ్‌గిరి నియోజకవర్గం, ముఖ్యంగా అల్వాల్ సర్కిల్ పరిధిలో చేపడుతున్న వివిధ అభివ ృద్ధి పనులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, మౌలిక సదుపాయాల కల్పన, పారిశుద్ధ్య నిర్వహణ, డ్రైనేజీ వ్యవస్థ, రహదారి అభివ ృద్ధి వంటి అంశాలపై సుదీరంగా చర్చించారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమస్యలను వేగంగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అభివ ృద్ధి పనుల్లో అన్ని శాఖల మధ్య సమన్వయంతో ముందుకు సాగుతూ, ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా నిరంతరం పని చేయాలని ఆదేశించారు. డిప్యూటీ కమిషనర్ భోగీశ్వరులు స్పందిస్తూ, నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న అభివ ృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యేకి హామీ ఇచ్చారు.

# మమత హాస్పటల్ రోడ్డు ఫైవ్ ఎలిమెంట్స్ వద్ద అండర్ గ్రౌండ్ వర్క్ వాటర్ మరమ్మతులు





**అక్షర విజేత ఖమ్మం:** మమత హాస్పిటల్ రోడ్డు ఫైవ్ ఎలిమెంట్స్ దగ్గర అండర్ గ్రౌండ్ వర్క్ జరుగుతుండగా 19వ డివిజన్ కి వచ్చే మిషన్ భగీరథ వాటర్ పైప్లైన్ దెబ్బతినగా 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ చామకూరి వెంకట నారాయణ వెంటనే అధికారులను పిలిపించి తొందరగా స్పందించి మరమ్మత్తులు చేయించమని తెలియజేయడం జరిగినది. మరియు కొత్తగూడెం అల్లిపురం రోడ్డు టెక్ వేవ్ దగ్గర డంబార్ రోడ్ వేస్తుండగా మిషన్ భగీరథ వాటర్ పైప్ లైన్ లీకేజ్ అయినది వెంటనే 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ మున్సిపాలిటీ అధికారులను పిలిపించి సమస్యను తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ రవి, సానిటరీ సూపర్వైజర్ శంకర్, జవాన్ నాగరాజు, పాషా, నర్సిరెడ్డి, భాస్కర్, బాల, శివరాం, శ్యామల, రాజు, వరికోటి భాస్కర్, విజయలక్ష్మి, కన్నెబోయిన ముత్తయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

# కంటోన్మెంట్‌లో మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నారీ శక్తి కార్యక్రమం








**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నారీ శక్తి కార్యక్రమాన్ని కంటోన్మెంట్ నియోజకవర్గం వార్డ్ నంబర్%--%1లో ఘనంగా నిర్వహించారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు ఆలకలంబా, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతా రావు ఆదేశాల మేరకు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పుస్తకాల కవిత ఆధ్వర్యంలో నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు భవాని సుందర్‌తో పాటు, వార్డ్%--%1 మహిళా అధ్యక్షురాలు కొల్లాపూర్ గోమతి, వార్డ్%--%2 వైస్ ప్రెసిడెంట్ స్వాతి, ఎ%--%బ్లాక్ ప్రెసిడెంట్ సంతోషి, వార్డ్%--%4 అధ్యక్షురాలు ధనశ్రీ, వార్డ్%--%8 అధ్యక్షురాలు శోభ, వార్డ్%--%7 అధ్యక్షురాలు సోఫర్ జెనిఫర్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. నారీ శక్తి కార్యక్రమంలో భాగంగా టీనేజ్ బాలికలకు శానిటరీ ప్యాడ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం, పరిశుభ్రతపై అవగాహన కల్పించడం ఎంతో ముఖ్యమని, బాలికలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. మహిళల సాధికారతే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని వారు స్పష్టం చేశారు.

# మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కోట్ పల్లి మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు







**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా కోట్ పల్లి మండల పరిధిలోని ఎన్నారం , కరీంపూర్, ఎన్కేపల్లి గ్రామాల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు శుక్రవారం బి ఆర్ ఎస్ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ను వికారాబాద్ జిల్లా కేంద్రంలోని వారి నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ కోట్ పల్లి మండల అధ్యక్షుడు, కరీంపూర్ గ్రామ మాజీ సర్పంచ్ సుందరి అనిల్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ను శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందజేశారు. ఈ కార్యక్రమంలో కోట్ పల్లి పిఎసిఎస్ మాజీ చైర్మన్ రామచంద్ర రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చేర్మెన్ దశరత్ గౌడ్, ఏఎంసి వైస్ మాజీ చేర్మెన్ పాయజ్ కరీంపూర్ సర్పంచ్ శాభన,ఎంకెపల్లి సర్పంచ్ రవి,నాయకులు నర్సింలు, అరుణ్,రషీద్, దేవాదాస్, మొగులయ్య, గ్రామ కమిటీ అధ్యక్షులు యాకుబ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో రాణించాలి







జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో రాణించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు శుక్రవారం జిల్లా కేంద్రంలోని గిరిజన బాలికల గురుకుల పాఠశాల కళాశాలలో జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారులతో కలిసి పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత చలి తీవ్రత ద ృష్ట్యా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో దుప్పట్లు అందించడం అభినందనీయమని తెలిపారు ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రపంచ విఖ్యాత ఫుట్ బాల్ ఆటగాడు మెస్సి తో కలిసి ఆడిన ఫుట్ బాల్ పోటీలో పాల్గొన్న గురుకుల పాఠశాల విద్యార్థినిని అభినందించారు విద్యార్థులకు అందించవలసిన దుస్తులు కాస్మోటిక్ చార్జీల వివరాలు తెలుసుకొని విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారం అందించాలని తెలిపారు చలి తీవ్రత ద ృష్ట్యా విద్యార్థుల ఆరోగ్యం పై ద ృష్టి సారించాలని విద్యార్థినులను వార్షిక పరీక్షలలో మెరుగైన ఫలితాలు సాధించేలా సన్నద్ధం చేయాలని అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని తెలిపారు 10వ తరగతి ఇంటర్ విద్యార్థులపై ప్రత్యేక ద ృష్టి సారించాలని తెలిపారు. విద్యార్థినులు చదువులో రాణించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఆసిఫాబాద్ ఇన్చార్జ్ ఎ డి. ఎ. మిలింద్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఘనంగా

నూతనసంవత్సరవేడుకలుజరుపుకున్న.

టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్)యూనియన్ను

అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట

ఆదినారాయణ,చిర్రారవి ఆధ్వర్యంలో

కేకు కట్ చేసిన ప్రెస్ క్లబ్

అధ్యక్షులు.జి.రమేష్ బాబు.

అనంతరం జరిగిన ప్రెస్ క్లబ్

నూతన కమిటీని. ప్రకటించిన

జిల్లా అధ్యక్ష కార్యదర్శులు.




**అక్షర విజేత ఖమ్మం:-** నిన్న జరుపుకున్న నూతన సంవత్సరం వేడుకల్లో.టి యు డబ్ల్యూ జే (టీజేఫ్) యూనియన్ అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ కార్యదర్శి చిర్రా రవి ఆధ్వర్యంలో ఘనంగా నూతన సంవత్సరవేడుకలు.జరుపుకోవడం జరిగింది ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గు ద్దేటి రమేష్ బాబు అధ్యక్షతన జరిగిన వేడుకల్లో భాగంగా జర్నలిస్టులు ఎంతో ఉత్సాహంగా ఆనందంగా జరిగిన ప్రెస్ క్లబ్ నూతన కమిటీని జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ ప్రతిపాదనలతో కార్యదర్శి చిర్రా రవి నూతన కమిటీని ప్రకటించడం జరిగింది నూతన కమిటీలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులుగా పొన్నెబోయిన పానకాలరావుని ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ప్రకటనలో తెలియజేశారు. అనంతరం పి పానకాలరావు మాట్లాడుతూ టి యు డబ్ల్యుజె. టీజేఎఫ్ జిల్లా యూనియన్. కమిటీకి మరియు ఖమ్మం నగర కమిటీకి మరియు ప్రెస్ క్లబ్ కమిటీకి పేరుపేరునా క ృతజ్ఞతలు తెలియజేశారు అనంతరం మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు పదవికి న్యాయం చేసే విధంగా మసులుకుంటానని టి యు డబ్ల్యూజే టీజేఎఫ్ యూనియన్ నాకు ఏ బాధ్యత ఒప్ప చెప్పినా సమర్ధవంతంగా నిర్వహించేందుకు కట్టుబడి ఉంటానని అదేవిధంగా కోరుకుంటే వచ్చే పదవి కంటే మని పై నమ్మకంతో గుర్తించి ఇచ్చిన పదవి ఎంతో ఆనందంగా ఉంటుంది అని ఆ బాధ్యతను చూస తప్పకుండా పాటిస్తూ పెద్దలందరిని గౌరవిస్తూ ముందుకు సాగుతానని టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) యూనియన్ కి ఎలాంటి విఘాతం తలపెట్టకుండా సమర్ధవంతంగా యూనియన్ కి కట్టుబడి ఉంటానని తెలియజేశారు యూనియన్ జర్నలిస్టులు అందరికీ పేరుపేరునా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# సొంతింటి కలకు చిరునామా ఎస్ ఎల్ ఎన్!

అమ్మలాంటి నమ్మకం నాన్న లాంటి

భరోసా ఎస్ ఎల్ ఎన్!!



**అక్షర విజేత, శివంపేట :** శివంపేట మండల కేంద్రంలో ప్రసిద్ధి పుణ్యక్షేత్రంగా నిలిచిన శ్రీ బగలాముఖి శక్తిపీఠం అమ్మవారిని ఇంగ్లీష్ నూతన సంవత్సరం సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందుగా కస్టమర్లకు శ్రేయోభిలాషులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రోటి కపడ మకాన్ ఈ మూడింటిలో మనిషికి అత్యంత కష్టమైనది మకాన్( ఇల్లు) ఆ కష్టాన్ని తీర్చి మధ్యతరగతి జీవికి సొంతింటి కలను నిజం చేయడమే ఎస్ ఎల్ ఎన్ ప్రాపర్టీ లక్ష్యం అని అన్నారు. ఉద్యోగస్తులు అదే రూపంలో కట్టే డబ్బునే లోన్ ఇన్స్టాల్మెంట్ ఇఎంఐగా మార్చి వాళ్లను ఓనర్స్ చేయడమే మా సిద్ధాంతం. కేవలం లాభ పేక్ష కాకుండా అందుబాటు ధరల్లో ప్లాట్లు అందించడమే ఎస్ఎల్ఎన్ ప్రాపర్టీ ప్రత్యేకత అని అందుకే తమకు పోటీ ఎవరూ లేరని ఎస్ ఎల్ ఎన్ ప్రాపర్టీ చైర్మన్ కిరణ్ మై ఎండి జెలగం రాకేష్ అన్నారు.

# కల్వకుంట్ల కవిత కు నూతన సంవత్సర శుభాకాంక్షలు

తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పటి పాండురంగారెడ్డి




**అక్షర విజేత మహేశ్వరం :** ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత,కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన రంగారెడ్డి, కామారెడ్డి, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కప్పాటి పాండురంగా రెడ్డి,ఎదురు గట్ల సంపత్ గౌడ్, రామిడి వెంకట్ రెడ్డి శుక్రవారం తెలంగాణ జాగ ృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత,ని తెలంగాణ జాగ ృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కప్పాటి పాండురంగా రెడ్డి, కామా రెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎదురుగట్ల సంపత్ గౌడ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు రామిడి వెంకట్ రెడ్డి నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఈరోజు నగరం లోని జాగ ృతి ప్రధాన కార్యాలయంలో వ్యవస్థాపక అధ్యక్షురాలు కవితక్కను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చము అందజేశి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పాండురంగా రెడ్డి,మాట్లాడుతూ. తెలంగాణ జాగ ృతి ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లాలో భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలు, సంస్థాగతంగా బలోపేతం గురించి క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఇతర జాగ ృతి నాయకులు బాబురావు,చీమల రమేశ్, చదలవాడ విషు?మూర్తి,తదితరులు పాల్గొన్నారు. ధన్యవాదములతో

# ఖమ్మం ప్రెస్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ గా రేపాక యాదగిరి




**అక్షర విజేత ఖమ్మం:-** జనవరి 1 2026 నూతన సంవత్సరం రోజున తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ టీజేఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి, లు ఖమ్మం ప్రెస్ క్లబ్ నూతన కమిటీని ప్రకటించారు. గత 12 సంవత్సరాలుగా వివిధ పత్రికలు,ఛానల్ లలో పనిచేస్తూ ప్రస్తుతం వి5 న్యూస్ ఛానల్లో స్టాఫ్ రిపోర్టర్ గా పనిచేస్తున్న రేపాక యాదగిరి ని, ఖమ్మం ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జర్నలిస్టుల సంక్షేమాభివ ృద్ధి లక్ష్యంగా పోరాటం చేస్తున్న టి యు డబ్ల్యూ జే (టి జె ఎఫ్) యూనియన్ చేపట్టే ప్రతి కార్యక్రమంలో కూడా చురుకుగా పాల్గొంటూ యూనియన్ ఐక్యత కోసం పనిచేస్తున్న, రేపాక యాదగిరి ని ఖమ్మం ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులుగా ప్రకటించారు. ఈ సందర్భంగా రేపాక యాదగిరి మాట్లాడుతూ తనను ఖమ్మం ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు, టీయూడబ్ల్యూజే(టి జె ఎఫ్) ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి, లతో పాటు ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు కు క ృతజ్ఞతలు తెలియజేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన రేపాక యాదగిరి ని ఖమ్మం ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులతో పాటు పలువురు సీనియర్ జర్నలిస్టులు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

# కందుకూరు గ్రామ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన

కందుకూరు గ్రామ సర్పంచ్ సరికొండ పాండు





**అక్షర విజేత మహేశ్వరం :** 2026 నూతన సంవత్సరం గ్రామ ప్రజలందరికీ మంచి జరగాలని కందుకూరు గ్రామ సర్పంచ్ సరికొండ పాండు అన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ సరికొండ పాండు మాట్లాడుతూ కందుకూరు గ్రామ ప్రజలందరికీ నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో ప్రజలందరికీ అనుకున్న పనులు జరగాలని అంతా మంచి జరగాలని గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని సర్పంచ్ పండు కోరారు.కొత్త సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త ఆశలు, కొత్త అవకా శాలు, సుఖసంతోషాలు నింపాలని, ప్రజలందరూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని ఆకాంక్షించా రు. కందుకూరు గ్రామంలో అన్ని రంగాల్లో మరింత అభివ ృద్ధి సాధిస్తూ, రైతులు, కార్మికులు, మహిళలు, యువతకు మేలు చేకూరే విధంగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు 2026లో మరింత ఫలప్రదంగా కొనసాగాలని అన్నారు. ప్రజల మద్దతుతో ముందుకు సాగుతున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గ్రామాభివ ృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయం లక్ష్యంగా నిరంతరం క ృషి చేస్తుందని పేర్కొన్నారు. కందుకూరు గ్రామాన్ని తీర్చిదిద్దేందుకు ప్రజల సహకారం, ఆశీస్సులు ఎల్లప్పుడూ కావాలని కోరారు. 2026 నూతన సంవత్సరం కందుకూరు ప్రజలందరికీ శాంతి, ప్రగతి, సమ ృద్ధి తీసుకురావాలని ఆకాంక్షిస్తూ కందుకూరు సర్పంచ్ సరికొండ పాండు,నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# స్పీకర్ కు సభ నడపటం రావడం లేదు

మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ జరిగే పద్ధతి చాలా గందరగోళంగా ఉందని బి ఆర్ ఎస్ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు.స్పీకర్ మాట్లాడే పద్ధతి అస్సలు బాగాలేదనీ,ముఖ్యమంత్రిని విమర్శిస్తే ప్రతిపక్షాలకు మైకు ఇవ్వను అని చెప్పటం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు.ప్రతిపక్షాలు అసెంబ్లీకి వచ్చేది ప్రజల పక్షాన పోరాడటానికి కానీ, ముఖ్యమంత్రిని పొగడటానికి కాదు అని స్పీకర్ గుర్తుపెట్టుకోవాలనీ అన్నారు.ప్రధాన ప్రతిపక్షం గొంతు నొక్కడం అంటే ప్రజల గొంతు నొక్కటమే అని అన్నారు.మూసి కంపు కంటే ముఖ్యమంత్రి మాటల ఎక్కువగా ఉందనీ,మూసి ప్రక్షాళన కంటే ముందు ముఖ్యమంత్రి నోటిని ఫినాయిల్ తో ప్రక్షాళన చేయాలనీ అన్నారు.స్పీకర్ ఇప్పటికైనా అసెంబ్లీ రూల్స్ చదువుకొని, ప్రతిపక్షాలకు ఉన్నటువంటి హక్కులను కాలరాయకుండా మెలగాలి. స్పీకర్ అంటే ప్రతిపక్షాలకు అధికారపక్షాలకు సమానంగా అవకాశాలు ఇవ్వాలనీ,నిష్పక్షపాతంగా వ్యవహరించాలనీ ,పక్షపాత ధోరణి వీడాలనీ,చేతకాకపోతే స్పీకర్ పదవి వదలాలనీ హితవు పలికారు.

# ఏఎస్ఐ బి. రాములు నాయక్‌కు ఘనంగా పదవీ విరమణ సన్మానం



**అక్షర విజేత గరిడేపల్లి సూర్యాపేట జిల్లా :** పోలీస్ శాఖలో గత కొన్ని సంవత్సరాలుగా విశిష్ట సేవలందించిన గరిడేపల్లి పోలీస్ స్టేషన్‌కు చెందిన ఏఎస్ఐ బి. రాములు నాయక్ పదవీ విరమణ పొందిన సందరరేగా నేడు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన పలువురు నాయకులు ఆయనకు పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్ జీవితం ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. ఈ సందరరేగా ఏఎస్ఐ బి. రాములు నాయక్‌ను శాలువాతో సత్కరించి, పుష్పగుఛరే అందజేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో గరిడేపల్లి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గుగులోత్ క ృష? నాయక్, మాజీ వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీల వెంకటరమణారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు నట్టే సైదయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువులో రాణించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలి

## సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య



**అక్షర విజేత గరిడేపల్లి సూర్యపేట జిల్లా** విద్యార్థులు మంచిగా చదివి పాఠశాలకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య అన్నారు. శుక్రవారం గరిడేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆమె పరిశీలించారు. ఈ సందరరేగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, పాఠశాలలో ఏవైనా సమస్యలు ఉంటే తమ ద ృష్టికి తీసుకువస్తే మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో వాటిని పరిష్కరించేందుకు క ృషి చేస్తానని తెలిపారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ సందరరేగా ఎంఈఓ చత్రునాయక్ సర్పంచ్ వెంకటమ్మను పూలదండలు, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# టి ఎస్ యుటిఎఫ్ 2026 డైరీ క్యాలెండర్ ను ఆవిష్కరించిన శాసనసభాపతి






**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శుక్రవారం హైదరాబాదులో ని మినిస్టర్స్ క్వార్టర్స్ లో టీఎస్ యుటిఎఫ్ వికారాబాద్ జిల్లా 2026 డైరీ, క్యాలెండర్ ను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మేనిఫెస్టో ప్రకారం విద్యాశాఖకు 15 శాతం రాష్ట్ర బడ్జెట్లో కేటాయించాలనీ అందుకు అనుగుణంగానే ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పనలో అమర్ ఆదర్శ పాఠశాలల ముందడుగు వేసిందని, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను అంతరాలు లేని విద్యను అందించేందుకు పూనుకుందని, తెలంగాణ పబ్లిక్ స్కూల్ లను ఏర్పాటు చేసి బీద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని తపనతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఉన్నారని అన్నారు. ఈ సందరరేగా టీఎస్ యుటిఎఫ్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ వెంకటరత్నం మాట్లాడుతూ, వికారాబాద్ జిల్లాలో మెరుగైన విద్యను అందించుటకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అమలు పరచాలని ఆయన స్పీకర్ ను కోరారు. ఈ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ రఘుపతి రెడ్డి, వికారాబాద్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ వెంకటరత్నం, కార్యదర్శులు ఏం బాబురావు, టి పవన్ కుమార్, బసప్ప, జిల్లా కమిటీ సభ్యులు ఎన్ వినోద్ కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజి పరిశుభ్రత పనులు పరిశీలన



**అక్షర విజేత ఇల్లంతకుంట:** మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీలో డ్రైనేజీ అస్తవ్యస్తంగా ఉండి మురికినీరు పేరుకుపోయి దుర్గంధం వస్తుండడంతో శుక్రవారం ఇందిరమ్మ కాలనీని నూతన సర్పంచ్ మామిడి రాజు సందర్శించి వెంటనే స్పందించి సెప్టిక్ ట్యా%శీ%కర్ తెప్పించి డ్రైనేజీలో నిలిచిన మురుగునీటిని,వ్యర్థాలను తొలగించేలా చర్యలు చేపట్టారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ పాలకవర్గం సహాయంతో గ్రామప్రజల ఆరోగ్యం,పరిశుభ్రత పైన ప్రత్యేక శ్రద్ధ చూపిస్తామని అందులో భాగంగా గ్రామంలోని అన్ని వాడలలోని డ్రైనేజీలు,పరిసరాలను పరిశుభ్రం చేపిస్తామని అన్నారు. కాలనీ వాసులు మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా పేరుకుపోయిన మురికి నీరు,వ్యర్థాల వలన అనేక ఆరోగ్య సమస్యలు,ఇబ్బందులు ఎదుర్కొన్నామని సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టిన వెంటనే తమ కాలనిలో మురికినీరు, వ్యర్ధను తొలగించి తమకు ఉపశమనం కల్గించనందుకు సర్పంచ్ కు క ృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ చంద్రశేఖర్,వార్డు మెంబర్లు రాకం సుమన్,ఎర్రోజు దీపికా రవితేజ,సిబ్బంది ఎలుక రాము,కాలనీ వాసులు తిప్పారపు శ్రీనివాస్,దాసు,చాంద్,విఠల్,రవి,ధనుంజయ్,రాజు, మహిళలు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు చర్యలు







## రాష్ట్ర ఎన్నికల కమిషన్ కార్యదర్శి

**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ కార్యదర్శి తెలిపారు శుక్రవారం హైదరాబాద్ లోని రాష్ట్ర ఎన్నికల కార్యాలయం నుండి వీడియో కానారేన్స్ ద్వారా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల అదనపు కలెక్టర్లు రాజస్వ మండల అధికారులు మున్సిపల్ కమిషనర్లతో రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందరరేగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ కార్యదర్శి మాట్లాడుతూ రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కొరకు ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి పూర్తి ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఓటర్ల జాబితా ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా స్పష్టంగా రూపొందించాలని పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ సమర్థవంతంగా చేపట్టాలని తెలిపారు జిల్లా కేంద్రంలోని సమీక ృత జిల్లా కలెక్టర్ భవన సముదాయంలోని ఎన్ ఐ సి వీడియో కానారేన్స్ హాల్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు దీపక్ తివారి ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు ఆసిఫాబాద్ మున్సిపల్ కమిషనర్ గజానన్ లతో కలిసి హాజరయ్యారు ఈ సందరరేగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఆసిఫాబాద్ కాగజ్ నగర్ మున్సిపాలిటీలకు ఎన్నికల నిర్వహణ కొరకు ఏర్పాట్లు చేపడతామని తెలిపారు ఆసిఫాబాద్ మున్సిపల్ పరిధిలో 20 వార్డులు, కాగజ్ నగర్ మున్సిపల్ పరిధిలో 30 వార్డులకు ఎన్నికలు నిర్వహించేందుకు చర్యలు చేపడతామని ఇందులో భాగంగా ఆర్ ఓ లు ఏ ఆర్ ఓ లను నియమించడం జరిగిందని స్టాటిస్టిక్ ఫ్లయింగ్ సర్వేయలెన్స్ బ ృందాలు పోలింగ్ సిబ్బందిని నియమించడం జరుగుతుందని తెలిపారు పోలింగ్ సిబ్బంది అదనంగా 20 శాతం ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని, బ్యాలెట్ బాక్సులు బ్యాలెట్ పత్రాల ముద్రణతో పాటు నోడల్ అధికారులను నియమించి వారికి కేటాయించిన విధులపై దిశ నిర్దేశం చేయడం జరిగిందని తెలిపారు ఈ నెల 5వ తేదీన రాజస్వ మండల అధికారి స్థాయిలో 6వ తేదీన కలెక్టర్ అధ్యక్షతన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల సమావేశం నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు ఈ నెల 1వ తేదీన అభ్యంతరాల కొరకు ఫోటో ఓటరు జాబితాను ప్రకటించడం జరిగిందని అభ్యంతరాలను దరఖాస్తులను పరిశీలించి ఈ నెల 10వ తేదీన తుది జాబితాను ప్రకటించడం జరుగుతుందని తెలిపారు ఓటరు జాబితా పోలింగ్ కేంద్రాలలో వసతుల కల్పన సామాగ్రి పంపిణీ స్వీకరణ కేంద్రం స్ట్రాంగ్ రూమ్ కౌంటింగ్ కేంద్రాల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేపడతామని తెలిపారు మున్సిపల్ ఎన్నికలను అధికారుల సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి కిరణ్ ఎన్నికల విభాగం అధికారులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ గడ్డపై సబ్బండ వర్గాల రాజ్యాధికారమే లక్ష్యం - టీఆర్‌పీ

## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యువజన అధ్యక్షుడు సింగం ఆరుణ్ కుమార్ పటేల్..



**అక్షర విజేత, మేడ్చల్ కాప్రా :** మేడ్చల్- మల్కాజ్గిరి జిల్లా కాప్రా మండలం తెలంగాణ గడ్డపై సబ్బండ వర్గాల రాజ్యాధికారమే లక్ష్యంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ టీఆర్‌పీ పనిచేస్తోందని పార్టీ అధ్యక్షుడు తీన్మార్ మల్లన్న అన్నారు. ఆయన ఆదేశాల మేరకు టీఆర్‌పీ యువజన విభాగంలో రాష్ట్రవ్యాప్తంగా 28 జిల్లాలకు యూత్ అధ్యక్షులు, జనరల్ సెక్రటరీలను నియమించినట్లు పార్టీ వర్గాలు గురువారం వెల్లడించాయి. ఈ క్రమంలో టీఆర్‌పీ యువజన విభాగం నూతన మేడ్చల్%--%మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడిగా సింగం ఆరుణ్ కుమార్ పటేల్‌ను నియమించారు. ఈ సందరరేగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ తెలంగాణ భవిష్యత్తును మార్చే శక్తి యువతేనని చెప్పారు. పదవి అనేది అధికారం కాదని, ప్రజలకు సేవ చేసే బాధ్యతగా భావించాలని సూచించారు. పార్టీ సిద్ధాంతాలు, సబ్బండ వర్గాల రాజ్యాధికార లక్ష్యాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యతను యువత నిర్వర్తించాలని పేర్కొన్నారు. అనంతరం సింగం ఆరుణ్ కుమార్ పటేల్ మాట్లాడుతూ జిల్లా యువజన విభాగం అధ్యక్ష బాధ్యతలు అప్పగించినందుకు తీన్మార్ మల్లన్నకు, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు చక్రపాణి గౌడ్‌కు, రాష్ట్ర యువజన అధ్యక్షుడు చంద్రశేఖర్‌కు క ృతజ్ఞతలు తెలిపారు. యువతను సంఘటితం చేస్తూ పేదలు, నిరుద్యోగులు, అణగారిన వర్గాల సమస్యలపై ఉద్యమాత్మకంగా పోరాడతామని చెప్పారు. మల్లన్న అడుగుజాడల్లో నడుచుకుంటూ గడప గడపకు పార్టీ సందేశాన్ని తీసుకెళ్లి, తెలంగాణలో ప్రజారాజ్య స్థాపన కోసం యువతను ముందుండి నడిపిస్తామని తెలిపారు.

# నూతన సంవత్సర వేడుకల్లో కూచిపూడి నృత్యాల సందడి







**అక్షర విజేత, మేడ్చల్ కాప్రా :** మిర్చి మల్కాజ్గిరి జిల్లా కాప్రా మండలం డివిజన్ పరిధిలోని వైకుంఠ ఏకాదశి, నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని డా. ఏఎస్ రావునగర్ డివిజన్ పరిధిలోని శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన కూచిపూడి న ృత్య ప్రదర్శనలు భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచాయి. సంప్రదాయ కళారూపమైన కూచిపూడి న ృత్యాల ద్వారా స్వామివారి లీలలు, పురాణ ఇతిహాస ఘట్టాలను ఆవిష్కరిస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. నక్షత్ర నాట్య నిలయం ఆధ్వర్యంలో, అంకం శిరీష నేత ృత్వంలో ఈ న ృత్య కార్యక్రమం భక్తి రసంతో ఘనంగా జరిగింది. కళాకారులు తమ నైపుణ్యం, హావభావాలు, భావప్రకటనలతో స్వామివారి మహిమను చాటుతూ ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. ఆలయ ప్రాంగణమంతా భక్తిమయ వాతావరణంతో ఉత్సవ శోభను సంతరించుకుంది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమా ప్రకాష్ రావు, ఎమ్మెల్సీ బండ ప్రకాష్ పీఏ, ఓఎస్డీ పరమేష్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి న ృత్య కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కళాకారుల ప్రదర్శనలను తిలకించి, సంప్రదాయ న ృత్య కళను ఆదరిస్తూ కళాకారులను అభినందించారు. ఈ సందరరేగా బ్రాహ్మంజలి, పూర్వారాగం, మూషిక వాహనం, మహాభారత ఘట్టాలు, అన్నమాచార్య కీర్తనలు, దేవీ స్తుతి సరస్వతి, పిబారే రామరసం, అంబ శాంభవి వంటి న ృత్యాంశాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తాళలయ సమన్వయంతో కూడిన న ృత్య కదలికలు, కళాకారుల భావప్రకటన ప్రేక్షకులను ఆధ్యాత్మిక లోకంలోకి తీసుకెళ్లాయి. పెద్ద సంఖ్యలో భక్తులు, స్థానిక ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరై నూతన సంవత్సరాన్ని భక్తి పరవశంలో జరుపుకున్నారు. సంప్రదాయ సంస్క ృతి, ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలిచిన ఈ కూచిపూడి న ృత్య ప్రదర్శనలు నూతన సంవత్సర వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయని భక్తులు అభిప్రాయపడ్డారు.

# అంగన్వాడిలో చిన్నారులకు దుస్తుల పంపిణీ




**అక్షర విజేత ఇల్లంతకుంట :** ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామంలో శుక్రవారం అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వొల్లాల రజిత వెంకటేశం పాల్గొని చిన్నారులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ చిన్నారుల విద్య, ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులతో పాటు సమాజం మొత్తం బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా పిల్లలకు అవసరమైన మౌలిక సదుపాయాలు సమర్థంగా అందేలా గ్రామపంచాయతీ ఎల్లప్పుడూ సహకరిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి విజయలక్ష్మి, అంగన్వాడి టీచర్ బండారి మంగ, 3వ వార్డు సభ్యురాలు గోనపల్లి లావణ్య వెంకటేశం, 5వ వార్డు సభ్యుడు బట్టి క్రాంతి, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ కమిషనర్ను మర్యాదగా పూర్వకంగా కలిసిన మాజీ వార్డు సభ్యులు



**అమీన్ పూర్ అక్షర విజేత :** అమీన్పూర్ జిహెచ్ఎంసి సర్కిల్ నూతన డిప్యూటీ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన డి ప్రదీప్ కుమార్ ను అమీన్పూర్ మాజీ వార్డు సభ్యులు లింగంగౌడ్, భాస్కర్ రెడ్డి లు డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో మర్యాద మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ అమీన్పూర్ సర్కిల్ నూతనంగా ఏర్పాటు చేసినందుకు ప్రభుత్వానికి మరియు అధికారులకు ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపారు. అధికారులు నిరంతరం ప్రజల సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు.

# సరోజనమ్మగుట్ట జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్





**రామచంద్రాపురం అక్షర విజేత :** ముత్తంగి డివిజన్ పరిధిలోని వెలిమల పరిధిలోగల సరోజినమ్మ గుట్ట ఆలయంలో శుక్రవారం నిర్వహించిన జాతర మహోత్సవంలో పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందరరేగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సరోజనమ్మ గుట్టను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఇప్పటికే ఆలయం వరకు సిసి రోడ్డు నిర్మించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్, మాజీ కౌన్సిలర్లు రవీందర్ రెడ్డి, ఒగ్గు సుచరిత కొమురయ్య, రాజ్ కుమార్, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుల నిరసన



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** రెబ్బెన: ఆసిఫాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ డైరెక్టర్ల నియామకంలో అనర్హులకు కట్టబెట్టారని రెబ్బెన మండల కాంగ్రెస్ నాయకులు మంగళవారం పార్టీ కార్యాలయంలో ఎదుట నిరసన చేపట్టారు పార్టీ మండల అధ్యక్షులు లావుడ్య రమేష్ మాట్లాడుతూ పార్టీలో 20-30 ఏళ్లుగా పనిచేస్తున్న వారిని కాదని బారాస వచ్చిన మంగకు చైర్మన్ బారాస నుండి వచ్చిన వారికి డైరెక్టర్ పదవులు కట్టబెట్టారని ఆరోపించారు మండలాల వారీగా పార్టీ నాయకులను సంప్రదించకుండా ఆసిఫాబాద్ నియోజక వర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ అజ్మెర శ్యామ్ నాయక్ వర్గానికే పదవులు కల్పించటంపై తప్పుపట్టారు అధిషా'నం స్పందించి పార్టీ నుండి శ్యామ్ నాయక్ ను తొలగించాలని లేకుంటే తాము పార్టీకి రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. మాజీ సర్పంచ్లు కార్తిక్ పెద్దింటి శ్రీకాంత్, మాజీ ఎంపీటీసీ మధునయ్య లావుడ్య దుప్ప నాయక్ లెండుగురే దతేశ్వర్ కేసారి కిషన్ గౌడ్ లావుడ్య పల్లాస్ యూత్ నియోజక వర్గ అధ్యక్షులు కమల్ నాథ్ రెడ్డి,గోగర్ల రాజేష్ అవిడపు గోపి జూపాక అనిల్ అసెంబ్లీ కోఆర్డినేటర్ ఎలగల సాయి కుమార్ అసెంబ్లీ ఉప అధ్యక్షులు టేకం బీమేశ్ శ్రీనివాస్ రెడ్డి క్రాంతి లావుడ్య ప్రేంనాయక్ ఎర్రం సంతోష్ సోనాలే సంతోష్ బాబు పాల్గొన్నారు

# అగర్వాల్ సమాజ్ ఆధ్వర్యంలో శ్రీ కృష?డి భజన కార్యక్రమం





ముఖ్య అతిథిగా హాజరైన

మందుముల పరమేశ్వర్ రెడ్డి..

**అక్షర విజేత, ఉప్పల్ :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఉప్పల్ పరిధిలోని అగర్వాల్ సమాజ్ ఆధ్వర్యంలో హబ్సిగూడలోని శ్రీ మహంకాళి, శ్రీ రామ మందిరంలో శ్రీ క ృష?ని భజన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. అగర్వాల్ సమాజ్ పెద్దలు, ప్రతినిధులతో కలిసి పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో విపిన్ కుమార్ అగర్వాల్, బాబు రావు, శ్రవణ్ రెడ్డి, విజయ్ కుమార్, జావీద్, ధర్మరాజు, సాయికుమార్, రాజన్న, వరప్రసాద్, రమాకాంత్ రెడ్డి, సింగమనేని రఘు, విశాల్, వికాస్, శివ, రవికిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# గట్టుపల్లి గ్రామ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

గట్టుపల్లి సర్పంచ్ ఎర్ర శంకరయ్య

సర్పంచ్ గా గెలిపించిన

గ్రామ ప్రజలకు పేరుపేరునా ధన్యవాదాలు




**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండలం గట్టుపల్లి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివ ృద్ధి పదంలో నడిపిస్తానని గట్టుపల్లి గ్రామ సర్పంచ్ ఎర్ర శంకరయ్య అన్నారు. ఈ ఆయన మాట్లాడుతూ మా గ్రామంలో ఏ సమస్య ఉన్న ముఖ్యంగా అండర్ డ్రైనేజ్. వీధిలైట్లు. సి సి రోడ్లు. పింఛన్లు. ఇందిరమ్మ ఇండ్లు. ప్రతి ఒక్క సమస్య ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామ ప్రజలు నాపై నమ్మకంతో విశ్వాసంతో ఓటు వేసి గెలిపించినందుకు గ్రామ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం క ృషి చేస్తానని గ్రామంలో అనేక సమస్యలను పరిష్కారం కోసం నిరంతరం క ృషి చేస్తానని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారికి అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కరించడమే నా లక్ష్యంగా పనిచేస్తానని అలాగే గ్రామ అభివ ృద్ధి కోసం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, ద ృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి క ృషి చేస్తూ అధిక నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని అభివ ృద్ధి చేస్తానని సర్పంచ్ ఎర్ర శంకరయ్య, తెలిపారు.

# రామచంద్రగూడ గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామంగా అభివృద్ధి చేస్తా





సర్పంచ్ గా గెలిపించిన గ్రామ ప్రజలకు

ధన్యవాదాలు సర్పంచ్ దేవి తౌవుర్య నాయక్

**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండలం రామచంద్రగూడ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివ ృద్ధి పదంలో నడిపిస్తానని రామచంద్రగూడ గ్రామ సర్పంచ్ దేవి తవుర్య నాయక్, అన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నేను సర్పంచ్ గా గెలిచిన వెంబడే డ్రైనేజ్ పనులు ప్రారంభించారు, సర్పంచ్ తనయుడైన దేవేందర్ నాయక్ మాట్లాడుతూ గ్రామంలో డ్రైనేజ్ సమస్య లేకుండా చేస్తానని అలాగే రోడ్లు వీధిలైట్లు సీసీ కెమెరాలు వ ృద్ధులకు పింఛన్ రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇంట్లో ఇలాంటి సమస్యలు వెంబడి పరిష్కరిస్తామని తెలిపారు. గ్రామ ప్రజలు మా అమ్మ పైన నమ్మకం విశ్వాసంతో ఓటు వేసి గెలిపించినందుకు గ్రామ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం క ృషి చేస్తానని తెలిపారు. అలాగే ఉప సర్పంచ్ భాస్కర్ నాయక్, మాట్లాడుతూ గ్రామంలో డ్రైనేజ్, వాటర్, విద్యుత్, స్ట్రీట్ లైట్లు, సీసీ రోడ్లు అనేక సమస్యలను పరిష్కారం కోసం నిరంతరం క ృషి చేస్తానని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారికి అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేస్తానని ఉప సర్పంచ్ భాస్కర్ నాయక్ అన్నారు. గ్రామంలో ప్రధాన సమస్యలను పరిష్కారానికి క ృషి చేస్తూ ఒక్కొక్క సమస్యలను తీరుస్తూ గ్రామ ప్రజల సహకారంతో గ్రామ పెద్దల సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాలలో అభివ ృద్ధి చేయడమే లక్ష్యం అని రామచంద్రగూడ గ్రామ పంచాయితీని ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దడానికి ఎల్లవేళలా .గ్రామ ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా సమస్యలున్న తమ ద ృష్టికి తీసుకురావాలని సమస్యలను పరిష్కారం చేస్తానని గ్రామ ఉప సర్పంచ్ ఆంగోత్ భాస్కర్ నాయక్, తెలిపారు . ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు. అంగూర్ కమ్లి సేవియా నాయక్. ఆంగోత్ సబిత రఘునాయక్. కాట్రావత్ రమేష్ నాయక్. కాట్రావత్ సుజాత భాస్కర్ నాయక్. రత్లవత్ వాలి గోపాల్ నాయక్. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ముందు ఇచ్చిన హామీ నెరవేర్చిన సర్పంచ్ బుగ్గని యాదమ్మ యాదయ్య





డబిల్ గూడ గ్రామాన్ని అన్ని

రంగాలలో అభివ ృద్ధి చేస్తా: సర్పంచ్

సర్పంచ్ గా గెలిచిన వెంటనే

వాటర్ సమస్యను పరిష్కారం చేసిన

డబిల్ గూడ గ్రామ

సర్పంచ్ బుగ్గని యాదమ్మ యాదయ్య

**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండలం డబిల్ గూడ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివ ృద్ధి చేస్తానని డబిల్ గూడ గ్రామ సర్పంచ్ బుగ్గని యాదమ్మ యాదయ్య, అన్నారు. ఈ సందర్భంగా డబిల్ గూడ గ్రామ సర్పంచ్ బుగ్గని యాదమ్మ యాదయ్య, మాట్లాడుతూ నేను ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు భాగంగా వాటర్ సమస్య తీరుస్తానని చెప్పాను ఇచ్చిన మాట ప్రకారం సర్పంచ్ గా గెలిచిన వెంటనే గ్రామంలో వాటర్ సమస్య కోసం బోరు వేసి నేటి సమస్య కోసం పరిష్కారం చేయడం జరిగిందని అదేవిధంగా త్రాగునీటి కోసం వాటర్ ఫిల్టర్ ను ఏర్పాటుచేసి సోమవారం నాడు ప్రారంభిస్తారని సర్పంచ్ తెలిపారు. డబిల్ గూడ గ్రామం నుండి మాన్ సాన్ పల్లి మెయిన్ రోడ్డు వరకు రోడ్డు, ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి తో మాట్లాడి సమస్యను పరిష్కారం చేస్తానని సర్పంచ్ తెలిపారు. ప్రజలు నాకు అవకాశం ఇచ్చి గెలిపించినందుకు వారికి పేరుపేరునా పాదాభివందనం తెలుపుకుంటూ గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలో ఎలాంటి సమస్య ఉన్న ప్రజలు నా ద ృష్టికి తీసుకు వస్తే వెంటనే పరిష్కారం చేస్తానని సర్పంచ్ తెలిపారు. డబిల్ గూడ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి క ృషి చేస్తానని సర్పంచ్ యాదమ్మ యాదయ్య అన్నారు. గ్రామ ప్రజల, పెద్దల, యువకుల సహకారంతో గ్రామాన్ని అభివ ృద్ధి పథంలో నడిపిస్తానని సర్పంచ్ అన్నారు. నేను చేసే అభివ ృద్ధికి ప్రజలు గ్రామ పెద్దలు సహకరించాలని సర్పంచ్ కోరారు.

# కార్యాలయాలలో ఉద్యోగులకు మెరుగైన వసతులు ఏర్పాటు చేయాలి





జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ప్రభుత్వ కార్యాలయాల మరమ్మత్తులు,

సౌకర్యాలపై ప్రతిపాదనలు సమర్పించాలి.

పర్యాటకుల సౌకర్యార్థం హరిత

హోటల్ నిర్మాణానికి అనువైన స్థలం సేకరించాలి.

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల

పరిస్థితులపై క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.

**అక్షర విజేత ఖమ్మం:-** ప్రజా సేవలలో నాణ్యత పెంచే దిశగా ప్రభుత్వ కార్యాలయ మరమ్మత్తులు, మౌళిక వసతుల అభివ ృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో ఉన్న వివిధ శాఖల ప్రభుత్వ కార్యాలయాలను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శుక్రవారం సందర్శించారు. బస్ డిపో రోడ్‌లోని డిఆర్డీఎ భవనం, ఆర్ అండ్ బీ ఇంజనీరింగ్ కార్యాలయం, బాల రక్షా భవనం, గిరిజన భవనం, ఆర్ అండ్ బీ గెస్ట్ హౌజ్‌తో పాటు పలు ప్రభుత్వ శాఖల కార్యాలయాలను అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి తో కలిసి కలెక్టర్ ప్రస్తుత పరిస్థితులను సమగ్రంగా పరిశీలించారు. కార్యాలయాల్లో ఉద్యోగులు, సిబ్బందితో కలెక్టర్ నేరుగా మాట్లాడి మౌళిక వసతులు, పని వాతావరణం, సదుపాయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యాలయ భవనాల స్థితిగతులు, మరమ్మత్తుల అవసరం, విద్యుత్, నీటి సౌకర్యాలు, పారిశుధ్యం, ఫర్నిచర్ వంటి అంశాలపై కలెక్టర్ ప్రత్యేకంగా ద ృష్టి సారించారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ**

వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందించే ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బందికి కార్యాలయంలో మౌళిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ కార్యాలయ భవనాల మరమ్మత్తులు, అవసరమైన మౌళిక వసతుల కల్పనపై శాఖల వారీగా సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేసి తక్షణమే సమర్పించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గిరిజన భవనం, ఆర్ అండ్ బీ గెస్ట్ హౌజ్‌ల ప్రస్తుత పరిస్థితులను కూడా క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్, అవసరమైన అభివ ృద్ధి పనులు చేపట్టి భవనాలను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలంటే ఉద్యోగులకు అనుకూలమైన కార్యాలయ వాతావరణం ఎంతో అవసరమని కలెక్టర్ అన్నారు. అనంతరం జిల్లాలో పర్యాటక ప్రాంతాలకు వచ్చే పర్యాటకుల సౌకర్యార్థం మెరుగైన విడిది, భోజనం, వసతి కోసం నూతనంగా నిర్మించనున్న హరిత హోటల్ కు అనువైన ప్రదేశం, కావాలసిన స్థలం సేకరణకు ఖమ్మం కేంద్రంలో ఎన్ఎస్పీ క్యాంప్ తో పాటు పలు ప్రాంతాల ప్రభుత్వ భూములను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పరిశీలించారు. భవిష్యత్తు అవసరాలను ద ృష్టి పెట్టుకొని ప్రజలకు అనుగుణంగా ఉన్న ప్రభుత్వ స్థలాలను సేకరించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, సర్వేయర్లు నాగేశ్వరరావు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# టీఎస్ యుటిఎఫ్ డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ




**అక్షర విజేత ఎర్రుపాలెం:** మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టీఎస్ యుటిఎఫ్ ఎర్రుపాలెం మండలం కమిటీ ఆధ్వర్యంలో డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి బి మురళీమోహన్, మండల తాసిల్దార్ మన్నే ఉషా శారద, గ్రామీణ ఎస్సై ఎం రమేష్ కుమార్ పాల్గొని డైరీ క్యాలెండర్ వారి చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ టీఎస్ యుటిఎఫ్ డైరీ క్యాలెండర్ ఉద్యోగులు ఉపాధ్యాయులు అందరికీ ఎంతో ఉపయోగకరంగా ఉండి సర్వీస్ రూల్స్ నిబంధనలు ఉద్యోగ సంబంధిత కీలకమైన సమాచారాన్ని అతి సులభంగా తెలుసుకునుటకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వారు పేర్కొన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాల సమస్యల పరిష్కారానికి టీఎస్ యుటిఎఫ్ నిరంతర పోరాటాలు చేస్తూ హక్కుల సాధనలో ముందుంటుందని ప్రసంశించారు. ఈ ప్రక్రియలో ఇతర ఉద్యోగ సంఘాలకు ఆదర్శంగా నిలుస్తుందని వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ ఎర్రుపాలెం మండల అధ్యక్షులు కంచర్ల శ్రీనివాసరావు,ప్రధాన కార్యదర్శి నంద్రు వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు నీలం సైదారావు, టీఎస్ యుటిఎఫ్ నాయకులు మారబత్తుల నాగేశ్వరావు, భరత్, మురళి, సత్యనారాయణ,నాగమణి, సుబ్బరామరాజు, జీవన్, సందీప్,ఉపాధ్యాయులు, ఉద్యోగులు విరివిగా పాల్గొనగా వారందరికీ అధ్యక్ష కార్యదర్శులు క ృతజ్ఞతలు తెలియజేశారు

# వీధి కుక్కలకు వింత చర్మ వ్యాధి



**అక్షర విజేత ఎర్రుపాలెం:** వీధి కుక్కలకు వింత చర్మవ్యాధితో సంచరించటం మూలంగా ప్రజల కూడా సోకే ప్రమాదం ఉందని మండల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఎర్రుపాలెం మండలంలో గత మూడు నెలలుగా వీధి కుక్కలకు చర్మంపై బొబ్బర్లు వచ్చి ఆ వ్యాధితో గ్రామాలలో వీధులలో ఎక్కడబడితే అక్కడ తిరగటం వలన ప్రజలకు కూడా అంటువ్యాధి లాగా వ్యాపించే ప్రమాదం పొంచి ఉందని ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ కుక్కలు వాగులు, వంకలు, మురికుంటల్లో దొరలటం లాంటి పనులు చేయటం వల్ల ఆ నీటిని పశువులు నీళ్లు తాగటం, ఈత కొట్టడం కొందరు మనుషులు బహిరూమికి వెళ్లి అదే వాటర్ వాడటం వల్ల పశువులకు ఇటు మనుషులకు ఆ వ్యాధి సోకే ప్రమాదం ఉందని ప్రక ృతి వ్యవసాయ సాగు రైతు శ్రీ సత్యసాయి సేవా సంస్థల ఖమ్మం జిల్లా రైతు సేవ కోఆర్డినేటర్ కుడుముల వెంకటరెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలోఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో గ్రామ కార్యకలాపాలు చూసేవారని ఇప్పుడు నూతనంగా గ్రామపంచాయతీ సర్పంచులు బాధ్యతలు చేపట్టారు కాబట్టి వీటిపై ప్రత్యేక చర్య తీసుకుని వాటి కళేబారాలను దహనం చేసి ప్రజా ఆరోగ్యాలను కాపాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వ్యాధి లక్షణాలు ఉన్న కుక్కలను ప్రాథమిక దేశంలోని గుర్తించి వాటి నివారణోపాయ చర్యలు చేపట్టాలని, వ్యాధి తీవ్రత పెరగకముందే చర్యలు చేపట్టాలని పంచాయతీ సిబ్బంది, వైద్యాధికారులు తక్షణ మే స్పందించి నిర్మూలన దిశగా ప్రణాళికలు సిద్ధ చేయాలని ఆయన కోరారు

# మాజీ సర్పంచ్ అంజయ్య త్వరగా కోలుకోవాలి

మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** ధారూర్ మాజీ సర్పంచ్ అంజయ్య త్వరగా కోలుకోవాలని బిఆర్ఎస్ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. శుక్రవారం అనారోగ్యంతో వికారాబాద్ ఈషా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న దారూర్ మాజీ సర్పంచ్ అంజయ్యను బి ఆర్ ఎస్ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ పరామర్శించారు. అంజయ్యను పరామర్శించిన వారిలో బి ఆర్ ఎస్ పార్టీ ధారూర్ మండల అధ్యక్షుడు పట్లోళ్ల శ్రీకాంత్ రెడ్డి, సీతా గారి లక్ష్మయ్య, కో ఆప్షన్ మాజీ సభ్యుడు హఫీజ్, తదితరులు ఉన్నారు.

# నరసమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి సంఘ సేవకులు!

గంగాయ్య పల్లి ఉప సర్పంచ్ తాటి పవన్ గుప్తా!!



**అక్షర విజేత, శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని గంగయ్యపల్లి గ్రామంలో పెద్ద దాసరి నర్సమ్మ అనారోగ్యంతో మ ృతి చెందారు. ఈ విషయం స్థానికుల ద్వారా తెలుసుకున్న శివంపేట మండల టిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు మరియు గంగాయపల్లి ప్రస్తుత ఉపసర్పంచ్ తాటి పవన్ గుప్తా తన సొంత నిధుల నుండి 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సాయిలు, వార్డు మెంబర్లు నాగరాజు,హుస్సేన్, చిన్న దాసరి సత్యనారాయణ, బండారి శ్రీహరి,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# కాలనీలకు బస్సు సౌకర్యం కల్పించాలని కుషాయిగూడ బస్సు డిపోలో వినతి పత్రం

**అక్షర విజేత,మేడ్చల్ కాప్రా :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాప్రా మండలం పరిధిలోని కుషాయిగూడ సంబంధిత కాలనీలు శుభోదయ కాలనీ ఫేస్ 1,2,3, సోనియా గాంధీ నగర్ కాలనీ ఫేస్ 1,2,3, వాసవి శివ నగర్ కాలనీ, మీనాక్షి నగర్, న్యూవాసవిశివనగర్ , ఎం ఆర్ ఆర్ కాలనీ , ద్వారాక పురి కాలనీ, మధురనగర్ కాలనీ, మోడీ కాలనీ, గణేష్ నగర్ కాలనీ, వైష?వి ఎంక్ లెవ్, మరితి ఎన్ క్లెవ్ మరియు లక్ష్మి నర్సింహా కాలనీల వాసులకోసం బస్ సౌకర్యం కల్పించాలని కోరుతూ ఈ రోజు కుషాయిగూడ బస్ డిపో ఓస్ నర్సింహా రెడ్డి గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది.తదనంతరం పనగట్ల చక్రపాణి గౌడ్ మాట్లాడుతూ పైన తెలిపిన అన్నీ కాలనీల ప్రజలు నిత్యం బస్ సౌకర్యం లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ముఖ్యంగా విద్యార్థులు, మహిళలు, ఉద్యోగస్తులు, వ ృద్దులు తమ తమ అవసరాల కోసం నిత్యం బస్ కోసం రెండు కిలోమీటర్లు నడిచి కుషాయిగూడ బస్ స్టాప్ వద్దకు వెళ్ళవలసి వొస్తుంది. నిత్యం బస్ కోసం అనేక సమస్యలు



ఎదుర్కొంటున్నారాని వారి సౌకర్యర్థం వెంటనే మూడు బస్ లు 3%ఎ%, 117, మరియు 17 బస్ సౌకర్యం కల్పించాలని వారు డిమాండ్ చేయడం జరిగింది. డిపో ఓస్ కూడా డిపో మేనేజర్ ద ృష్టికి తీసుక వెళ్లి వెంటనే ప్రజల సౌకర్యర్థం బస్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగింది అని వారన్నారు.ఈ కార్యక్రమంలో కుషాయిగూడ వెలేారే అసోసియేషన్ ప్రధానకార్యదర్శి పనగట్ల చక్రపాణి గౌడ్, జాయింట్ సెక్రటరీ నాలచెరువు జనార్దన్, మీనాక్షి




నగర్ కాలనీ అధ్యక్షులు సురేష్ గుప్త, నర్సింగ్ రావు, శుభోధయ కాలనీ మాజీ అధ్యక్షులు కాసుల నందం గౌడ్, లక్ష్మి నర్సింహా కాలనీ ఎస్. సత్యం యాదవ్, నీరుడు బాబు, ఎన్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కుషాయిగూడ డిపోలో ఘనంగా జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు





**అక్షర విజేత,మేడ్చల్ కాప్రా :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాప్రా మండలం పరిధిలోని కుషాయిగూడ డిపోలో జాతీయ రోడ్డు భద్రత మాషోత్సవాలు ఘనంగా ప్రారంభించబడినవి. కుషాయిగూడ ట్రాఫిక్ ఎస్ఐ మధు మాట్లాడుతూ ఆర్టీసీ ప్రజారావణ లో ముఖ్య భూమిక నిర్వహిస్తోందని, ప్రయాణికుల సంక్షేమన్ని ద ృష్టి లో ఉంచుకొని మంచి సేవలు చేస్తున్నారని. ప్రమాదాలు '0 'కావాలి అని ఆకాంక్షించెరు. డ్రైవింగ్ చేసే పనిపై పూర్తి శ్రద్ధ ఉంటే ప్రమాద రహిత డ్రైవర్లుగా గుర్తింపును పొందుతారన్నారు. బస్సును నిలిపేటప్పుడు బస్సు బే లోనే ఆపాలన్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్ ను దాటేయాలని ఆత్రుతతో చాలామంది ప్రమాదాలకు గురవుతున్నారని చెప్పారు.కుషాయిగూడ ట్రాఫిక్ ఏ ఎస్ఐ నర్సింలు మాట్లాడుతూ మనం, మన కుటుంబ సభ్యులు క్షేమంగా రోడ్డుపై వెళ్లేవారు సురక్షితంగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ విధులను కర్తవ్య దిక్షతో నిర్వర్తించాలని సూచించారు.కుషాయిగూడ డిపో మేనేజర్ మాట్లాడుతూమానవ తప్పిదం వల్లనే ప్రమాదాలు జరుగుతున్నాయని ఎదురుగా వచ్చే వాహనాలను చూసుకుంటూ ప్రమాదాలు నివారించుకున్నట్లు చూసుకో ఎదురుగా వాహనాలను చూసుకొని సేఫ్ డ్రైవింగ్ తో పాటు అంటే రక్షణాత్మకంగా డ్రైవింగ్ చేయాలి. మన సంస్థకు ప్రయాణికులకు సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుస్తున్నారని ఎటువంటి ప్రమాదాలు లేకుండా గమ్యస్థానం చేరుతున్నారని ప్రయాణికులు సురక్షితంగా చేరుకుంటున్నారు డ్రైవింగ్ చేస్తున్న సమయంలో పాదాచారులను ద్విచక్ర వాహనాలు చూసుకుంటూ డ్రైవింగ్ చేయడమే ముఖ్యమన్నారు. రేస్ డ్రైవింగ్ చేస్తూ వేగాన్ని కంట్రోల్ చేస్తూ మద్యపానాలు తీసుకోకుండా డ్రైవింగ్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో డిపో మేనేజర్ వేణుగోపాల్ కుషాయిగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ నర్సింలు ఎస్సై జి.మధు అసిస్టెంట్ మేనేజర్ చంద్రమౌళి, అసిస్టెంట్ ఇంజనీర్ మెకానికల్ వ్యాసు ట్రాఫిక్ కానిస్టేబుల్ ఈ. జనార్దన్, బి.ఎలంధర్ రెడ్డి కండక్టర్లు,డ్రైవర్లు, అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

# ప్రభుత్వం నిషేధించిన ప్రమాదకర చైనా మాంజా అక్రమ విక్రయంపై సీసీఎస్ పోలీసుల దాడి 57 మాంజా రీల్స్ స్వాధీనం

### జిల్లా ఎస్పీ నితికా పంత్ ఐపీఎస్

**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కొమురం భీమ్ శుక్రవారం రోజు మధ్యాహ్నం సమయంలో సీసీఎస్ పోలీస్ బ ృందం ప్రత్యేక దాడులు నిర్వహించి, ప్రభుత్వ నిషేధిత ప్రమాదకరమైన చైనా మాంజాను అక్రమంగా విక్రయిస్తున్న వ్యక్తిని పట్టుకున్నారు గొలేటి గ్రామం రెబ్బెన మండలానికి చెందిన ఎర్రం మల్లేష్ కిరాణా షాపు నిర్వాహకుడు అనే వ్యక్తి తన షాపులో అక్రమంగా చైనా మాంజా రీల్స్ విక్రయిస్తున్నట్లు గుర్తించారు ఈ దాడుల్లో మొత్తం 57 చైనా మాంజా రీల్స్ అంచనా విలువ రూ.3,000 స్వాధీనం చేసుకుని, తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం రెబ్బెన పోలీస్ స్టేషన్కు అప్పగించారు ఈ దాడిలో పాల్గొన్న సీసీఎస్ పోలీస్ సిబ్బంది ఎస్ఐ రాజు కంధూరి పీసీలు సంజీవ్, దేవేందర్ ప్రజల ప్రాణాలకు ప్రమాదం కలిగించే చైనా మాంజా వినియోగం మరియు విక్రయాలపై జిల్లా వ్యాప్తంగా కఠిన చర్యలు కొనసాగుతాయని జిల్లా ఎస్పీ నితికా పంత్ ఐపీఎస్ తెలిపారు చైనా మాంజా విక్రయం నిల్వ వినియోగం చేసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు ప్రజలు ఎవరైనా చైనా మాంజా విక్రయిస్తున్నట్లు సమాచారం తెలిసినట్లయితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్కు లేదా డయాల్ 100 ద్వారా పోలీసుల



కు తెలియజేయాలని కోరారు

# ప్రజా ప్రభుత్వంలో మార్పు మొదలైంది

మత్కేపల్లి పందిళ్ళపల్లి బీటీ రోడ్డు
నేడు ప్రారంభం : ప్రజా సంకల్పానికి గెలుపు
గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో
గ్రామ సభలో భట్టి విక్రమార్క ఇచ్చిన హామీ
"కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఈ
రోడ్డు తప్పకుండా నిర్మిస్తాం" అన్న మాట.
నేడు కాగితంపై కాదు నేల మీద కనిపిస్తోంది.
మత్కేపల్లి నుండి పందిళ్ళపల్లి
వరకు బీటీ రోడ్డు నిర్మాణం.
ఇది ఒక రహదారి మాత్రమే కాదు
50 సంవత్సరాలుగా ప్రజలు పడుతున్న
ఇబ్బందులపై సాధించిన ప్రజా విజయగాథ.

**అక్షర విజేత ఖమ్మం:-** మత్కేపల్లి నుండి పందిళ్ళపల్లి వరకు బీటీ రోడ్డు నిర్మాణం కోసం తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు రూ. 8 కోట్ల 50 లక్షల నిధులను కేటాయించడం అభివ ృద్ధి పాలనకు నిదర్శనం. 50 సంవత్సరాలుగా ఈ ప్రాంత ప్రజలు అభివ ృద్ధికి దూరంగా నెట్టివేయబడ్డారు. ఏళ్ల తరబడి ఈ మార్గం ప్రజలకు శాపంగా మారింది. రైతులు పంటను తరలించాలంటే ఇబ్బందులు, కూలీలు ఉపాధి కోసం నడవాలంటే ప్రమాదాలు, వర్షాకాలంలో మోకాళ్ల లోతు బురద, వేసవిలో ధూళి మబ్బులు. రైతులు తమ పంటలను భుజాన మోసుకొని, వర్షం వస్తే నరకయాతనగా మారిన ఈ మార్గం ప్రజల సహనానికి, నిరీక్షణకు నిదర్శనంగా నిలిచింది. అయినా ఈ రహదారి కోసం ప్రజలు ఆశను కోల్పోలేదు ూ మార్పు కోసం ఎదురుచూశారు, ఆ మార్పు ప్రజలు కళ్లారా చూడగలుగుతున్నారు.

**ఈ మార్పుకు బీజం గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో పడింది.**

గ్రామ సభలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే ఈ రోడ్డు నిర్మాణం తప్పనిసరిగా చేపడతామని ఇచ్చిన హామీ నేడు అమలులోకి వచ్చింది. పందిళ్ళపల్లి గ్రామంలో జరిగిన సభలో నందిని భట్టి విక్రమార్క మల్లు ఈ రహదారి నిర్మాణంపై ఇచ్చిన హామీ కూడా నేడు కార్యరూపం దాల్చింది. మాటలతో కాదు, పనులతో రాజకీయాన్ని నిర్వచించే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇది స్పష్టమైన సాక్ష్యం.అధికారంలోకి



వచ్చిన వెంటనే ప్రజల అవసరాలను ప్రాధాన్యతగా తీసుకొని, ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న సమస్యకు పరిష్కారం చూపిన ఈ నిర?యం ూ ప్రజా పాలన అంటే ఇదే అని చాటి చెప్పుతోంది. ఈ రహదారి నిర్మాణం గ్రామాల మధ్య దూరాన్ని మాత్రమే కాదు, పాలకులు%--%ప్రజల మధ్య ఉన్న విశ్వాసాన్ని పెంచుతుంది. రైతులకు మార్కెట్లకు చేరువ, రైతు కూలీలకు భద్రతాయుత ప్రయాణం, గ్రామాలకు అభివ ృద్ధి దారి ఈ రోడ్డుతో తెరుచుకుంటోంది. నేడు ఈ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టబడిన సందరరేగా ప్రజలు, రైతులు, కూలీలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇది ఒక నిర్మాణం కాదు ూ ప్రజల సంకల్పానికి, ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న నాయకత్వానికి నిలువెత్తు సాక్ష్యం. ఇట్టి బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు కి, ఈ రోడ్డు నిర్మాణం కోసం ప్రత్యేక చొరవ, నిరంతర క ృషి చేసిన నందిని భట్టి విక్రమార్క కి, అలాగే సహకరించిన మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు కి హ ృదయపూర్వక క ృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన సూచనలు అందిస్తూ రోడ్డు నిర్మాణం నాణ్యంగా, సక్రమంగా పూర్తి కావడానికి సహకరిస్తున్న పంచాయతీరాజ్ శాఖ అధికారులు ఎస్.ఈ వెంకట రెడ్డి కి, డి.ఈ కేవీకే శ్రీనివాస్ కి,ఏ.ఈ రోహిత్ కి, ఇట్టి రోడ్డును సర్వే చేసి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిన మాజీ డి.ఈ కోటేశ్వరావు కి, గ్రామ అభివ ృద్ధికి అందించిన అమూల్య సహకారానికి గ్రామ ప్రజల



తరపున హ ృదయపూర్వక క ృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.

# అక్కనపల్లి గ్రామ సమీపంలో రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి ఒకరికి గాయాలు




**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం పీస్ నందు రోడ్ ఆక్సిడెంట్ కేసు రిగేస్టార్ చేయటం జరిగింది. విషయం ఏమనగా పోరండ్ల గ్రామం కు చెందిన వ్యక్తులు 1. తెరతి శ్రీకాంత్, 2. సంగ్యం గిరిబాబు ఏ గిరీష్ మరుయు 3. దయల శివ ముగ్గురు కలిసి పని నిమిథము తుక్కుగూడ కి గిరీష్ యొక్క తవేరా వాహనం లో వెళ్ళినారు. పని ముగించుకొని 02.01.2026 అందాజ 03:00 గంటలకి ఇంటికి తిరిగి వస్తుండగా, మార్గమధ్యలో, ఆకన్పల్లి గ్రామం సమీపంలో వారి వాహనం ముందు అడవి పంది రావటం తో గిరీష్ నడుపుతున్న వాహనము సడన్ బ్రేక్ వేసి స్టీరింగ్ ను కుడి వైపు కు తిప్పటం తో వాహనం అదుపు తప్పి మూడు పల్టీలు కొట్టగా వాగానము లో ఉన్న శ్రీకాంత్ మరియు గిరీష్ లు రోడ్ మీద రాకత గాయాలతో అక్కడికక్కడే చనిపొయినారు. శివ కి తీవ్ర గాయాలు అయినాయి. వెంటనే విషయం తెలిసిన మహేశ్వరం పోలీస్ సిబ్బంది వారు తదుపరి విచారణ నిమిథము శ్రీకాంత్ మరియు గిరిబాబు, గిరీష్ ను పోస్టుమార్టం కొరకు ఉస్మానియా కి తరలించారు.



# రోడ్డు భద్రతే లక్ష్యం: డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలి ఎస్సై చలికంటి నరేష్




**అక్షర విజేత గరిడేపల్లి సూర్యాపేట జిల్లా :** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా గరిడేపల్లి పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం కలమలచెరువు రోడ్డుపై వాహన డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందరరేగా ఎస్సై చలికంటి నరేష్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. అజాగ్రత్త డ్రైవింగ్ వల్ల ప్రాణ నష్టం సంభవించి అనేక కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయని తెలిపారు. వాహనాలు నడిపేటప్పుడు అత్యంత జాగ్రత్తగా, డిఫెన్సివ్ డ్రైవింగ్ విధానాన్ని పాటించాలని సూచించారు. అధిక వేగంతో వాహనాలు నడపరాదని, ఆటోలలో అనుమతికి మించి ప్రయాణికులను ఎక్కించకూడదని హెచ్చరించారు. రోడ్డు భద్రతా నియమాలు ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా తెలుసుకోని పాటించాలని, నిబంధనల ఉల్లంఘనకు అవకాశం ఇవ్వకూడదని అన్నారు. ప్రతి ప్రయాణికుడిని సురక్షితంగా గమ్యస్థానానికి చేర్చడమే వాహన డ్రైవర్ ప్రధాన బాధ్యత అని ఎస్సై చలికంటి నరేష్ పేర్కొన్నారు.

# జిల్లా కలెక్టర్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అడిట్ సిబ్బంది



**అక్షర విజేత ఖమ్మం:-** జిల్లా లోకల్ అడిట్ అధికారులు శుక్రవారం జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ ఐ ఏ ఎస్ ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ డైరెక్టర్ బి హుస్సేన్ సిబ్బంది పూల బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ సిబ్బందికి కూడా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అడిట్ సిబ్బంది పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో సిబ్బంది నవీన్,టి ఎన్ జి ఓస్ నగర కోశాధికారి కొప్పుల దిలీప్ ఖాసీమ్, రాజేష్ క ృష?కుమారి తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ స్పీకర్ను కలిసిన వికారాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** తెలంగాణ శాసనసభ సభాపతి, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ ని శుక్రవారం అసెంబ్లీలో వికారాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ ముదిరాజ్ మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అనంతరం, వికారాబాద్ నియోజకవర్గంలోని తాజా రాజకీయ పరిణామాలు అభివ ృద్ధి పనులపై వారు చర్చించారు. ముఖ్యంగా రైతుల సంక్షేమం, మార్కెట్ యార్డు అభివ ృద్ధి అంశాలు ఈ భేటీలో ప్రధానంగా చర్చకు వచ్చాయి.

# ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి...

### రెబ్బెన ఎస్సై వెంకటక ృష?..



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** రెబ్బెన ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించాలని రెబ్బెన ఎస్సై వెంకటక ృష? అన్నారు రోడ్డు భద్రత మాస ఉత్సవాల భాగంగా జిల్లా ఎస్పీ నితికా పంత్, ఆదేశాల మేరకు శుక్రవారం రెబ్బెన పోలీస్ స్టేషన్ పరిధిలోని గోలేటిలో హెల్మెట్ వినియోగంపై అవగాహనలో భాగంగా బైక్ నిర్వహించారు. ఈ సందరరేగా పోలీస్ సిబ్బందితో పాటు గ్రామ ప్రజలతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులందరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అన్నారు రోడ్డు ప్రమాదాల సంభవించినప్పుడు హెల్మెట్ ధరించకపోవడం వల్లనే చాలామంది వాహనదారులు మ ృత్యువాత పడుతున్నారన్నారు హెల్మెట్ వినియోగం ఎంత అవసరమో ప్రతి వాహనదారుడు గుర్తించాలన్నారు రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలను పాటించాలని సూచించారు

# ఎం పీ ఆర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కాప్రా డివిజన్ కాంగ్రెస్ నాయకులు

డివిజన్ అధ్యక్షుడు కొబ్బనూరి నాగ శేషు ఆధ్వర్యంలో..







**అక్షర విజేత మేడ్చల్ కాప్రా :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాప్రా మండలం పరిధిలోని కాంగ్రెస్ సీనియర్ నాయకులు-మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పూర? యాదవ్ ఈరోజు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డిని వారి స్వగ ృహంలో కలిసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. వారివెంట మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విట్టల్ నాయక్ , కాప్రా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొబ్బనూరి నాగశేషు, కాప్రా డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు తన్నీరు శ్రీహరి, రాకేష్ యాదవ్ హాజరై ప్రియతమ నాయకులు మందుముల పరమేశ్వర్ రెడ్డి చే కేక్ కట్ చేయించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పూర? యాదవ్ మాట్లాడుతూ- నిత్యం ప్రజల సంక్షేమమే ధ్యేయంగా అంకితభావంతో పనిచేస్తూ, అలుపెరగక నిత్యం ప్రజల్లో ఉంటూ వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉండే ప్రజానాయకులు మందుముల పరమేశ్వర్ రెడ్డి ని కలిసి వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పరమేశ్వర్ రెడ్డి అన్న ఉన్నత పదవులు అలంకరిస్తూ వారి సేవలు విస్తృతపరచాలని తమ ఆకాంక్ష అని తెలిపారు. కాప్రా డివిజన్ కు భారీ నిధులు మంజూరు చేయిస్తూ అభివ ృద్ధి బాటలో నడిపిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాప్రా డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు- శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయ ధర్మకర్తల మండలి సభ్యులు పడమటి మల్లారెడ్డి, పొట్టు బాబురావ్, నరేందర్ గౌడ్,శ్రీధర్ రెడ్డి, డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా ఏఎంసి మాజీ డైరెక్టర్ కొబ్బనూరి నాగరాజు ,రాకేష్ యాదవ్, జగదీష్,సంతోష్ చారి, నాగరాజు యాదవ్, సాయి యాదవ్, రిజ్వాన్ ఖాన్ తదితరులు పాల్గొని శు భాకాంక్షలు తెలిపారు.

# దావత్ గూడా గ్రామ పంచాయతీని ఉత్తమ గ్రామ పంచాయతీగా చేయడమే లక్ష్యం


దావత్ గూడా గ్రామ పంచాయతీలో గ్రామ సభ నిర్వహించిన
దావత్ గూడా గ్రామ సర్పంచ్ హనుమతునాయక్,ఉప సర్పంచ్ ఆర్ తేజ నాయక్





**అక్షర విజేత మహేశ్వరం :** దావత్ గూడా గ్రామ పంచాయతీని ఉత్తమ గ్రామ పంచాయతీగా చేయడమే లక్ష్యం అని దావత్ గూడా గ్రామ సర్పంచ్ హనుమతు, ఉప సర్పంచ్ ఆర్ తేజ నాయక్ అన్నారు.కందుకూరు మండలం దావత్ గూడా గ్రామపంచాయతీలో నూతనంగా గెలిచిన సర్పంచ్ హనుమతు ఉప సర్పంచ్ ఆర్.తేజ నాయక్ వార్డు సభ్యులు శ్రీను,కవిత ఆర్ చిట్టి బాలు నాయక్,సేవ్య, రవీందర్ నాయక్, స్వామి అనిత వి సంధ్య, అందరూ గ్రామ సమస్య పైన గ్రామపంచాయతీలో గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ సభలో గ్రామస్తులు అందరూ పాల్గొని ఊర్లో ఉన్న సమస్యల గురించి గ్రామపంచాయతీ సర్పంచ్ కి ఉప సర్పంచ్ కి వార్డు సభ్యులు అందరికి ఊర్లో ఉన్న సమస్యల గురించి వివరించడం జరిగింది. ఆ సమస్యలు అన్ని విని సర్పంచ్ ఉప సర్పంచ్, సమస్యను పరిష్కారం చేసే విధంగా ఊరి అభివ ృద్ధి కోసం అహర్నిశల క ృషి చేసి గ్రామాన్ని అభివ ృద్ధి చేసే ప్రయత్నం చేస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు.

# నామినీ అంశాన్ని తేలిగ్గా తీసుకుంటున్నారా ఈ సమస్యలు తప్పవు



కేతన్ ఓ ప్రైవేట్ ఉన్నతోద్యోగి. హైదరాబాద్‌లోని బహుళజాతి సంస్థలో ఉద్యోగం చేస్తున్నాడు. వయస్సు 45 సంవత్సరాలు. మొదట్నుంచీ అతనికి ఎలాంటి ఆరోగ్య సమస్యల్లేవు. కానీ ఒకరోజు ఉన్నట్టుండి హార్ట్ అటాక్‌తో మరణించాడు. తన పేరు మీద ఎల్ఐసీలో రూ.50 లక్షల ఇన్సూరెన్స్ పాలసీ, రూ.30 లక్షల విలువైన షేర్లు, మ్యూచువల్ ఫండ్స్‌తోపాటు రూ.70 లక్షల బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్లు, బాండ్లు ఉన్నట్టు తేలింది. కేతన్‌కు భార్య, ఇద్దరు పిల్లలున్నారు. వాళ్లు మైనర్లు. తండ్రి సంపాదనపైనే ఆధారపడినవాళ్లు. అలాగే కేతన్ తల్లిదండ్రులిద్దరూ తనతోనే ఉండేవారు. వీళ్లకు అనారోగ్య సమస్యలూ ఉన్నాయి. కేతన్ ఎప్పుడూ తన ఆఫీసు పనిపైనే దృష్టిపెట్టేవాడు. అందుకే నామినీ విషయంలో పెద్దగా శ్రద్ధ తీసుకోలేదు. కానీ హఠాత్తుగా చనిపోవడంతో వాటాల విషయంలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. కాబట్టే నామినీ అంశాన్ని ఎవరూ తేలిగ్గా తీసుకోరాదని న్యాయ నిపుణులు సూచిస్తున్నారు.

**అంతా నామినీలకేనా?..**

నామినీగా ఎవరి పేరుంటే ప్రయోజనం వాళ్లకే ఉంటుందంటే కూడా సరికాదు. అసలైన హక్కుదారులెవరో గుర్తించి, వాళ్లకు లబ్ధి చేకూర్చేందుకు మాత్రమే నామినీ పాత్ర కీలకమవుతుంది. అందుకే కుటుంబ తగాదాలు, డబ్బుల కోసం గొడవలుపడి తిట్టుకోవడం కంటే నామినీల విషయంలో క్లియర్‌కట్‌గా ఒక లెక్కాపత్రాన్ని మనందరమూ తయారు చేసుకోవాలని న్యాయ నిపుణులు సలహా ఇస్తున్నారు. లీగల్‌గా ఆస్తి పత్రాలే రాయాల్సిన అవసరం ఉండకపోవచ్చు, ఒకవేళ ఏదైనా జరిగితే వాళ్ల పరిస్థితి ఏంటో కూడా గమనించి మనం ముందు జాగ్రత్తపడాలి. పైన చెప్పిన కేతన్ విషయంలో భార్యాపిల్లలకే మొత్తం డబ్బులిచ్చేస్తే, తల్లిదండ్రుల పరిస్థితేంటి?.. వాళ్ల బాగోగులు చూసే వాళ్లెవరు?.. కాబట్టి పెట్టుబడులు, ఆస్తుల కొనుగోళ్ల సమయంలో ఆచితూచి వ్యవహరించి, అందరికీ లాభం చేకూరేలా నిర్ణయాలు తీసుకుంటే.. ఎటువంటి ఇబ్బందులూ రావని అంటున్నారు.

**కుటుంబ సభ్యులకు చెప్పండి...**

బ్యాంకుల్లో డిపాజిట్లు, షేర్లు, మ్యూచువల్ ఫండ్స్‌ల్లో పెట్టుబడులు, ఇన్సూరెన్స్.. ఇలా ఏది చేసినాసరే కుటుంబ సభ్యులకు వాటి గురించి చెప్పడం ఉత్తమం.

# చర్చ అంటే భయమెందుకు?




ఫార్ములా- ఈ రేస్ విషయంలో తనపై కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సరైన సందర్భంలో, సరైన రీతిలో స్పందించారు. స్పందించడమే కాదు, ఏకంగా చర్చ పెట్టాలని స్పీకర్‌కు లేఖ రాసి విజ్ఞప్తి చేయడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మరింత ఇరుకున పెట్టారు. అంతేకాదు, అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయి కాబట్టి, సభలోనే చర్చ పెట్టాలని సీఎం రేవంత్‌కు బహిరంగంగా సవాల్ విసరడం మరో డేరింగ్ స్టెప్. బహుశా కేటీఆర్ నుంచి ఇలాంటి సవాల్ వస్తుందని కాంగ్రెస్ పార్టీ గాని, రేవంత్‌రెడ్డి అండ్ కోటరీ గాని ఊహించలేదేమో. కేటీఆర్ సవాల్‌తో ఇప్పుడు కాంగ్రెస్‌లో కొత్త టెన్షన్ మొదలైంది. అసలే ఏడాదిగా అధికార పార్టీ అనేక ఇబ్బందులు పడుతోంది. ప్రభుత్వ వ్యూహాలన్నీ బూమరాంగ్ అవుతున్నాయి. ప్రతిపక్షాన్ని ఎదుర్కోవడంలో అధికార కాంగ్రెస్ విఫలమవుతోంది. ఇదెవరో గాలినపోయే గన్నారావు చెబుతున్న మాటలు కావు, ఏకంగా తెలంగాణలో ఏఐసీసీ ఇన్‌చార్జ్, హైకమాండ్ దూత అయిన దీపాదాస్ మున్షీ అనేక సందర్భాల్లో చెప్పిన మాటలివి. నిన్నటికి నిన్న హైదరాబాద్‌లో కాంగ్రెస్ పరిస్థితి మరీ దయనీయంగా ఉందని.. కేటీఆర్, హరీశ్‌రావును దీటుగా ఎదుర్కొనే నాయకుడు కాంగ్రెస్‌లో లేడని ఆమె కుండబద్దలు కొట్టినట్టు చెప్పారు. అంతేకాదు, హైదరాబాద్ ప్రజలను, వారి ఆత్మగౌరవాన్ని కించపరిచేలా మాట్లాడారు. అది వేరే సంగతి. అంతకుముందు ఢిల్లీ నుంచి వచ్చి రాష్ట్రంలో ప్రతిపక్షాన్ని ఎదుర్కొనే క్రమంలో కాంగ్రెస్ ఎ లా వెనుకబడి పోతోందో వర్క్‌షాప్ పెట్టి మరీ చెప్పారు. ప్రజల దృష్టిలో విపక్షాలను విలన్లుగా, విఫల నేతలుగా చిత్రీకరించే ప్రయత్నంలో అధికార పార్టీ నేతలే విలన్లుగా మిగిలిపోతున్నారు. ఈ అంశం, ఆ అంశం అన్న తేడా లేకుండా ప్రతి విషయంలోనూ అధికార పార్టీపై ప్రతిపక్షం పైచెయ్యి సాధిస్తోంది. ఇప్పుడు ఫార్ములా- ఈ రేస్ విషయంలో కేటీఆర్‌ను కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా చేసుకున్నది. కానీ, జరుగుతున్న పరిణామాలు గమనిస్తే మళ్లీ ఆ పార్టీకి చుక్కెదురు అవుతుందనిపిస్తోంది. కాళేశ్వరం, విద్యుత్ ఒప్పందాల అంశంలో కేసీఆర్‌ను టార్గెట్ చేసిన కాంగ్రెస్ పార్టీ.. ఇప్పుడు ఫార్ములా-ఈ రేస్ విషయంలో కేటీఆర్‌ను లక్ష్యంగా చేసుకొని చేతులు కాల్చుకునే ప్రయత్నం చేస్తోంది. ఫార్ములా- ఈ రేస్‌లో అవినీతి జరిగిందని, అందులో అప్పటి ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ హస్తం ఉందని ఎప్పటినుంచో కాంగ్రెస్ ప్రచారం చేస్తోంది. లీక్ వార్తలతో ప్రాపగాండా చేస్తోంది. ఇదిగో కేటీఆర్ అరెస్టు, అదిగో అంటూ కొన్ని నెలలుగా పాలన వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మరల్చే ప్రయత్నం చేస్తోంది. అధికారంలోకి వచ్చిన వెంటనే గత ప్రభుత్వం ఆనవాళ్లు లేకుండా చేస్తానని, కేసీఆర్ గుర్తులు లేకుండా చేస్తానని రేవంత్ ప్రతిజ్ఞ చేశారు. ఈ క్రమంలోనే మొదటి ఏడాది గత ప్రభుత్వాన్ని ప్రజలకు దగ్గర చేసిన పథకాలపై విష ప్రచారం, తప్పుడు ఆరోపణలు చేసి అరెస్టులంటూ ఊదరగొట్టారు. ఆ ప్రయత్నాలన్నీ బూమరాంగ్ కావడమే కాదు, మళ్లీ కేసీఆర్ పాలన కావాలని ప్రజలు బలంగా కోరుకునేలా చేశాయి. ఇప్పుడేమో పర్సనల్‌గా కేటీఆర్‌ను టార్గెట్ చేశారు. అయితే తాజాగా ఫార్ములా- ఈ రేస్ కేసు విషయమై కాంగ్రెస్ ప్రభుత్వంపై, సీఎం, మంత్రులపై ఇంటాబయట కేటీఆర్ పోరు ఎక్కువైంది. ఆ ఫ్రస్టేషన్ ముఖ్యమంత్రి, మంత్రులు మాటల్లో అనేక సందర్భాల్లో బయటపడుతూనే ఉంది. ఒకవైపు ఇంటి పోరు, మరోవైపు ఇచ్చిన గ్యారెంటీలు అమలు చేయాలని ప్రజల నుంచి వస్తున్న ఒత్తిళ్ల మధ్య ప్రభుత్వ పెద్దలు కొట్టుమిట్టాడుతున్నారు. ఫ్రస్టేషన్‌లో మనిషి విచక్షణ కోల్పోయి మాట్లాడతాడని, ఎప్పుడూ ఏ నిర్ణయం తీసుకుంటారో.. సమయం, సందర్భం లేకుండా వారి వ్యవహారశైలి ఉంటుందని సైకాలజిస్టులు చెబుతుంటారు. ముఖ్యమంత్రి, మంత్రులు కూడా మనుషులే కదా. ఫార్ములా- ఈ రేస్‌లో ఎలాంటి అవినీతి జరగలేదని, అధికారుల పాత్ర కూడా ఏమీ లేదని, తానే స్వయంగా తన మంత్రిత్వ శాఖ నుంచి నగదును నిర్వాహకులకు ట్రాన్స్‌ఫర్ చేసినట్టు కేటీఆర్ పలుమార్లు చెప్పారు. ఇందులో ఎలాంటి తప్పు జరగలేదని కేటీఆర్ చాలా సందర్భాల్లో స్పష్టం చేశారు. అయితే, తాజాగా కేటీఆర్‌పై కేసు నమోదు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ, విద్యుత్ ఒప్పందాలపై విచారణ కమిషన్ల పేరుతో కాంగ్రెస్ మొదటి ఏడాది కాలం వెళ్లదీసింది. ఒట్లు, తిట్లు, బూతులతో పాలనను గాలికొదిలేశారు. ఇప్పుడు ఫార్ములా- ఈ రేస్ కేసులో కేటీఆర్ చుట్టూ రాజకీయాలు తిప్పుతూ రెండో ఏడాది కూడా గ్యారెంటీలు అమలు చేయకుండా కాలం వెళ్లదీసే వ్యూహాల్లో అధికార పార్టీ నేతలు ఉన్నారు. ఫార్ములా-ఈ రేస్ విషయంలో ప్రభుత్వం చేస్తున్న కుట్రలపై కేటీఆర్ మొదటి నుంచి సవాల్ విసురుతూనే ఉన్నారు. లీక్ వార్తలతో కేటీఆర్‌ను భయపెట్టేందుకు సర్కారు ఎంత కఠినంగా వ్యవహరించాలని చూస్తుందో అంతే కఠినంగా తప్పు చేస్తే అరెస్టు చేసుకోవాలని కేటీఆర్ ధైర్యంగా సవాల్ చేస్తున్నారు. తాజాగా కేసుకు ముందే దమ్ముంటే అసెంబ్లీ సమావేశాల్లో ఫార్ములా- ఈ రేస్‌పై చర్చ పెట్టాలని ఏకంగా స్పీకర్‌కు, సీఎంకు లేఖ రాసి అధికార పార్టీని కేటీఆర్ ఇరుకున పెట్టారు. ఈ క్రమంలో అధికార పార్టీని డిఫెన్స్‌లో పడేశారు. కేటీఆర్ డిమాండ్ చేసినట్టు సభలో చర్చ పెడితే వాస్తవాలు తెలంగాణ సమాజానికి తెలుస్తాయి. ఒకవేళ సభలో చర్చకు పెట్టకపోతే ఇన్ని రోజులు కేటీఆర్‌పై ప్రభుత్వం చేసిందంతా తప్పుడు ప్రచారం అని జనాలకు అర్థమైపోతుంది. అందుకే, అసెంబ్లీ సమావేశాలు ముగిసే సమయంలో కేటీఆర్‌పై కేసు పెట్టించి, లగచర్ల రైతుల విడుదల విషయం మీడియాలో ప్రచారానికి నోచుకోకుండా మరో డైవర్షన్ ఎత్తుగడకు కాంగ్రెస్ సర్కార్ పాల్పడింది.

# అణ్వస్త్ర ప్రమాదం



ప్రపంచవ్యాప్తంగా ఆయుధ పోటీ క్రమంగా పెరుగుతుండటం ఆందోళనకరం. ఉక్రెయిన్‌కు అమెరికా సరఫరా చేసిన దీర్ఘకాలిక క్షిపణులు రష్యా భూభాగంపై ప్రయోగించేందుకు అనుమతిస్తూ అధ్యక్షుడు జో బైడెన్ ఇటీవల ఫర్మానా జారీచేయడంతో ఉద్రిక్తతలు ఒక్కసారిగా పెరిగాయి. ఆ వెనువెంటనే ఉక్రెయిన్ కొన్ని క్షిపణులను రష్యాపై వేసింది కూడా. దీన్ని అమెరికా ప్రత్యక్ష దాడిగా భావిస్తామని, అణ్వస్త్ర వినియోగ విధానంలో మార్పులు చేస్తామని రష్యా వెల్లడించడం ఓ ప్రమాదకరమైన మలుపు. దీంతో అణ్వస్త్ర ముప్పు మరోసారి తెరమీదకు వచ్చింది. అణ్వస్త్ర పరిమితి ఒప్పందాలను తాము ఖాతరు చేయబోమని, అవి కాలగర్భంలో కలిసిపోయినట్టేనని రష్యా సైనికదళాల ప్రధానాధికారి జనరల్ వాలెరీ గెరాసిమోవ్ తేల్చిచెప్పడం గమనార్హం. పాశ్చాత్య ప్రపంచంపై నమ్మకం సన్నగిల్లడమే ఇందుకు కారణమని ఆయన తేల్చి చెబుతున్నారు. 2002లో విధ్వంసక క్షిపణుల ఒప్పందం నుంచి అమెరికా వైదొలగడంతో అగ్రరాజ్యాల మధ్య ఆయుధ పోటీకి బీజం పడింది. అప్పటినుంచి ఒకదాని తర్వాత ఒకటిగా ఆయుధ పరిమితి ఒప్పందాలన్నీ కుప్పకూలుతూ వచ్చాయి. చివరగా మిగిలిన వ్యూహాత్మక ఆయుధ పరిమితి ఒప్పందం గడువు 2026 ఫిబ్రవరిలో ముగిసిపోతుంది. అంటే గత 50 సంవత్సరాల చరిత్రలో బడా అణ్వస్త్ర దేశాల మధ్య ఎలాంటి ఒప్పందాలు లేని పరిస్థితిని ప్రపంచం ఎదుర్కోబోతున్నది. రష్యా చేసిన ప్రకటనతో అది అంతకంటే ముందే జరిగిపోతుందేమోననే భయాలు వెంటాడుతున్నాయి. నేటిరోజుల్లో అణ్వస్త్ర సమస్య అనేది అమెరికా రష్యాలకే పరిమితం కాలేదు. చైనా కూడా ఆయుధపోటీలోకి దూకుడుగా దిగడంతో పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్టుగా తయారైంది. ఈ సరికే చైనా 500 అణ్వస్త్రాలు పోగేసుకున్నట్టు ఒక లెక్క. దశాబ్దం చివరి నాటికి ఆ సంఖ్యను వెయ్యికి, 2035 నాటికి అమెరికా, రష్యాలతో సమానంగా 1,500కు పెంచాలని చూస్తున్నది. దీనివల్ల అణ్వాయుధ పరిమితి చర్చల్లో పాల్గొనాల్సిన దేశాల సంఖ్య రెండు నుంచి మూడుకు పెరుగుతుంది. అణ్వస్త్రాల సమస్య భారత్ తలుపు తడుతున్న సూచనలూ కనిపిస్తున్నాయి. పొరుగున ఉన్న పాక్, చైనాలు ప్రకటిత అణ్వస్త్ర దేశాలు. ఇటీవల బంగ్లాదేశ్‌లో జరుగుతున్న పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రజా తిరుగుబాటు ఫలితంగా షేక్ హసీనా ప్రధాని పదవి కోల్పోయి దేశం వదిలి పారిపోయిన తర్వాత భారత వ్యతిరేక శక్తులు అధికారాన్ని చేజిక్కించుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో గత సెప్టెంబర్‌లో షహీదుజ్జమాన్ అనే వివాదాస్పద ప్రొఫెసర్ బంగ్లా-పాక్ మధ్య అణ్వస్త్ర రక్షణ ఒప్పందం కుదిరితే బాగుంటుందని చేసిన సూచన సంచలనం కలిగించింది. సాధ్యాసాధ్యాల సంగతి అటుంచితే ఇది భారత్‌కు వ్యూహాత్మకంగా ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదు. అణుయుద్ధం ఎప్పుడు, ఎవరి మధ్యన జరిగినా విజేతలంటూ ఎవరూ మిగలరనేది నిర్వివాదాంశం. మూడు దశాబ్దాలుగా ఒప్పందాలు కలిగించిన భరోసా అంతమైపోతున్నది. 1962లో క్యూబా సంక్షోభం తర్వాత మళ్లీ అణ్వస్త్రాల ఉపయోగం గురించిన మాటలు వినవస్తున్నాయి. ఇది ఎటు దారితీస్తుంది!

# ఇంగ్లీష్.. వింగ్లీష్!




రమాయణం

మొదట్లో మాకు ఇంగ్లిష్ ఒక సబ్జెక్టుగానే తెలుసు. అన్ని సబ్జెక్టుల్లానే.. దాన్నీ చూసేవాళ్లం, చదివేవాళ్లం! రానురానూ అది రాజులకే రాజు అని తెలియవచ్చింది. ఏడో తరగతికి వచ్చేసరికి కొందరు పిల్లలు ఇంగ్లిష్‌లో ఫెయిల్ అయ్యేవారు. క్లాసులో సార్ మార్కుల లిస్టు చదువుతూ.. ఒక్కొక్కళ్ల పేపరులోని జవాబులను పైకి చదివేవారు. అందులోని హైలైట్స్‌ను పెద్దగా స్టీరియో ఫోనిక్ సౌండ్‌తో చెప్పేవారు. దాంతో ఆ పిల్లల్లో కొందరు తలలు నేలకేసి పిచ్చి చూపులు చూసేవారు. మరికొందరు చేసేదేమీ లేక.. మిగతా వారితోబాటు కలిసి నవ్వేవారు. ఇంగ్లిష్ పాఠాలు అంటేనే.. నాకు బాగా గుర్తొచ్చే విషయాలివి. ఇక ఇంగ్లిష్‌లో అందరికన్నా ఎక్కువ మార్కులొచ్చిన వాళ్లను దేవతల్లా చూడటం కూడా నాకు అనుభవమే. చాలాసార్లు ఆ సూపర్‌స్టార్ ఇమేజ్ నేను కూడా పొందాను లెండి! 'ఓర్నీ! ఇంగ్లిష్‌కు గింత ఖదర్ ఉండుడు ఏంది?!' అనిపించేది. అంతకన్నా ఎక్కువ లెక్కలకు, ఆ వరుసలోనే సైన్సుకు కూడా విలువ ఉన్నా.. ఇంగ్లిష్ సంగతే వేరు. రాత్రిపూట తొమ్మిది గంటలకు రేడియోలో ఇంగ్లిష్ వార్తలొచ్చేవి. అందులో 'దిస్ ఈజ్ ఆల్ ఇండియా రేడియో. ద న్యూస్ రీడ్‌బై లతికా రత్నం' అని మొదలవగానే.. చెప్పరాని ఆనందం కలిగేది. 'అరే.. ఎప్పటికైనా గీమె తీరుగ ఇంగ్లిష్ మాట్లాడాలె!' అనుకొని ఆ మాటలకు అర్థం తెలియకున్నా.. అచ్చం అలాగే అనుకరించేదాన్ని. ఆ మాటలను మళ్లీ మా క్లాసులో లీజర్ పీరియడ్‌లో నోటికి చదువుతుండేదాన్ని. మా దోస్తులందరకూ పరమానందపడి.. "అబ్బ! రమకు ఎంత ఇంగ్లిషొచ్చో! ఏం చదువుతున్నది పో!" అనేవారు. అప్పుడు సంబరంగానే ఉండేది గానీ.. ఆ తరువాతే నా రోగం కుదిరింది. మా క్లాస్‌మేట్స్ ఇంగ్లిష్‌లో ఏ డౌట్ వచ్చినా నన్నే అడిగేవారు. "పీయూటీ.. పుట్ అయితే, సీయూటీ.. కట్ ఎట్ల అయితదబ్బా?!"అనీ, "సీ అక్షరాన్ని ఒకసారి 'స' పలుకుతరు, ఒకసారి 'క' పలుకుతరు. ఎందుకబ్బా?!" అని ప్రశ్నలతో నన్ను చుట్టుముట్టేవారు. ఆ ఇంగ్లిష్ రూల్స్ నేనే కనిపెట్టినట్టు అడుగుతుంటే.. ఏం చేయాలో తోచక.. "ఎమ్మోనోయ్! నాక్కూడ తెల్వదు. కనుక్కోని చెప్త!" అని సాయంత్రం అమ్మను అడిగేదాన్ని. అమ్మ నవ్వి.. "నాకు ఇంగ్లిష్ ఎక్వ తెల్వదు బిడ్డా! ఏదో చిన్న చిన్నవి చెప్త!" అనగానే.. 'మా అమ్మకు కూడా తెలియని విషయం ఉంటుందా!?' అని తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యేదాన్ని. చాలారోజుల వరకు ఆ ప్రశ్నలకు సమాధానాలను నాకు ఎవరూ వివరంగా చెప్పలేకపోయేవారు. నేను తొమ్మిదో తరగతిలో ఉండగా బళ్లో మా ఆడపిల్లల మధ్య ఓ ఒప్పందం జరిగింది. అందుకు మూల కారణం మా కజిన్ వకుళక్క. వాళ్ల మామయ్యల్లో ఒకాయన బ్యాంకు మేనేజర్, ఒకాయన ఇంజినీర్, మరొకాయన డాక్టర్.. ఇలా పెద్ద ఉద్యోగాల్లో ఉండటం వల్ల తను ఎక్కువగా హైదరాబాద్‌కూ, ఇతర నగరాలకూ వెళ్తుండేది. అలా వెళ్లి వచ్చినప్పుడల్లా ఓ కొత్త విషయం పట్టుకొచ్చేది. ఈసారి రాగానే.. "ఏయ్.. మన గర్ల్స్ అందరం ఇంగ్లిష్‌లోనే మాట్లాడుకుందాం. అట్లయితె మనకు మస్తు ఇంగ్లిష్ ఒస్తది!" అన్నది. "మనకు అస్సలుకే ఇంగ్లిష్‌రాదు గదబ్బా! ఏమి రాంది ఎట్ల మాట్లాడుత?! ఇన్నోల్లు అందరు నవ్వుతరు" అన్నది.. మా ఫ్రెండ్స్‌లో ఓ అపశకున పక్షి. "ఎహె! ఏం కాదు తియ్యి. నవ్వేటోండ్లేమన్న పండితులా?!" అన్నది మా కజిన్. ఆ క్షణం నుంచీ మేం ఏం మాట్లాడినా.. వచ్చీ రాని ఇంగ్లిష్‌లోనే మాట్లాడాలని శిఖరాగ్ర సమావేశంలో నిర్ణయించారు. ఇక చూస్కోండి.. ఒక్కొక్కళ్ల ప్రతాపం ఒక్కో మాదిరిగా చూపించడం మొదలుపెట్టారు. "నువ్వు ఒస్తున్నవా?!" అనేదానికి.. "యూ కమింగ్?" అనీ, "నేను నీళ్లు తాగుతున్నా" అనేందుకు.. "అయామ్ వాటర్ డ్రింకింగ్" అనీ.. ఇలా ఇంగ్లిష్‌కి వేరే డిక్షనరీనే మొదలు పెట్టారు. ఓసారి ఇలాగే మాటల మధ్యలో కంకులను ఇంగ్లిష్‌లో ఏమంటారో నాకు అస్సలు గుర్తు రాలేదు. కంకులంటే మాకు మక్కజొన్న కంకులే! వెంటనే అక్కను అడిగాను. తను తడుముకోకుండా చెప్పింది. "అయ్యో! గదిగూడ తెల్వదా?! కంక్స్ అంటరు" అన్నది. ఆ తరువాత 'మెయిజ్' అన్నమాట గుర్తొచ్చి ఇద్దరం పడీపడీ నవ్వుకున్నాం. మాకు నైంత్‌లో వాసుదేవ రావు సర్, టెంత్‌లో ఎమాన్యూల్ సర్ ఇంగ్లిష్ ఎంత బాగా చెప్పేవారంటే.. నాకు నేనే ఇంగ్లిష్ పాఠం కింది ప్రశ్నలకు జవాబులు రాసుకొచ్చేదాన్ని. అది చూసి ఒకట్రెండు కరెక్షన్స్ చెప్పి.. మొత్తం క్లాసుకంతా అవే జవాబులు రాయించేవారు. అమ్మాయిల బ్యాచ్ ఇంకొక సిస్టం ప్రవేశపెట్టింది. ప్రతివాళ్లకూ ఒక క్లోజ్ ఫ్రెండ్ ఉండాలనీ, వాళ్లని 'దూ' అనాలని ఆ తీర్మానం ఉద్దేశం. 'ఒకళ్లకు ఒక్కరే దగ్గరి ఫ్రెండు ఎట్ల ఉంటరు?! కనీసం ఇద్దరు ముగ్గురు ఉండాలె గానీ!' అనేది నా అభిప్రాయం. ఎవరి క్లోజ్ ఫ్రెండైనా ఓరోజు స్కూలుకి రాలేదంటే ఆమె ఫ్రెండును.. "ఏందోయ్.. మీ దూ ఏది?!" అనడిగేవారు. ఆ మధ్య ప్రభాస్ ఏదో సినిమాలో ఫ్రెండ్స్‌ని సంబోధిస్తూ.. "డ్యూడ్' అంటుంటాడు. అది చూశాక మేము స్కూలు రోజుల్లో 'దూ' అని పిలుచుకున్నది గుర్తొచ్చి.. 'అరె.. మేం అప్పుడే గింత దూరం ఆలోచించినమా?!' అనిపించింది. నేను హైదరాబాద్ రెడ్డి కాలేజీలో ఇంటర్ చదివేటప్పుడు మొదటిసారి ఇంగ్లిష్ మీడియంలో చదివిన వాళ్లను చూశాను. వాళ్లు చూడ్డానికి మాలాగే మామూలు మనుషుల్లాగే ఉన్నారు గానీ, మహా టెక్కు ఉండేది. తెలుగు మీడియంలో చదివేవాళ్లను పురుగుల్లాగా చూసేవారు. అది చూసి మా క్లాసులో ఉన్న రజనీ పద్మకుమారి అనే అమ్మాయి.. "మనం వీళ్లను దెబ్బ కొట్టాలంటే ఇంగ్లిష్‌తోబాటు మిగతా సబ్జెక్ట్సులో వాళ్లకంటే ఎక్కువ మార్కులు తెచ్చుకోవాలోయ్! అప్పుడే వాళ్ల పొగరు అణుగుతుంది" అనేది. ఆ పిలుపు మేరకు నిజంగానే క్వార్టర్లీ ఎగ్జామ్స్‌లో నేను, అనిత అనే అమ్మాయి టాపర్స్‌గా వచ్చాం. అప్పట్లో మార్కులెక్కువ వేసేవారు కారు. కానీ, ఇంగ్లిష్‌లో నాకు 92 మార్కులొచ్చాయి. మా ఇంగ్లిష్ లెక్చరర్ రత్నాకరం మేడమ్ చాలాబాగా పాఠాలు చెప్పేవారు. మొత్తానికి ఇంగ్లిష్ మీడియం వాళు కొంచెం తగ్గారు. ఆ తరువాత కొన్నేళ్లకు బ్యాంకులో చేరాకే నేను ఇంగ్లిష్ బాగా నేర్చుకున్నాను. నేర్చుకోవడమే కాదు.. కొత్తవాళ్లకి, జూనియర్స్‌కి ట్రయినింగ్ క్లాసులు కూడా తీసుకోగలిగాను. అందుకు మా బ్యాంకుకు ఎప్పుడూ రుణపడి ఉంటాను.

# 79 వేల దిగువకు పుత్తడి

**మరో రూ.1,000 వరకు తగ్గిన తులం ధర**



బంగారం ధరలు శాంతించాయి. ఆభరణాల వర్తకులు, అంతర్జాతీయంగా డిమాండ్ పడిపోవడంతో దేశీయంగా ధరలు దిగొచ్చాయని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ వెల్లడించింది. ఢిల్లీలో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పది(గ్రాముల బంగారం ధర రూ.800 దిగొచ్చి రూ.79 వేల దిగువకు రూ.78,300కి పడిపోయింది. అంతకుముందు ఇది రూ.79,100 గా ఉన్నది. అమెరికా ఫెడ్ రిజర్వ్ కఠిన ద్రవ్య వైఖరే ధరలు తగ్గడానికి ప్రధాన కారణమని ట్రేడర్ వెల్లడించారు. కిలో వెండి ఏకంగా రూ. 2,000 తగ్గి రూ.90 వేలుగా నమోదైంది. ఇటు హైదరాబాద్‌లో 24 క్యారెట్ తులం పుత్తడి ధర రూ.710 తగ్గి రూ.77,130కి దిగిరాగా, 22 క్యారెట్ ధర రూ.650 తగ్గి రూ.70,700కి తగ్గింది. ఇదిలా ఉంటే అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 2,634 డాలర్లకు, వెండి 29.90 డాలర్లకు తగ్గాయి.

# జియో సరికొత్త ప్లాన్




దేశీయ టెలికం దిగ్గజం రిలయన్స్ జియో..ప్రభుత్వరంగ సంస్థ బీఎస్ఎన్ఎల్ నుంచి ఎదురవుతున్న పోటీని తట్టుకోవడానికి సరికొత్త ప్లాన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇప్పటికే టారిఫ్ చార్జీలు పెంచి వినియోగదారులకు షాకిచ్చిన జియో..ఈసారి మాత్రం చౌకైన ప్లాన్‌ను ప్రవేశపెట్టింది. 98 రోజుల కాలపరిమితితో రూ.999 ప్లాన్‌ను తెచ్చింది. ఈ ప్లాన్‌లో అన్‌లిమిటెడ్ కాల్స్‌తోపాటు రోజుకు 2 జీబీ డాటా చొప్పున 196 జీబీల డాటాను పొందవచ్చును. ఈ డాటా అయిపోయిన తర్వాత ఇంటర్నెట్ స్పీడ్ 64 కేబీపీఎస్‌కి పడిపోనున్నది. ప్రస్తుతం సంస్థకు 49 కోట్ల మంది మొబైల్ కస్టమర్లు ఉన్నారు.

# స్టౌవ్ క్రాఫ్ట్‌తో ఐకియా జట్టు

STOVEKRAFT

వంట సామాగ్రి, గృహోపకరణాల తయారీలో ప్రముఖ బ్రాండ్ స్టౌవ్ క్రాఫ్ట్ లిమిటెడ్‌తో ప్రపంచ రిటైల్ దిగ్గజం ఐకియా జట్టు కట్టింది. స్టౌవ్ క్రాఫ్ట్‌ను తమ గ్లోబల్ సైప్లై భాగస్వామిగా ఐకియా ఎంచుకున్నది. దీంతో 2026 నుంచి ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఐకియా స్టోర్లలో స్టౌవ్ క్రాఫ్ట్ ఎక్స్‌క్లూజివ్‌గా ప్రపంచ శ్రేణి ఉత్పత్తులను విక్రయించనున్నది. ఇందుకోసం కర్ణాటకలోని హారోహల్లిలో 1.80 లక్షల చదరపు అడుగుల్లో ఓ స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ మాన్యుఫ్యాక్చరింగ్ ప్లాంట్‌ను కూడా తేబోతున్నది. కాగా, పిజియన్, గిల్మా, బ్లాక్ ప్లస్ డెకార్, పిజియన్ ఎల్ఈడీ బ్రాండ్లు స్టౌవ్ క్రాఫ్ట్‌కు చెందినవే.

**ఇంకా చదవల్సినా వార్తలు ఎయిర్‌టెల్ స్పెక్ట్రం బాకీ చెల్లు**

భారతీ ఎయిర్‌టెల్..స్పెక్ట్రానికి సంబంధించి టెలికం మంత్రిత్వ శాఖకు ఉన్న రూ.3,626 కోట్ల బకాయిలను పూర్తిగా చెల్లించింది. 2016లో స్పెక్ట్రం కేటాయింపునకు సంబంధించి ఈ బకాయితోపాటు 8.65 శాతం వార్షిక వడ్డీతో చెల్లింపులు జరిపినట్లు కంపెనీ వెల్లడించింది.

# మార్కెట్లోకి కియా సైరోస్




కొరియాకు చెందిన ప్రముఖ ఆటోమొబైల్ సంస్థ కియా..మరో ఎస్‌యూవీ సైరోస్ మాడల్‌ను పరిచయం చేసింది. నాలుగు మీటర్ల లోపు పొడువు కలిగిన ఈ మాడల్ కంపెనీ నుంచి విడుదలైన మూడో ఎస్‌యూవీ మాడల్ ఇదే కావడం విశేషం. 1.0 లీటర్ టర్బో పెట్రోల్ ఇంజిన్ కలిగిన ఈ మాడల్‌లో ఆరు-స్పీడ్ మాన్యువల్, 7 స్పీడ్ డీసీటీ గేర్‌తో తీర్చిదిద్దింది. అలాగే 1.5 లీటర్ల డీజిల్ ఇంజిన్ కలిగిన మాడల్‌లో ఆరు స్పీడ్ మాన్యువల్ ఉన్నాయి. అడ్వాన్స్ ఫీచర్స్‌తో తయారైన ఈ మాడల్‌లో 12.3 ఇంచుల టచ్‌స్క్రీన్, వైర్‌లెస్ యాపిల్ కార్‌ప్లే, ఆండ్రాయిడ్ ఆటో, ఆరు ఎయిర్‌బ్యాగ్‌లు, నాలుగు డిస్క్ బ్రేక్‌లతో ఏబీఎస్, ముందు-వెనుక పార్కింగ్ సెన్సార్ వంటి ఫీచర్స్ ఉన్నాయి. ఈ కారు ధర సంస్థ ప్రకటించకపోయినప్పటికీ ధర మాత్రం రూ.12 లక్షల నుంచి రూ.22 లక్షల లోపు ఉంటుందని అంచనా.

## అమెరాన్ బ్యాటరీస్‌తో హ్యుండాయ్ జట్టు ఎందుకంటే




ప్రముఖ కార్ల తయారీ సంస్థ హ్యుండాయ్ మోటార్ ఇండియా దేశీయంగా కార్ల తయారీలో అమెరాన్ బ్యాటరీ టెక్నాలజీని ఉపయోగించుకోనున్నది. అమెరాన్ మేడిన్ ఇండియా (ఏజీఎం) అబ్జార్బెంట్ గ్లాస్ మ్యాట్) బ్యాటరీని ఎస్ఎల్ఐ (స్టార్టింగ్, లైటింగ్, ఇగ్నిషన్) బ్యాటరీగా వినియోగించనున్నది హ్యుండాయ్. ఇందుకోసం అమెరాన్ నుంచి ఏజీఎం బ్యాటరీలను హ్యుండాయ్ కొనుగోలు చేసేందుకు రెండు సంస్థల మధ్య ఒప్పందం కుదిరింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలో దేశీయ టెక్నాలజీతో రూపొందించిన బ్యాటరీలను తయారు చేయాలని అమెరాన్ భావిస్తున్నది. దేశీయ కస్టమర్ల కోసం దేశీయంగా అందుబాటులో ఉన్న సృజనాత్మక టెక్నాలజీని వినియోగించడంలో భాగంగా అమెరాన్ తో హ్యుండాయ్ జత కట్టింది.

# మార్కెట్లో ఫెడ్ ప్రకంపనలు



**సెన్సెక్స్ 965, నిఫ్టీ 247 పాయింట్ల పతనం**

దేశీయ స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. అమెరికా ఫెడరల్ రిజర్వు వడ్డీరేట్లను పావు శాతం మేర తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయంతోపాటు వచ్చే ఏడాది రేట్లను ఆశించిన స్థాయిలో కోత ఉండకపోవచ్చన్న సంకేతాలు ఇవ్వడం మదుపరుల్లో సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. ఫలితంగా నష్టాల బటన్ నొక్కిన మదుపరులు చివరి వరకు ఇదే పంతాను కొనసాగించడంతో రోజంతా నష్టాల్లో ట్రేడయ్యాయి. కన్స్యూమర్ డ్యూరబుల్, బ్యాంకింగ్, ఐటీ రంగ షేర్లు భారీ నష్టాల్లో కూరుకుపోవడంతోపాటు విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు భారీగా నిధులను తరలించుకుపోవడంతో సెన్సెక్స్ 80 వేల కీలక మైలురాయిని కోల్పోయింది. ఇంట్రాడేలో 1,100 పాయింట్లకు పైగా నష్టపోయిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు 964.15 పాయింట్లు లేదా 1.20 శాతం నష్టపోయి 79,218.05 వద్ద నిలిచింది. మరో సూచీ నిఫ్టీ 247.15 పాయింట్లు లేదా 1.02 శాతం నష్టపోయి 24 వేల పాయింట్ల దిగువకు 23,951.70 వద్దకు జారుకున్నది. గత నాలుగు రోజుల్లో సెన్సెక్స్ 2,915.07 పాయింట్లు లేదా 3.54 శాతం, నిఫ్టీ 816.60 పాయింట్లు లేదా 3.29 శాతం నష్టపోయింది.

**10 లక్షల కోట్ల సంపద ఆవిరి...**

స్టాక్ మార్కెట్ల వరుస నష్టాలతో లక్షల కోట్ల మదుపరుల సంపద హారతి కర్పూరంలా కరిగిపోయింది. గత నాలుగు రోజులుగా సూచీలు నష్టాల్లో ట్రేడవడంతో మదుపరులు రూ.10 లక్షల కోట్ల వరకు సంపదను కోల్పోయారు. దీంతో బీఎస్ఈలో లిస్టైన సంస్థల మార్కెట్ విలువ రూ.9,65,935.96 కోట్లు కరిగిపోయి రూ.4,49,76,402.63 కోట్లు (5.29 ట్రిలియన్ డాలర్లు)కు పడిపోయింది. ఇన్ఫోసిస్, బజాజ్ ఫిన్‌సర్వ్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, బజాజ్ ఫైనాన్స్, ఏషియన్ పెయింట్స్, ఐసీఐసీఐ బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్, టీసీఎస్, టాటా మోటర్స్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు భారీగా నష్టపోయాయి. మరోవైపు, సన్‌ఫార్మా, పవర్‌గ్రిడ్, హెచ్‌యూఎల్ షేర్లు లాభాల్లో ముగిశాయి. రంగాలవారీగా చూస్తే ఐటీ రంగ సూచీ అత్యధికంగా 1.20 శాతం నష్టపోగా, కన్స్యూమర్ డ్యూరబుల్ 1.15 శాతం, ఐటీ 1.13 శాతం, క్యాపిటల్ గూడ్స్ 1.07 శాతం, టెక్, ఆర్థిక సేవలు నష్టపోగా.. హెల్త్‌కేర్ సూచీ లాభాల్లో ముగిసింది. మొత్తం షేర్లలో 2,315 షేర్లు నష్టపోగా, 1,680 షేర్లు లాభాల్లో ముగిశాయి.

# డాలర్=రూ.85.13

**ఆల్‌టైమ్ కనిష్ఠానికి రూపాయి మారకం విలువ**
**ఒక్కరోజే 19 పైసలు దిగజారిన దేశీయ కరెన్సీ**
**గడిచిన 3 రోజుల్లో 33 పైసలు పతనం**
**మారిన ఫెడ్ రిజర్వ్ ద్రవ్య వైఖరితో డాలర్ ర్యాలీ**
**భారతీయ దిగుమతులపై పెరగనున్న భారం**
**ఆర్థిక వ్యవస్థకూ తప్పని ఇబ్బందులు**
**83 నుంచి 84కు రూపీ విలువ దిగజారేందుకు**
**పట్టిన సమయం 14 నెలలు**
**కేవలం రెండు నెలల్లోనే 84 నుంచి 85కు క్షీణత**
**10 నెలల్లో 82 నుంచి 83కు పడిపోయిన**
**రూపాయి మారకం విలువ**
**రూపాయి మారకం విలువ**
**85 మార్కును దాటేసింది.**



ఒక్క డాలర్‌కు బదులుగా 85.13 రూపాయలు ఇచ్చుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. ఫారెక్స్ మార్కెట్‌లో అమెరికా కరెన్సీ ముందు ఏమాత్రం నిలదొక్కుకోలేక నీరసించిపోతున్న భారతీయ కరెన్సీ కారణంగా దేశ ఆర్థిక వ్యవస్థకే ప్రమాదం ముంచుకొస్తున్నదిప్పుడు. డాలర్ ధాటికి రూపాయి కుప్పకూలింది. గురువారం కీలకమైన 85 మార్కు దిగువకు పడిపోయింది. చారిత్రక కనిష్ఠ స్థాయిని తాకుతూ తొలిసారి 85.13 వద్దకు మారకపు విలువ చేరింది. ఈ ఒక్కరోజే డాలర్‌తో పోల్చితే రూపాయి విలువ ఏకంగా 19 పైసలు క్షీణించడం గమనార్హం. దీంతో ఈ వారం మొత్తంగా మూడు రోజుల్లో 33 పైసలు నష్టపోయినట్లైంది. సోమవారం 11 పైసలు కోల్పోయిన విషయం తెలిసిందే. కాగా, ఉదయమే ఇంటర్‌బ్యాంక్ ఫారిన్ ఎక్స్ఛేంజ్ వద్ద రూపాయి 85.14 వద్ద మొదలైంది. చివరకు కాస్త కోలుకుని 85.13 వద్ద ముగిసింది.

**డాలర్ ర్యాలీ...**

అమెరికా ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ బుధవారం నిర్వహించిన ద్రవ్యసమీక్షలో పావు శాతం వడ్డీరేట్లను తగ్గించింది. అయితే ఈ సందర్భంగా వచ్చే ఏడాది రెండుసార్లు మాత్రమే వడ్డీరేట్ల తగ్గింపులుండొచ్చని ప్రకటించింది. గతంలో నాలుగుసార్లు తగ్గిస్తామని చెప్పగా.. దాన్నిప్పుడు సగానికి కుదించేసింది. దీంతో ఫెడ్ రిజర్వ్ కఠిన ద్రవ్య వైఖరికి వెళ్తుందన్న సంకేతాలు మార్కెట్‌కు స్పష్టంగా వెళ్లాయి. ఫలితంగా డాలర్‌కు ఒక్కసారిగా డిమాండ్ పెరిగింది. ఇది భారతీయ రూపీపై సహజంగానే ప్రభావం చూపిందని ఫారెక్స్ ట్రేడర్లు విశ్లేషిస్తున్నారు.

**జీడీపీకి దెబ్బ...**

డాలర్ ముందు అంతకంతకూ బలహీనపడుతున్న రూపాయి.. భారత ఆర్థిక వ్యవస్థను గట్టిగానే దెబ్బతీస్తున్నది. ఇప్పటికే మునుపెన్నడూ లేనివిధంగా గత రెండు నెలలుగా క్షీణిస్తూపోతున్న రూపీ.. తాజాగా 85 మార్కును దాటేసింది. ప్రస్తుత పరిస్థితులను చూస్తుంటే మరింతగా నష్టపోవచ్చన్న అంచనాలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. ఇదే జరిగితే భారత్‌కు విదేశాల నుంచి వచ్చే దిగుమతులు ఇంకా ఖరీదెక్కడం ఖాయమే. దీనివల్ల ద్రవ్యోల్బణం మరింత విజృంభించగలదు. ఫలితంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) వడ్డీరేట్లను ఇప్పటికే ఉన్న గరిష్ఠ స్థాయిల్లోనో లేక ఇంకా ఎక్కువకో చేర్చడానికి వీలున్నది. దాదాపు రెండేండ్లుగా రెపోరేటును 6.5 శాతం వద్దే ఆర్బీఐ ఉంచుతున్న సంగతి విదితమే. దీంతో ఇదే స్థాయిలోనో లేక పెరిగితే గనుక కీలక రంగాల్లో వృద్ధిరేటు దారుణంగా పడిపోవచ్చన్న ఆందోళనలు వ్యాపార, పారిశ్రామిక రంగాల నుంచి వ్యక్తమవుతున్నాయి. సామాన్యులు, ఇతర రుణగ్రహీతలపై ఈఎంఐల భారం కూడా తీవ్రమయ్యే ప్రమాదం ఉందని బ్యాంకింగ్ వర్గాలూ హెచ్చరిస్తున్నాయి.

**ఆర్బీఐ చర్యలతో..**

డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ జీవనకాల కనిష్ఠాలకు పతనమైన క్రమంలో ఆర్బీఐ జోక్యం చేసుకుంటే పరిస్థితులు కుదుటపడవచ్చన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. డాలర్లు మార్కెట్‌లోకి పెద్ద మొత్తంలో విడుదలైతే రూపాయి తిరిగి కోలుకుంటుందని అంటున్నారు. అయితే దేశంలో గతకొద్దిరోజులుగా డాలర్ నిల్వలు పడిపోతుండటం కూడా తీవ్ర ఆందోళన కలిగిస్తున్నది. ఈ ఏడాది సెప్టెంబర్‌లో దేశీయంగా డాలర్ నిల్వలు 704.885 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. కానీ 2 నెలల్లోనే సుమారు 30 బిలియన్ డాలర్లు కరిగిపోయాయి మరి.

**రూపీ క్షీణతకు కారణాలు...**

**వచ్చే ఏడాది వడ్డీరేట్ల కోతల్ని ఫెడ్ రిజర్వ్ కుదించడం**

**కరెన్సీ మార్కెట్‌లో డాలర్లకు పెరిగిన డిమాండ్**

**డాలర్ల కొనుగోలుకు ఎగబడిన భారతీయ దిగుమతిదారులు**

**దేశీయ స్టాక్ మార్కెట్లలో నష్టాలు**

**పెట్టుబడులను వెనక్కి తీసుకుంటున్న విదేశీ మదుపరులు**

# ఆర్బీఐ సంచలన నిర్ణయం 5 రూపాయల నాణేల నిలిపివేత ఎందుకో తెలుసా




భారతదేశంలో దుకాణాలు, బస్సులలో రూ.10 నాణేలను కొనుగోలు చేయడం లేదని ప్రజలు ఇప్పటికే ఫిర్యాదు చేస్తున్నారు. ఈ పరిస్థితిలో, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 5 రూపాయల నాణెం చలామణి గురించి సంచలన నిర్ణయం తీసుకుంది. ఐదు రూపాయల నాణెలను నిలిపివేస్తున్నట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకటించింది. అందుకు కారణాలను వివరించింది.. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారతదేశ ఆర్థిక వ్యవహారాలతో వ్యవహరిస్తుంది. ఆ విధంగా ఆర్‌బీఐ ఎప్పటికప్పుడు కొన్ని ముఖ్యమైన ఆర్థిక, బ్యాంకింగ్ సంబంధిత ప్రకటనలను విడుదల చేస్తుంది. దీనికి సంబంధించి ఇప్పుడు ఆర్‌బీఐ నుంచి ఒక ముఖ్యమైన ప్రకటన వెలువడింది. ఈ ప్రకటనతో ప్రజలు షాక్ అయ్యారు. అంటే ఐదు రూపాయల నాణేల చలామణిని నిలిపివేయాలని ఆర్‌బీఐ యోచిస్తున్నట్లు సమాచారం. దీంతో ఐదు రూపాయల నోట్లు చెల్లుబాటు కావు. ఐదు రూపాయల నాణేలను ఏం చేయాలో తెలియక ప్రజలు అయోమయానికి గురవుతున్నారు.

**భారతదేశంలో చెలామణిలో ఉన్న నాణేలు...**

ప్రపంచంలోని ప్రతి దేశం దాని స్వంత కరెన్సీ ని ముద్రించుకుంటోంది. ఇందులో వివిధ విలువలతో కూడిన వివిధ రకాల నోట్లు, నాణేలు ఉంటాయి. ఆ విధంగా భారతదేశం కూడా దాని స్వంత ప్రత్యేక నాణేలు, బ్యాంకు నోట్లను కలిగి ఉంది. ఆ నాణేలు, నోట్లకు ఒక్కో విలువ ఉంటుంది. ఇది ఒక రూపాయి, రెండు రూపాయలు, ఐదు రూపాయలు, 10 రూపాయలు, ఇరవై రూపాయల నాణేలు, అలాగే రూ.10, రూ. 20, రూ.50, రూ.100, రూ.200, రూ.500 వంటి నోట్లు ఉన్నాయి.

# మైండ్ బ్లోయింగ్ న్యూస్ భారీగా తగ్గిన బంగారం ధర తెలుగు రాష్ట్రాల్లో ఎలా ఉన్నాయంటే

బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండికి ఎప్పుడూ డిమాండే ఉంటుందనే సంగతి తెలిసిందే. అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాల ప్రకారం.. బంగారం, వెండి ధరల్లో నిత్యం మార్పులు జరుగుతూనే ఉంటాయి. ఈ క్రమంలో ఓసారి ధరలు పెరిగితే.. మరికొన్ని సార్లు తగ్గుతుంటాయి. గత కొన్ని రోజులుగా క్రితం భారీగా తగ్గిన బంగారం, వెండి ధరలు.. మళ్లీ పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. తాజాగా అంటే శుక్రవారం గోల్డ్, సిల్వర్ ధర భారీగా తగ్గింది. శుక్రవారం (20 డిసెంబర్ 2024) ఉదయం ఆరు గంటల వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.650 తగ్గి రూ.70,690లకు చేరుకుంది. 24 క్యారెట్ల బంగారం ధర రూ. 710లు తగ్గి రూ.77,120లకు చేరుకుంది. వెండి కిలో ధర నిన్నటితో పోల్చితే రూ. 1000లు తగ్గి రూ.98,900లుగా ఉంది. దేశంలోని ప్రధాన నగరాల్లో గోల్డ్, సిల్వర్ రేట్లు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం.



**బంగారం ధరలు..**

హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.70,690లు కాగా, 24 క్యారెట్ల ధర రూ.77,120లుగా ఉంది. విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.70,690, 24 క్యారెట్ల ధర రూ.77,120లుగా ఉంది. ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.70,840లు కాగా, 24 క్యారెట్ల ధర రూ.77,270లుగా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.70,690లు కాగా, 24 క్యారెట్ల ధర రూ.77,120లుగా ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల రేట్ రూ.70,690లుకాగా, 24 క్యారెట్లు రూ.77,120 లుగా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.70,690లు కాగా, 24 క్యారెట్ల ధర రూ.77,120లుగా ఉంది.

**వెండి ధరలు..**

హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.98,900లుగా ఉంది. విజయవాడ, విశాఖపట్నంలో రూ.99,900లుగా ఉంది. ఢిల్లీలో వెండి కిలో ధర రూ.92,400లు కాగా, ముంబైలో రూ.91,400, బెంగళూరులో రూ.91,400, చెన్నైలో రూ.98,900 లుగా ఉంది. కాగా, ఈ ధరలు పలు వెబ్‌సైట్లలో ఉదయం 6 గంటలకు నమోదైనవిగా గమనించగలరు. ఒకవేళ మీకు బంగారం, వెండి ధరల లేటెస్ట్ అప్‌డేట్ గురించి తెలియాలంటే ఈ మొబైల్ నెంబర్‌కు 8955664433కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు.

# గీతకార్మికుల రాత మారేదెప్పుడు?



కల్లుగీత వృత్తి ప్రమాదాలతో కూడుకున్నది. అయినప్పటికీ బతుకుదెరువు కోసం చాలామంది గీతకార్మికులు ఈ వృత్తిని కొనసాగిస్తున్నారు. తెలంగాణలో సుమారు 5 లక్షల కుటుంబాలు దీనిపై ఆధారపడి జీవిస్తున్నాయి. వృత్తిలో భాగంగా అనేకమంది ప్రమాదాలకు గురవుతున్నారు. అయితే, గతేడాది ఎన్నికల వేళ గీతకార్మికులకు కాంగ్రెస్ అనేక హామీలిచ్చింది. కానీ, వాటిలో కాటమయ్య రక్షణ కవచం పంపిణీ మినహా ఏ హామీ అమలుకు నోచుకోలేదు. అయితే ఇది కూడా అరకొరగానే అని చెప్పుకోవాలి. ప్రభుత్వ లెక్కల ప్రకారం.. రాష్ట్రంలో సుమారు 2.50 లక్షల మంది గీతకార్మికులుండగా, 10 వేల మందికే ఈ సేఫ్టీ కిట్‌ను అందజేశారు. ఈ ఏడాది జూన్‌లో వీటి పంపిణీ చేపట్టగా.. అప్పటినుంచి సుమారు 16 మంది గీతకార్మికులు ప్రమాదవశాత్తూ చనిపోయారు. జనవరి నుంచి మళ్లీ సీజన్ ప్రారంభమవుతుంది. ఈ నేపథ్యంలో అందరికీ కిట్‌లు అందేలా చూడాలి. అంతేకాదు, ఏడాదికాలంలో చనిపోయిన, అవయవాలు కోల్పోయిన వారికి రావాల్సిన రూ.7.90 కోట్ల ఎక్స్‌గ్రేషియాను వెంటనే ఇవ్వాలి. హామీ ఇచ్చినట్టుగా ఎక్స్‌గ్రేషియాను రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచాలి. ఏజెన్సీ ఏరియాలోని గీత కార్మికులకు ఎస్టీ సర్టిఫికెట్లు ఇవ్వాలి. సొసైటీలను పునరుద్ధరించాలి. యాదాద్రి భువనగిరి జిల్లాలో గత ప్రభుత్వం నిర్మించిన నీరా కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకువచ్చి ఉపాధి కల్పించాలి. హైదరాబాద్‌లోని నీరా కేఫ్‌ను టాడి కార్పొరేషన్‌కు అప్పగించాలి. దాని ద్వారా వచ్చే లాభాలను గీత కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయాలి. టాడి కార్పొరేషన్ ద్వారా ఇచ్చే ఆర్థికసాయాన్ని కొనసాగించాలి. ట్యాంక్‌బండ్‌పై సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం ఏర్పాటు చేసి, జనగామ జిల్లాకు ఆయన పేరు పెట్టాలి. గీత కార్మికుల పింఛన్‌ను రూ.4 వేలకు పెంచాలి. మద్యం షాపుల్లో గౌడ్‌లకు ఇస్తున్న 15 శాతం రిజర్వేషన్లను 25 శాతానికి పెంచాలి. గీతకార్మిక సొసైటీల భూములకు రక్షణ కల్పించాలి. ప్రతి సొసైటీకి 5 ఎకరాల భూమి ఇవ్వాలనే జీవో నం.560ని అమలు చేయాలి. హైబ్రీడ్ తాటి, జీలు, ఖర్జూర, ఈత చెట్లను అభివృద్ధి చేసి సొసైటీలకు అప్పగిస్తే యువత ఈ వృత్తి వైపు ఆకర్షితులవుతారు. లేకపోతే వృత్తి అంతరించిపోతుంది. ఇప్పటికైనా గీతకార్మికులకు ఇచ్చిన వాగ్దానాల అమలుపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించాలి.

## ప్రోటీన్లు కావాలా ఈ నట్స్‌ను రోజూ తినండి కండరాలు నిర్మాణం అవుతాయి



మన శరీరం ఆరోగ్యంగా ఉండాలంటే అందుకు అనేక పోషకాలు అవసరం అవుతాయన్న సంగతి తెలిసిందే. అయితే పోషకాల్లో రెండు రకాలు ఉంటాయి. స్థూల పోషకాలు, సూక్ష్మ పోషకాలు. కార్బొహైడ్రేట్లు, ప్రోటీన్లు, కొవ్వులు అని వీటిని స్థూల పోషకాలు అంటారు. ఇవి మనకు ఎక్కువ మొత్తంలో రోజూ అవసరం అవుతాయి. విటమిన్లు, మినరల్స్, ఇతర పోషకాలను సూక్ష్మ పోషకాలు అంటారు. వీటిని రోజూ తీసుకోవాల్సిన పనిలేదు. కానీ ఇవి మన శరీరానికి అవసరమే. ఇవి చాలా తక్కువ మొత్తంలో అవసరం అవుతాయి. అయితే చాలా మంది రోజూ పిండి పదార్థాలను ఎక్కువగా తింటుంటారు. దీంతో బరువు పెరుగుతారు. కానీ పిండి పదార్థాలతోపాటు ప్రోటీన్లను కూడా తీసుకోవాల్సి ఉంటుంది. ప్రోటీన్లు మన శరీరానికి అనేక విధాలుగా పనిచేస్తాయి.

**బాదంపప్పు..**

ప్రోటీన్లు మన శరీరంలో కండరాలను నిర్మాణం చేస్తాయి. ఎముకలను ఆరోగ్యంగా ఉంచి దృఢంగా మారుస్తాయి. మనకు ప్రోటీన్లు శక్తిని కూడా అందించి అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి. అయితే ప్రోటీన్లను సరిగ్గా తీసుకోవడం లేదని బాధపడుతున్నవారు పలు రకాల డ్రై ఫ్రూట్స్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే చాలు. దాంతో ప్రోటీన్లు సమృద్ధిగా లభిస్తాయి. ప్రోటీన్లు మనకు మాంసాహారంలోనే కాదు, పలు డ్రై ఫ్రూట్స్‌లోనూ లభిస్తాయి. 100 గ్రాముల మేర బాదంపప్పు ద్వారా సుమారుగా 21 గ్రాముల మేర ప్రోటీన్లను పొందవచ్చు. బాదంపప్పులో మోనో అన్‌శాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి. ఫైబర్ కూడా సమృద్ధిగానే లభిస్తుంది. బాదంపప్పును తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. ఇది అధిక బరువు తగ్గేందుకు సహాయ పడుతుంది. అలాగే బాదం పప్పును తింటే విటమిన్ ఇ ని పొందవచ్చు. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది.

**వాల్ నట్స్..**

వాల్ నట్స్‌లోనూ ప్రోటీన్లు సమృద్ధిగానే ఉంటాయి. 100 గ్రాముల వాల్ నట్స్‌ను తింటే సుమారుగా 15 గ్రాముల మేర ప్రోటీన్లు లభిస్తాయి. ఈ నట్స్‌లో ఆల్ఫా లినోలియిక్ యాసిడ్ ఉంటుంది. ఇది గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. కనుక వాల్ నట్స్‌ను రోజూ గుప్పెడు తింటుంటే పోషకాలను సమృద్ధిగా పొందవచ్చు. పిస్తా పప్పును 100 గ్రాముల మేర తినడం ద్వారా సుమారుగా 20 గ్రాముల వరకు ప్రోటీన్లను పొందవచ్చు. రోజూ గుప్పెడు పిస్తా పప్పును తింటున్నా కూడా ప్రోటీన్లు మనకు సమృద్ధిగా లభిస్తాయి. ఇవి మనల్ని అన్ని రకాలుగా ఆరోగ్యంగా ఉంచుతాయి.

**పల్లీలు..**

జీడిపప్పులో కేవలం ప్రోటీన్లు మాత్రమే కాదు మన శరీరానికి ఉపయోగపడే అనేక రకాల విటమిన్లు, మినరల్స్ ఉంటాయి. ఇవి రోగ నిరోధక శక్తిని పెంచడంతోపాటు ఎర్ర రక్త కణాలు ఉత్పత్తి అయ్యేలా చేస్తాయి. దీంతో గుండె జబ్బులు రాకుండా అడ్డుకోవచ్చు. అలాగే బరువు పెరగకుండా ఉంటారు. ఇక 100 గ్రాముల జీడిపప్పును తింటే సుమారుగా 18.22 గ్రాముల మేర ప్రోటీన్లను పొందవచ్చు. అలాగే ప్రోటీన్ల కోసం పల్లీలను కూడా తినవచ్చు. వీటికి అయ్యే ఖర్చు చాలా తక్కువ. పైగా ప్రోటీన్లు సమృద్ధిగా లభిస్తాయి. 100 గ్రాముల పల్లీలను తింటే సుమారుగా 25.80 గ్రాముల మేర ప్రోటీన్లను పొందవచ్చు. చాలా మంది ఫిట్‌నెస్ ట్రెయినర్లు కూడా పల్లీలను తినాలని సూచిస్తుంటారు. కనుక వీటిని రోజూ నానబెట్టి తింటే ఫలితం ఉంటుంది. ఇలా పలు రకాల నట్స్‌ను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల ప్రోటీన్లను సమృద్ధిగా పొందవచ్చు.

# షట్‌డౌన్ దిశగా అమెరికా

### కీలక బిల్లును తిరస్కరించిన ప్రతినిధుల సభ

### ప్రభుత్వ కార్యకలాపాలు స్తంభించిపోయే పరిస్థితి

వాషింగ్టన్, డిసెంబర్ 20: అధికార మార్పిడికి సిద్ధమవుతున్న అమెరికా ఆర్థిక ప్రతిష్ఠంభన దిశగా అడుగులు వేస్తున్నది. కీలకమైన ద్రవ్య వినిమయ బిల్లును ప్రతినిధుల సభ తిరస్కరించడంతో ప్రభుత్వ కార్యకలాపాలు స్తంభించిపోయే పరిస్థితి ఏర్పడింది. శుక్రవారం రాత్రిలోగా ఈ బిల్లు ఆమోదం పొందకపోతే 'షట్‌డౌన్' తప్పదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. వాస్తవానికి గతంలో బైడెన్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ బిల్లును కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తిరస్కరించారు. దీంతో మార్చి 14 వరకు ప్రభుత్వానికి నిధులను సమకూర్చేలా ప్రతినిధుల సభ స్పీకర్ మైక్ జాన్సన్ కొత్త బిల్లును ప్రవేశపెట్టారు. రుణాలపై సీలింగ్‌ను రెండేండ్లపాటు సస్పెండ్ చేయడం సహా ట్రంప్ లేవనెత్తిన పలు డిమాండ్లను ఇందులో చేర్చారు. దీంతో కొత్త బిల్లుకు ట్రంప్ మద్దతు తెలపడంతోపాటు దానికి అనుకూలంగా ఓటేయాలని రిపబ్లికన్లకు పిలుపునిచ్చారు. కానీ, ఈ బిల్లును డెమోక్రాట్లు తీవ్రంగా వ్యతిరేకించారు. ప్రతినిధుల సభలో ఓటింగ్ నిర్వహించడంతో ఆ బిల్లు 235-174 తేడాతో తిరస్కరణకు గురైంది. ఈ బిల్లును వ్యతిరేకించిన డెమోక్రాట్లకు ఏకంగా 38 మంది రిపబ్లికన్లు మద్దతు తెలపడం చర్చనీయాంశంగా మారింది. సెనేట్‌లో



కూడా డెమోక్రాట్ల పట్టు కొనసాగుతుండటంతో ఈ బిల్లుకు ఆమోదం లభించడం క్లిష్టంగా మారింది. శుక్రవారం రాత్రిలోగా ప్రభుత్వానికి నిధులు సమకూర్చడంలో పార్లమెంట్ విఫలమైతే అమెరికాలో మరోసారి షట్‌డౌన్ తప్పదని, ఇది ఎంత కాలం కొనసాగుతుందో చెప్పలేమని నిపుణులు అంటున్నారు. గతంలో ట్రంప్ హయాంలో 35 రోజులపాటు షట్‌డౌన్ కొనసాగిందని గుర్తుచేస్తూ.. అమెరికా చరిత్రలో ఇదే సుదీర్ఘమైన షట్‌డౌన్ అని పేర్కొంటున్నారు.

# విగ్రహాలు కాదు బతుకులు మార్చాలె





మార్పు కావాలంటే కాంగ్రెస్ రావాలంటూ అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి సర్కార్ చేపడుతున్న మార్పు రాజకీయాలు వివాదస్పదంగా మారుతున్నాయి. రేవంత్ తీరును గమనిస్తే తెలంగాణ ప్రజలకు ఏదో చేయాలనే తలంపు కాకుండా, కేసీఆర్‌ను ప్రజల నుంచి దూరం చేయాలనే కక్షతోనే ఆయన ముందుకు సాగుతున్నట్లు కనిపిస్తున్నది. ముఖ్యమంత్రి పదవి శాశ్వతమైనది కాదు. తీన్మార్ మల్లన్న ట్యాగ్‌లైన్‌లో చెప్పాలంటే సీఎం జీతగాడు మాత్రమే. కానీ, రేవంత్ మాత్రం తనకు అధికారం శాశ్వతమన్నట్టు వ్యవహరిస్తున్నారు. గత ప్రభుత్వాలు ఏర్పాటు చేసినవన్నీ మార్చుకుంటూపోతే ప్రజాధనం వృథాకావడంతో పాటు ఒక ప్రాంతం ఉనికి ప్రశ్నార్థకంగా మారుతుంది. అధికారంలోకి వచ్చిన వెంటనే టీఎస్‌ను టీజీగా మార్చారు. ఆ తర్వాత తెలంగాణ రాజముద్రలో మార్పులు చేసేందుకు ప్రయత్నించి చేతులు కాల్చుకున్నారు. ఇటీవల తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చేశారు. వాస్తవానికి ఉద్యమకాలంలో మనకూ ఒక తల్లి ఉండాలనే భావన మొదలైంది. అయితే, ఉద్యమ ప్రతీకగా తెలంగాణ తల్లిని ముందుకు తేవాలన్న ఆలోచన మాత్రం ఉద్యమ సారథి కేసీఆర్‌దే. ప్రముఖ రచయిత బీఎస్ రాములు, బీయూ ఆర్ చారిలు తెలంగాణ తల్లి విగ్రహానికి రూపం ఇవ్వగా.. గంగాధర్, ఎక్కా యాదగిరిరావు, దుర్గం రవీందర్, కాపు రాజయ్య, ఏలె లక్ష్మణ్ తదితర రచయితలు, జర్నలిస్టులు, ఉద్యమకారులతో సమావేశమై మార్పుచేర్పుల గురించి కేసీఆర్ సూచించారు. వెనుకబడ్డ తెలంగాణకు గుర్తుగా, పేద తల్లిగా తెలంగాణ తల్లి ఎందుకు ఉండాలనే ప్రశ్నను కేసీఆర్ లేవనెత్తారు. కేసీఆర్‌తో పాటు ఇతర మేధావుల సూచనల మేరకు ప్రొఫెసర్ గంగాధర్ తెలంగాణ తల్లికి తుదిరూపమిచ్చారు. తెలంగాణ సంస్కృతికి చిహ్నంగా బతుకమ్మ.. గద్వాల, పోచంపల్లి చీర, కరీంనగర్ వెండి మట్టెలు, కోహినూర్ వజ్రం, జాకబ్ వజ్రం, మక్క కంకులు, బంగారు నగలు, అందమైన కిరీటం, వడ్డాణం, జరీ అంచు చీర, నిండైన కేశ సంపదతో తెలంగాణ తల్లి ప్రాణం పోసుకున్నది. ఉద్యమ కాలంలో ఊరూరా వేల విగ్రహాలు ఏర్పాటయ్యాయి. దేశంలో ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా భరతమాత విగ్రహం రూపు మారలేదు. ఏపీలో తెలుగుతల్లి విగ్రహం అలాగే ఉంది. కానీ, మార్పు అంటూ గద్దెనెక్కిన కాంగ్రెస్ మాత్రం తెలంగాణ తల్లిని మార్చేసింది. నాడు ఏర్పాటైన తెలంగాణ తల్లి విగ్రహం కేసీఆరో, బీఆర్ఎస్ పార్టీనో ఏర్పాటు చేయలేదు. కేసీఆర్ సర్కార్ అధికారంలో ఉన్నప్పుడూ కాదు. ఉద్యమసమయంలో మేధావులు, కవులు, కళాకారులు, జర్నలిస్టులు, ఉద్యమకారులతో చర్చించి ఏర్పాటు చేశారు. తెలంగాణ తల్లి కూడా తెలుగు తల్లి, భరతమాత మాదిరిగా సిరిసంపదలకు ప్రతీకగా ఉండాలి. అంతేకానీ, పేద తల్లిగా విగ్రహాన్ని తయారు చేయించడం తెలంగాణ వెనుకబాటుతనానికి నిదర్శనం. అంతేకాదు, తెలంగాణ అస్తిత్వాన్ని, తెలంగాణ ఎదుగుదలను అవమానించడమే. తెలంగాణ ఆడపడుచులకు ప్రతీకగా ఉండే బతుకమ్మను తొలగించడం దారుణం. పండుగలు, పబ్బాలకు పోతే మన ఆడపడుచులు నగలు కచ్చితంగా వేసుకుంటారు. కనీసం రోల్డ్‌గోల్డ్ అయినా ధరిస్తారు. పాలకుల కుటుంబీకులు మాత్రం బంగారు ఆభరణాలతో మెరిసిపోవాలి. మన తెలంగాణ తల్లి మాత్రం బీద తల్లిగా ఉండాలా? ఇప్పటికైనా ఇలాంటి రాజకీయ ప్రేరేపిత కార్యక్రమాలకు చరమగీతం పాడాలి. తెలంగాణ ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా ముందుకు సాగవద్దు. ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావాలె కానీ, విగ్రహాలు, రాజముద్ర, కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాల్లో కాదు. 'మీ ఇంటికి మా ఇల్లు ఎంత దూరమో, మా ఇంటికి మీ ఇల్లు అంతే దూరం అన్నట్లు భవిష్యత్‌లో అధికారంలోకి వచ్చే పార్టీలు రేవంత్ మార్పు కార్యక్రమాలను మార్చడం ఖాయం.

# ఇన్‌స్టాంట్ కిక్ నానోషిప్

'అనుకోకుండా కలిశాం.. ఎంజాయ్ చేశాం.. నేనెం గుర్తుంచుకోను.. మళ్లీ కలవాలని కూడా కోరుకోవట్లేదు!! ఈ రిలేషన్ ఇక్కడితో సమాప్తం.. గుడ్ బై!!'.. అనగానే 'ఓకే బేబీ బై..' అని సమాధానం. నిన్నమొన్నటి వరకు చెట్టాపట్టాలేసుకొని తిరిగిన జంట విపరీత ప్రవర్తనకు మనకు మతిపోయినంత పనవుతుంది. అనుకోకుండా కలుసుకొని, అమాంతం దగ్గరై, అంతలోనే ఇంత తేలికగా దూరమైన ఆ ఇద్దరి గురించి మీరేం ఆలోచిస్తారు? 'ఏంట్రా బాబు.. ఇలా మాట్లాడుతున్నారు. వీళ్లకేం ఫీలింగ్స్ లేవా? ఇప్పటి వరకూ ఎంతో ఎమోషన్‌గా కలిసే ఉన్నారు. ఇప్పుడేంటి ఇలా?' అని షాక్‌కు గురవుతాం కదా! మీరు ఆందోళన చెంది, బుర్ర బద్దలు కొట్టుకోవాల్సినంత సీన్ ఏం లేదక్కడ? వింతగాకలిసి, అంతలోనే విడిపోయే ఈ తరహా వ్యక్తులది ఫ్రెండ్‌షిప్ కాదు రిలేషన్ షిప్ అంతకన్నా కాదు! మరైతే.. అదేంటి అంటారా? 'నానోషిప్!!'- ఇదో రకమైన డేటింగ్. వీళ్లేం ఆలోచిస్తారంటే.. 'జస్ట్ ఆ క్షణం!! వాళ్లకి ఎదురుపడే మనుషుల్ని కలవడం.. అక్కడికక్కడే బాండింగ్ పెంచుకోవడం.. వెళ్లేముందు అన్నీ వదిలేసి జాయ్‌ఫుల్‌గా బై చెప్పడం. ఇదేదో కాస్త చిత్రంగానే ఉంది అనుకోకండి.. ఎందుకంటే.. ఇప్పుడిదో కొత్తట్రెండ్. రానున్న రోజుల్లో నానోషిప్‌దే ట్రెండింగ్ అంటున్నది ఈతరం.

**ఎప్పటికప్పుడు కొత్త వెర్షన్‌లు..**

ఈ రోజుల్లో డేటింగ్ ట్రెండ్ అనేది సాఫ్ట్‌వేర్‌లా తెగ అప్‌డేట్ అవుతున్నాయి. ఉన్నది అర్థమయ్యేలోపే నయా సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ వస్తుంది. మళ్లీ దానిపై ఫోకస్ చేయాలి. డేటింగ్‌లోనూ అదే వైఖరి కనిపిస్తున్నది. తీరం దాటేలోపు తుఫాను మార్చుకున్న దిశల కన్నా ఎక్కువగా మానవ సంబంధాల్లో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. రిలేషన్‌షిప్స్.. రిచ్యువేషన్‌షిప్స్.. టెక్స్టేషన్‌షిప్స్.. ఇలా ఎన్నెన్నో వచ్చేస్తున్నాయ్. ఈ జోరులో నేటితరం నానోషిప్‌లో విహరిస్తున్నదని టిండర్స్ ఇయర్ ఇన్ స్వైప్-2024 నివేదిక తేల్చింది. ఇందుకోసం 8,000 మంది సింగిల్స్, అదే సంఖ్యలో డేటింగ్ చేస్తున్న వ్యక్తులను పలకరించారు సర్వేకారులు. ఫైనల్‌గా 'నానోషిప్" అనే కొత్త ధోరణి వెలుగులోకి వచ్చింది. ఏ పెళ్లిలోనో.. ప్రయాణంలోనో.. వీకెండ్ టూర్‌లోనో.. పబ్‌లోనో.. ఎదురయ్యే పరిచయాలు ఇలా పూసి, అలా పరిమళం పంచి, అంతలోనే వాడిపోతున్నాయని తేలింది. ఒక గంటో, పూటో, మహా అయితే ఒకట్రెండు రోజులు జంటగా గడిపే డేటింగ్ ఇది. ఈ నానోషిప్‌ను కొందరు 'పిదప కాలం పిదప బుద్ధులు' అని ఏవగించుకుంటున్నారు. అదే సమయంలో సింగిల్స్ మాత్రం ఊరట పొందుతున్నారట. వాళ్లలో ఉన్న ఒంటరితనాన్ని పోగొట్టుకునేందుకు నానోషిప్స్ పైనే ఎక్కువగా ఆధారపడుతున్నారట. ఈ ఇన్‌స్టాంట్ ఫీలింగ్స్ నుంచి ఎదురయ్యే సంతోషమైనా, బాధ అయినా.. జీవితంపట్ల వారిలో ఓ పాజిటివ్ దృక్పథాన్ని అలవర్చుతున్నాయని జెన్ జీ అభిప్రాయపడుతున్నది.

**ఇన్‌స్టాంట్ ఫీలింగ్...**

మీరో సింగిల్.. పెళ్లికి వెళ్లారు. అక్కడంతా ఒకటే సందడి.. ఓ అమ్మాయి కనిపించింది. చూసీ చూడనట్టుగా ఒకసారి, ఐమూలగా చూస్తూ ఇంకోసారి, క్రీగంట చూస్తూ మరోసారి మిమ్మల్ని గమనిస్తే.. ఆ కాసేపు మీ ఫీలింగ్ ఎలా ఉంటుంది? మాట్లాడకపోయినా.. కళ్లు పలకరించుకుంటాయి. చిరునవ్వులు ఎక్స్ఛేంజ్ అవుతాయి. ఇంతలోనే ఆ పెళ్లితంతు ముగుస్తుంది. భోజనాలు అయిపోతాయి. ఎక్కడివాళ్లు అక్కడికివెళ్లిపోతారు. ఈ అమ్మాయి, ఆ అబ్బాయి కూడా బై అన్నట్టుగా చూపులు విసురుకొని ఎవరి దారిన వాళ్లు పోతారు. ఆ డేటింగ్ ఓవర్. ఇదే నేటి తరానికి క్షణాల్లో కిక్ పంచుతున్న 'నానోషిప్'గా మానసిక శాస్త్ర నిపుణుల విశ్లేషణ. ఇంకా సింపుల్ గా చెప్పాలంటే.. మీరు మెట్రోలో ప్రయాణిస్తున్నారు. డోర్ పక్కనే మీరు.. అటుగా విండోవైపు మరొకరు. చూపులు కలుస్తాయంతే.. ఆ కాసేపు కళ్లు కళ్లు ప్లస్, వాళ్లు వీళ్లు మైనస్ అయిపోతారు! ఈ తరహా రిలేషన్‌కూ ఓ పేరుంది తెలుసా? అదే 'ఐకాంటాక్ట్‌షిప్'. ఏదేమైనా నేటి సింగిల్స్.. సోల్‌మేట్స్‌ని వెతికే క్రమంలో ఇలా నానోషిప్స్ దాటుకొని వెళ్తున్నారు. మనిషి ఒంటరిగా ఉన్నప్పుడు 'క్రేవింగ్ కనెక్షన్స్' అవసరం అవుతాయి. అలాంటప్పుడు చిన్నచిన్న ఆనందాలు దొరికేది నానోషిప్స్‌లోనే! కానీ, ఈ నానో రిలేషన్స్ ఎదుటివారిని నొప్పించనంత వరకే బాగుంటాయి! 2025 డేటింగ్ ట్రెండ్స్ టిండర్ నివేదిక ప్రకారం.. వచ్చే ఏడాదిలో మరికొన్ని డేటింగ్ ట్రెండ్స్ జెన్-జీకి పరిచయం కానున్నాయట. అందులో లౌడ్ లుకింగ్ ఒకరకం. తమ అవసరాలను స్పష్టంగా చెప్పేసి.. జట్టుకట్టడం అన్నమాట. రెండోది కిస్-మెట్ (%ఖఆంం-ఎవ్%). ఇందులో అనుకోకుండా పరిచయమైనా, జీవితకాలం కలిసి ఉండే నిర్ణయాలు తీసుకోవాలని భావిస్తారట.



# ముల్లంగి తిని ఆకులను పడేస్తున్నారా ఇవి తెలిస్తే ఇకపై అలా చేయరు



ముల్లంగి పేరు చెబితేనే చాలా మంది ఆమడ దూరం పారిపోతారు. ఎందుకంటే ముల్లంగి రుచికి చాలా ఘాటుగా ఉంటుంది. వాసనగా కూడా ఉంటుంది. కను ముల్లంగిని తినేందుకు చాలా మంది ఇష్ట పడరు. అయితే ముల్లంగిని తినడం వల్ల ఎన్నో అద్భుతమైన ప్రయోజనాలు కలుగుతాయి. ఇక ముల్లంగిని మనం తరచూ వంటల్లో ఉపయోగిస్తుంటాం. దీన్ని కూరలు, సలాడ్లు, పరాటాల తయారీకి ఉపయోగిస్తుంటారు. ముల్లంగితో చేసే వంటలు రుచిగానే ఉంటాయి. కానీ చాలా మంది దీన్ని తినరు. అయితే ముల్లంగి మాత్రమే కాకుండా దీని ఆకులు కూడా మనకు ఎంతగానో ఉపయోగపడతాయి. ఇప్పుడు చెప్పబోయే లాభాలు తెలిస్తే ఇకపై ఎప్పుడూ ముల్లంగి ఆకులను మీరు పడేయరు. ముల్లంగి ఆకులతో అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

**రోగ నిరోధక శక్తికి..**

ముల్లంగి ఆకుల్లో అనేక పోషకాలు ఉంటాయి. ముఖ్యంగా విటమిన్లు ఎ, సి, కె ఉంటాయి. అలాగే క్యాల్షియం, ఐరన్, పొటాషియం వంటి మినరల్స్ కూడా సమృద్ధిగానే ఉంటాయి. ఇవి రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతాయి. కంటి చూపును మెరుగు పరుస్తాయి. ముల్లంగి ఆకుల్లో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. దీని వల్ల సుఖ విరేచనం అవుతుంది. మలబద్దకం తగ్గుతుంది. జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. ముల్లంగి ఆకులు సహజసిద్ధమైన డిటాక్సిఫయర్లుగా పనిచేస్తాయి. అంటే శరీరంలో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగిస్తాయన్నమాట. ముఖ్యంగా లివర్, కిడ్నీల్లో ఉండే వ్యర్థాలను బయటకు పంపుతాయి. దీంతో ఆయా అవయవాల పనితీరు మెరుగు పడుతుంది.

**శ్వాసకోశ సమస్యలకు..**

ముల్లంగి ఆకుల్లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. దీంతో ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. ముఖ్యంగా దగ్గు, జలుబు, ఇతర శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ముల్లంగి ఆకుల్లో యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో చర్మం డ్యామేజ్ అవకుండా కాపాడుకోవచ్చు. అలాగే ముఖంలో కాంతి పెరుగుతుంది. ముల్లంగి ఆకుల్లో ఉండే విటమిన్ ఎ చర్మాన్ని రిపేర్ చేస్తుంది. దీంతో చర్మం ఎల్లప్పుడూ యవ్వనంగా కనిపిస్తుంది. ముల్లంగి ఆకుల గ్లైసీమిక్ ఇండెక్స్ చాలా తక్కువ. అందువల్ల వీటిని తింటే షుగర్ లెవల్స్‌ను తగ్గించుకోవచ్చు. డయాబెటిస్ ఉన్నవారికి ముల్లంగి ఆకులు వరమనే చెప్పవచ్చు. ఈ ఆకులతో షుగర్ అదుపులో ఉంటుంది.

**వాపులు తగ్గుతాయి..**

ముల్లంగి ఆకుల్లో శక్తివంతమైన సమ్మేళనాలు ఉంటాయి. ఇవి మన శరీరంలోని వాపులను తగ్గిస్తాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ నుంచి ఉపశమనం లభిస్తుంది. కీళ్లు, మోకాళ్ల నొప్పులు తగ్గుతాయి. చలికాలంలో వచ్చే నొప్పులకు చెక్ పెట్టవచ్చు. ముల్లంగి ఆకులను మనం అనేక రకాలుగా తీసుకోవచ్చు. వీటితో పరాటాలను తయారు చేసి తినవచ్చు. లేదా సూప్ తయారు చేసుకోవచ్చు. పప్పులోనూ ముల్లంగి ఆకులను పెట్టుకోవచ్చు. కూరగా చేసుకుని తినవచ్చు. ఎలా తిన్నా కూడా ముల్లంగి ఆకులతో అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

## బుల్లెట్ రైలు ప్రాజెక్ట్‌లో చారిత్రాత్మక పురోగతి.. మొట్టమొదటి పర్వత సొరంగం పూర్తి..!



అహ్మదాబాద్ బుల్లెట్ రైలు ప్రాజెక్టులో భాగంగా మహారాష్ట్రలో మరో ప్రధాన మైలురాయిని సాధించింది. పాలెర్ జిల్లాలో మహారాష్ట్రలోని మొట్టమొదటి పర్వత సొరంగం విజయవంతంగా ఛేదించడం జరిగింది. రాష్ట్రంలో బుల్లెట్ రైలు ప్రాజెక్టుకు ఇది రెండవ సొరంగంలో పురోగతి. ఇది హై-స్పీడ్ రైలు ప్రాజెక్టుకు ఒక పెద్ద విజయాన్ని సూచిస్తుంది. అహ్మదాబాద్ బుల్లెట్ రైలు ప్రాజెక్టులో భాగంగా మహారాష్ట్రలో మరో ప్రధాన మైలురాయిని సాధించింది. పాలెర్ జిల్లాలో మహారాష్ట్రలోని మొట్టమొదటి పర్వత సొరంగం విజయవంతంగా ఛేదించడం జరిగింది. రాష్ట్రంలో బుల్లెట్ రైలు ప్రాజెక్టుకు ఇది రెండవ సొరంగంలో పురోగతి. ఇది హై-స్పీడ్ రైలు ప్రాజెక్టుకు ఒక పెద్ద విజయాన్ని సూచిస్తుంది. దాదాపు 1.5 కిలోమీటర్ల పొడవైన ఈ పర్వత సొరంగం విరార్, బోయిసర్ బుల్లెట్ రైలు స్టేషన్ల మధ్య ఉంది. ఇది పాలెర్ జిల్లాలోని అతి పొడవైన సొరంగాలలో ఒకటి. గతంలో, దేశంలోని మొట్టమొదటి భూగర్భ హై-స్పీడ్ రైలు సొరంగం. దాదాపు 5 కిలోమీటర్ల పొడవు, సెప్టెంబర్ 2025లో థానే బికెసి మధ్య పూర్తయింది. ఉద్ధవ్ థాకరే ప్రభుత్వం కారణంగా బుల్లెట్ రైలు 2.5 సంవత్సరాలు ఆలస్యమైందని అశ్విని వైష?వ్ పేర్కొన్నారు. నిర్మాణంలో 90,000 నుండి 100,000 మంది వరకు ఉపాధి పొందుతున్నారు. బుల్లెట్ రైలు పనిచేస్తున్నప్పుడు, ఇది మరింత ఎక్కువ ఉపాధిని సృష్టిస్తుంది. రోడ్లతో పోలిస్తే, ఇది కార్బన్ డయాక్సైడ్ ఉద్గారాలను 95% తగ్గిస్తుంది. మొత్తం 508 కిలోమీటర్ల కారిడార్‌లో శబ్ద అవరోధాలను ఏర్పాటు చేస్తారు. ఈ ట్రాక్ 350 కిలోమీటర్ల సామర్థ్యాన్ని కలిగి ఉంది. ముంబై-అహ్మదాబాద్ కారిడార్‌కు కీలకమైన ఈ ప్రాజెక్టు పురోగతిలో ఇది ఒక ప్రధాన మైలురాయి.

**హై-స్పీడ్ రైలు కారిడార్ మొత్తం పొడవు ఎంత?**

ముంబై-అహ్మదాబాద్ హై-స్పీడ్ రైలు కారిడార్ మొత్తం పొడవు 508 కిలోమీటర్లు. ఇందులో 27.4 కిలోమీటర్లు సొరంగాలుగా నిర్మిస్తున్నారు. వీటిలో 21 కిలోమీటర్లు భూగర్భ సొరంగాలు, 6.4 కిలోమీటర్లు భూమి పైన ఉన్నాయి. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టులో భాగంగా మొత్తం ఎనిమిది పర్వత సొరంగాలను నిర్మిస్తున్నారు. ఈ పర్వత సొరంగాలలో ఏడు మహారాష్ట్రలో ఉన్నాయి, మొత్తం 6 కిలోమీటర్ల పొడవు, గుజరాత్‌లోని ఒక పర్వత సొరంగం 350 మీటర్ల పొడవు ఉంది.

**మహారాష్ట్రలో పర్వత సొరంగాల పురోగతి:**

1 (820 మీటర్లు): 15% పని పూర్తయింది
2 (228 మీ): ప్రాథమిక పనులు జరుగుతున్నాయి.
3 (1,403 మీటర్లు): 35.5 శాతం పూర్తయింది
4 (1,260 మీటర్లు): 31% పనులు పూర్తయ్యాయి
5 (1,480 మీటర్లు): 55% పూర్తయింది, జనవరి 2, 2026న పురోగతి
6 (454 మీటర్లు): 35% పని పూర్తయింది
7 (417 మీటర్లు): 28% పూర్తయింది

**5 సొరంగం పని ఎన్ని నెలల్లో పూర్తవుతుంది?**

5 సొరంగం రెండు చివర్ల నుండి తవ్వడం జరిగింది. దాదాపు 18 నెలల్లో పూర్తయింది. సొరంగం నిర్మాణంలో ఆధునిక డ్రిల్, బ్లాస్ట్ టెక్నాలజీని ఉపయోగించారు. తవ్వకం సమయంలో నేల పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించడానికి వీలు కల్పించింది. అవసరమైన విధంగా షాట్‌క్రీట్, రాక్ బోల్ట్‌లు, లాటిస్ గిర్డర్‌లు వంటి భద్రతా మద్దతులను ఏర్పాటు చేశారు. సొరంగం నిర్మాణ సమయంలో వెంటిలేషన్, అగ్ని భద్రత, సురక్షితమైన కదలికతో సహా అవసరమైన అన్ని జాగ్రత్తలు పాటించబడ్డాయి. బ్రేక్‌త్రూ కార్యక్రమంలో రైల్వే మంత్రి అశ్విని వైష?వ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన "భారత్ మాతా కీ జై" నినాదాలు చేశారు. మహారాష్ట్రలో గత థాకరే ప్రభుత్వ హయాంలో బుల్లెట్ రైలు ప్రాజెక్టుపై అడ్డంకులు ఏర్పడ్డాయని, దీనివల్ల ఆలస్యమైందని, కానీ ఇప్పుడు పనులు వేగంగా జరుగుతున్నాయని రైల్వే మంత్రి పేర్కొన్నారు.

## భయపెట్టేస్తోన్న గోల్డ్, సిల్వర్ ధరలు.. గోల్డ్ ప్రియులకు ఇక ద..ద..దరువు..దరువే.! ఇప్పుడే కొనకపోతే




గోల్డ్ అండ్ సిల్వర్ రేట్లు గమనిస్తున్నారా? ఒక్కోరోజు ధరలు అమాంతం పెరుగుతున్నాయ్. ఒక్కోరోజు అనూహ్యంగా ధమాల్‌మంటున్నాయి. ఈ కన్‌ఫ్యూజన్‌లో లక్షో, పదిలక్షలో పెట్టి బంగారమో, వెండో కొన్నాక వాటి రేటు పడిపోతే గుండెల్లో ఎక్కడో చివుక్కుమంటుంది. మరి ఇంతకీ తాజాగా గోల్డ్, సిల్వర్ రేట్లు ఎలా ఉన్నాయంటే.? ఒకరోజు ఎగుడు.. ఒకరోజు దిగుడు.. పబ్లిక్ బ్రెయిన్‌తో గోల్డ్, సిల్వర్ రేట్స్ గేమ్స్ ఆడుతున్నాయి. అమాంతం ఎందుకు స్పీడ్ అందుకుంటున్నాయ్? అంతలోనే ఎందుకు బ్రేక్ పడుతున్నాయ్? పదిరోజుల్లోనే ఫజిల్‌గా మారిన లోహాల ధరలు కొత్త సంవత్సరంలో ఎలా ఉండబోతున్నాయి. అలాగే ఇవాళ బులియన్ మార్కెట్‌లో గోల్డ్, సిల్వర్ రేట్లు ఎలా ఉన్నాయి. ఇప్పుడు చూసేద్దాం. సాధారణంగా అంతర్జాతీయ పరిణామాలు సరిగ్గా ఉండి ఉంటే.. ఈ మెటల్స్ ధరల్లో మార్పులు పెద్దగా ఉండేవి కాదు. కానీ అమెరికాలో ఆర్థిక పరిణామాలు, అంతర్జాతీయంగా ఉద్రిక్తతలు ఈ మెటల్స్ ధరల పెరుగుదలకు ఊతం అందిస్తున్నాయి. రెండు రోజుల క్రితం ఇన్వెస్టర్లు లాభాలు స్వీకరించంతోపాటు లాంగ్ పొజిషన్ల నుంచి వెనక్కి తగ్గడంతో ఈ గోల్డ్, సిల్వర్ ధరలు యూటర్న్ తీసుకున్నాయి. అయితే ఇప్పుడు మరోసారి ధరలు ఆకాశాన్ని చూస్తున్నాయ్. తాజాగా ఒక్క రోజులోనే భారీగా పెరిగాయి. శుక్రవారం 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1140 మేరకు పెరగగా.. కిలో వెండి ధర రూ. 4 వేలు పెరిగింది. మరి దేశంలోని ప్రధాన నగరాల్లో వెండి, బంగారం ధరలు ఎలా ఉన్నాయంటే.? హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ. 1,36,200 ఉండగా.. 22 క్యారెట్ల బంగారం రూ. 1,24,850గా కొనసాగుతోంది. బెంగళూరు, ముంబై, కోల్‌కతాలోనూ ఇదే ధరలు ఉన్నాయి. ఇక చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 1,37,240గా.. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ. 1,25,800గా ఉంది. అటు ఢిల్లీలో 24 క్యారెట్ల గోల్డ్ రేటు రూ. 1,36,350గా.. 22 క్యారెట్ల గోల్డ్ రేటు రూ. 1,25,000గా కొనసాగుతోంది. ఇక సిల్వర్ ధరల విషయానికొస్తే.. ఇప్పటికే కేజీపై రూ. 4 వేలు పెరిగిన ధర.. రూ. 3 లక్షల దగ్గరకు క్రమంగా చేరుతోంది. హైదరాబాద్‌లో కేజీ వెండి ధర రూ. 2.60 లక్షలు కాగా.. చెన్నైలోనూ ఇదే ధర కొనసాగుతోంది. ఇక ముంబై, ఢిల్లీ, కోల్‌కతా, బెంగళూరు, పూణేలో కిలో వెండి ధర రూ. 2.42 లక్షలుగా ఉంది. మరోవైపు 2026 చివరికి 10 గ్రాముల బంగారం ధర లక్షన్నరకు చేరుతుందని.. లక్షా 60వేలు కూడా దాటే చాన్స్ ఉందని గోల్డ్‌మన్ శాక్స్ సంస్థ చెప్తోంది. అంతర్జాతీయ అనిశ్చితులు, అమెరికా టారిఫ్‌లు, గోల్డ్ ఈటీఎఫ్‌ల్లో పెట్టుబడుల పెరుగుదల లాంటి కారణాలతో బంగారం ధరలు పెరగనున్నాయి. వాస్తవానికి.. గోల్డ్ రేట్ ఈ ఏడాది 70శాతం పైగానే పెరిగింది. ఈ రేంజ్‌లో 1979లో 120 శాతం పెరిగినట్లు రికార్డులు చెప్తున్నాయి. 2024 డిసెంబర్ 31న పది గ్రాముల బంగారం 78వేల 950రూపాయలు ఉంటే 2025 ఏప్రిల్ 22న లక్ష రూపాయలు దాటి రికార్డ్‌లు సృష్టించింది.

## రూ.18 సిగరెట్ ఇకపై రూ.72.. ఫిబ్రవరి నుంచి కొత్త ధరలు..

# తాగాలంటే పది సార్లు ఆలోచించాల్సిందే బాసూ



ఫిబ్రవరి 1వ తేదీ నుంచి సిగరెట్ తాగాలంటే ఇక ఒకసారి ఆలోచించాల్సిందే. సిగరెట్ల ధరలు భారీగా పెరగనున్నాయి. పొగాకు ఉత్పత్తులపై ఎక్సైజ్ సుంకాలు, జీఎస్టీ రేట్లు పెంచడమే దీనికి కారణం. వీటిని ఫిబ్రవరి 1 నుంచి అమల్లోకి తీసుకురానున్నట్లు కేంద్రం ప్రకటించిన విషయం తెలిసిందే. సిగరెట్లు, బీడీలు తాగే అలవాటు మీకు ఉందా..? అయితే వాటికి మీరు ఖర్చు పెట్టే బడ్జెట్ భారీగా పెరగనుంది. ఎందుకంటే త్వరలో సిగరెట్లు, బీడీలు, పాన్ మసాలా ధరలు భారీగా పెరగనున్నాయి. పొగాకు ఉత్పత్తులపై కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ పెంచడం, దీనికి సంబంధించి ఇటీవల పార్లమెంట్ ఉభయ సభల్లో ఎక్సైజ్ బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించడంతో వాటి ధరలు అమాంతం పెరగనున్నాయి. ఫిబ్రవరి 1 నంచి కొత్త జీఎస్టీ రేట్లను కేంద్రం అమలు చేయనున్నట్లు నోటిఫికేషన్ కూడా జారీ చేసింది. దీంతో ఫిబ్రవరి నుంచి ధరలు ఆకాశాన్నంటనున్నాయి. దీంతో సిగరెట్ తాగాలంటే ఇక పెద్ద మొత్తంలో వదిలించుకోవాల్సిందే.

**ఎక్సైజ్ సుంకం భారీగా పెంపు**

పొగాకు ఉత్పత్తులపై ఎక్సైజ్ సుంకం 25 శాతం నుంచి 100 శాతానికి పెరగనుంది. సిగరెట్లపై వెయ్యి కర్రలకు రూ.200 నుంచి రూ.735 వరకు ఎక్సైజ్ సుంకం పెరగనుంది. సిగరెట్ రకం, పొడవును బట్టి ఈ ధర రూ.2,700 నుంచి రూ.11 వేల వరకు ఉంటుంది. దీని వల్ల సిగరెట్లు, సిగార్లు, గుట్కా, నమిలే పొగాకు లాంటి ధరలన్నీ ఊహించనంతగా పెరగనున్నాయి. ఇక నమిలే పొగాకుపై పన్నులు 25 శాతం నుంచి 100 శాతం వరకు, గుట్కా, పొగాకుపై 25 శాతం నుంచి 40 శాతం వరకు, ధూమపానం కోసం ఉపయోగించే పైపులు, పొగాకు మిశ్రమాలపై 60 శాతం నుంచి 300 శాతం వరకు పన్ను రేట్లు పెరగనున్నాయి.

**సిగరెట్ ధర ఎంత పెరుగుతుందంటే..?**

జీఎస్టీ, ఎక్సైజ్ సుంకం రేట్లు పెంచడం వల్ల ప్రస్తుతం రూ.18గా ఉన్న సిగరెట్ ధర ఏకంగా రూ.72కు పెరుగుతుందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. దీంతో సిగరెట్ తాగాలంటే ఇక ఆలోచించాల్సిందే. ఇప్పటివరకు ఒక్కో సిగరెట్ ధర రూ.20లోపే ఉంటుండటంతో తక్కువ ధరే కదా అని చాలామంది తాగుతున్నారు. కొత్తగా దీనిని చాలామంది అలవాటు చేసుకుంటున్నారు. ఇప్పుడు భారీగా రేట్లు పెరగనుండటంతో సిగరెట్ తాగాలంటే భారీగా ఖర్చు చేయాల్సి ఉంటుంది. దీంతో చాలామంది అలవాటు మానుకునే పరిస్థితి కూడా ఏర్పడే అవకాశముంది. ఎక్సైజ్ సుంకం, జీఎస్టీ రేట్లు ఫిబ్రవరి 1 నుంచి అమల్లోకి రానుండటంతో కంపెనీలన్నీ సిగరెట్ల ధరలను పెంచేందుకు సిద్ధమవుతున్నాయి. ఫిబ్రవరి 1 నుంచి మారిన సిగరెట్ల ధరలను మనం చూడవచ్చు.

## రైతులకు గుడ్ న్యూస్.. అకౌంట్లలో డబ్బులు పడేది అప్పుడే.. ఒక్కొక్కరికి..




పీఎం కిసాన్ 22వ విడత నిధుల కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. ఈ స్కీమ్ 22వ విడత నిధులు త్వరలో విడుదల కానున్నాయి. ఫిబ్రవరి 2026 నాటికి మీ ఖాతాల్లో రూ.2,000 జమ అయ్యే అవకాశం ఉంది. అయితే మీ %వ-ఖ్జ%, భూమి రికార్డుల అప్‌డేట్ పూర్తి కాకపోతే డబ్బులు రావు. పూర్తి వివరాలను ఈ స్టోరీలో తెలుసుకుందాం.. దేశంలోని కోట్లాది మంది చిన్న, సన్నకారు రైతులకు ఆర్థిక ఆసరాగా నిలుస్తున్న ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం తదుపరి విడతకు రంగం సిద్ధమవుతోంది. 2026 కొత్త సంవత్సరం ప్రారంభమైన వేళ, రైతులందరూ ఇప్పుడు 22వ విడత నిధుల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం ఇంకా అధికారిక తేదీని ప్రకటించనప్పటికీ, గత రికార్డులను పరిశీలిస్తే ప్రతి నాలుగు నెలలకు ఒక విడతను విడుదల చేస్తారు. దీని ప్రకారం.. 2026 ఫిబ్రవరి నెలలో 22వ విడత నగదు రైతుల ఖాతాల్లో జమ అయ్యే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇప్పటివరకు ప్రభుత్వం విజయవంతంగా 21 వాయిదాలను పంపిణీ చేసింది.

**పథకం నేపథ్యం ప్రయోజనాలు**

2019లో ప్రారంభమైన ఈ పథకం ద్వారా అర్హులైన రైతులకు ఏడాదికి రూ.6,000 ఆర్థిక సాయం అందుతుంది. ఈ మొత్తాన్ని మూడు విడతల్లో నేరుగా రైతుల బ్యాంకు ఖాతాలకు బదిలీ చేస్తారు. దాదాపు 9 కోట్ల మందికి పైగా రైతులకు లబ్ధి చేకూరనుంది. విత్తనాలు, ఎరువులు, ఇతర సాగు ఖర్చుల కోసం రైతులకు సాయం అందించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశ్యం

**మీ ఖాతాలో డబ్బులు జమ కావాలంటే ఇవి పాటించండి**

చాలా సందరాల్లో చిన్న చిన్న పొరపాట్ల వల్ల రైతుల ఖాతాల్లో డబ్బులు జమ కావు. 22వ విడత ఎటువంటి ఆటంకం లేకుండా అందాలంటే రైతులు ఈ క్రింది పనులు పూర్తి చేయాలి పూర్తి చేయడం: మీ %ావీ% కిసాన్ ఖాతాకు %వ-ఖ్జ% తప్పనిసరిగా పూర్తి చేయాలి. ఇది ఆన్‌లైన్‌లో లేదా సమీపంలోని సీఎస్సీ కేంద్రాల్లో చేయవచ్చు.

**ఆధార్ సీడింగ్:** మీ బ్యాంక్ ఖాతాకు ఆధార్ కార్డ్ లింక్ అయి ఉండాలి.

**భూమి రికార్డుల ధృవీకరణ :** మీ భూమి వివరాలు పోర్టల్‌లో అప్‌డేట్ అయి ఉండాలి.

**వివరాల తనిఖీ:** PM కిసాన్ అధికారిక పోర్టల్‌లో మీ పేరు, బ్యాంక్ ఖాతా నంబర్, ఇతర వివరాలు సరిగ్గా ఉన్నాయో లేదో ఒకసారి చూసుకోండి. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా, పారదర్శకంగా సాగుతున్న ఈ పథకం గురించి ఏవైనా సందేహాలుంటే అధికారిక వెబ్‌సైట్ ``pmkisan.gov.in`` ను సందర్శించవచ్చు. పెరుగుతున్న సాగు ఖర్చుల దృష్ట్యా, కేంద్రం అందించే ఈ రూ.2,000 సాయం రైతులకు గొప్ప ఊరటనిస్తుంది. ఫిబ్రవరి నాటికి నిధులు విడుదలయ్యే సూచనలు కనిపిస్తుండటంతో రైతులు తమ %ఖ్జ%, ఇతర ఫార్మాలిటీలను ముందే పూర్తి చేసుకోవడం ఉత్తమం.

## అప్పట్లో 5 పైసలే.. లక్షను రూ. 6 కోట్లు చేసిన లచ్చిందేవి స్టాక్.. ఈ పెన్నీ స్టాక్ మీ దగ్గరుందా..




స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు అనేవి కచ్చితంగా రిస్క్‌తో కూడుకున్నవి. అయితే, ఆచితూచి అడుగులు వేసిన ఇన్వెస్టర్లకు మాత్రం కళ్లు చెదిరే లాభాలు అందుతుంటాయి. ఇందుకోసం ఎన్నో ప్రణాళికలు, నిపుణుల సలహాలు తీసుకోవాల్సి ఉంటుంది. తాజాగా ఓ పెన్నీ స్టాక్ మైండ్ బ్లోయింగ్ లాభాలతో పెట్టుబడుదారులకు షాకచ్చింది. స్టాక్ మార్కెట్‌లో అప్పుడప్పుడు కొన్ని మ్యాజిక్స్ జరుగుతుంటాయి. అప్పట్లో కేవలం 5 పైసలు మాత్రమే ఉన్న ఒక షేర్, కేవలం ఐదేళ్లలోనే ఇన్వెస్టర్ల తలరాతను మార్చేసింది. అదే ఇంటిగ్రేటెడ్ ఇండస్ట్రీస్. ఒకప్పుడు చిల్లర నాణెం విలువ కూడా లేని ఈ స్టాక్, నేడు మల్టీబ్యాగర్‌గా మారి లక్షాధికారులను కోటీశ్వరులుగా మార్చేసింది. ఆ అదుతే ప్రయాణం తాలూకు విశేషాలు చూస్తే కచ్చితంగా కళ్లు చెదరాల్సిందే.

**ముఖ్యమైన గణాంకాలు (The Mind-Boggling Stats):**

**ఒక చిన్న పెట్టుబడి ఐదేళ్లలో ఎలా పెరిగిందో ఈ గణాంకాలు చూస్తే ఆశ్చర్యం కలగక మానదు:**

5 ఏళ్ల క్రితం (2020-21) ఈ షేర్ ధర కేవలం రూ. 0.05 (5 పైసలు)గా ఉంది. అయితే, ఇందులో ఆనాడు ఓ వ్యక్తి రూ.1,00,000 (లక్ష) పెట్టుబడి పెట్టి వదిలిస్తే.. ప్రస్తుతం (2025-26) ఈ షేర్ ధర విలువ రూ. 30.00లుగా మారింది.అంటే సదరు వ్యక్తి పెట్టిన రూ. 1 లక్ష పెట్టుబడి ఏకంగా రూ. 6,00,00,000 (6 కోట్లు)గా మారేదన్నమాట.

**గంభీర్ సర్జికల్ స్ట్రైక్ తో ముగ్గురు స్టార్ ప్లేయర్లు ఔట్..?**

గమనిక: ఇది కేవలం షేర్ ధర పెరగడమే కాకుండా, మధ్యలో కంపెనీ ప్రకటించే స్టాక్ స్ప్లిట్స్ బోనస్ షేర్ల వల్ల కలిగే ప్రయోజనం కూడా ఉందని గమనించాలి.

**ఆసక్తికరమైన విషయాలు (Interesting Facts):**

అనూహ్య వృద్ధి: ఈ కంపెనీ షేర్ విలువ ఐదేళ్లలో దాదాపు 60,000% పైగా పెరిగింది. సాధారణంగా బ్లూచిప్ కంపెనీలు ఇలాంటి వృద్ధి సాధించడానికి దశాబ్దాల కాలం పడుతుంది. రంగం మార్పు: ఇంటిగ్రేటెడ్ ఇండస్ట్రీస్ తొలుత ఒక రకమైన వ్యాపారంలో ఉన్నప్పటికీ, తర్వాత ఆహార శుద్ధి సేంద్రీయ ఉత్పత్తుల రంగంలోకి ప్రవేశించి తన వ్యాపారాన్ని విస్తరించింది. నిలకడైన లాభాలు: కేవలం ఊహాగానాలతోనే కాకుండా, కంపెనీ ఆర్థిక ఫలితాలు కూడా మెరుగుపడటంతో ఇన్వెస్టర్లలో నమ్మకం పెరిగింది. మల్టీబ్యాగర్ ప్రయాణం: 2023-24 కాలంలో ఈ స్టాక్ వరుసగా అప్పర్ సర్క్యూట్లను తాకుతూ వార్తల్లో నిలిచింది.

**ఇన్వెస్టర్లు నేర్చుకోవాల్సిన పాఠాలు:**

1. ఓపికే పెట్టుబడి: 5 పైసల వద్ద ఉన్నప్పుడు కొన్న ఇన్వెస్టర్లు, మధ్యలో వచ్చే ఒడిదుడుకులకు భయపడకుండా ఐదేళ్ల పాటు హోల్డ్ చేయడం వల్లే ఈ స్థాయిలో లాభాలు పొందారు.

2. పెన్నీ స్టాక్ రిస్క్: ఇలాంటి లాభాలు చూసి అన్ని పెన్నీ స్టాక్స్‌లో పెట్టుబడి పెట్టడం ప్రమాదకరం. 100 పెన్నీ స్టాక్స్‌లో ఒకటి మాత్రమే ఇలాంటి 'మల్టీబ్యాగర్' అవుతుంది, మిగిలినవి కనుమరుగయ్యే అవకాశం ఉంది.

3. ఫండమెంటల్స్ ముఖ్యం: కంపెనీ అప్పులు తీర్చుకుంటూ, లాభాల బాటలో పయనిస్తుంటేనే ఆ స్టాక్ ఎక్కువ కాలం రాణిస్తుంది.

ఇంటిగ్రేటెడ్ ఇండస్ట్రీస్ కథ స్టాక్ మార్కెట్ చరిత్రలో ఒక అదుతేం. సరైన సమయంలో సరైన స్టాక్‌ను గుర్తించి, మొండిగా వేచి ఉంటే మార్కెట్ కల్పవృక్షంలా మారుతుందని ఈ షేర్ నిరూపించింది. అయితే, కొత్త ఇన్వెస్టర్లు ఇలాంటి స్టాక్స్‌లో పెట్టుబడి పెట్టే ముందు నిపుణుల సలహా తీసుకోవడం శ్రేయస్కరం.

## రూ.24 వేల SIPతో రూ.6 కోట్లు సంపాదించాలంటే.. ఎంత టైమ్ పడుతుంది? ఎలా ఇన్వెస్ట్ చేయాలంటే?




దీర్ఘకాలికంగా సంపదను సృష్టించడానికి మ్యూచువల్ ఫండ్లలో SIPలు ఉత్తమ మార్గం. ద్రవ్యోల్బణ ప్రభావాన్ని అధిగమించడానికి స్టెప్-అప్ SIP లను ఉపయోగించడం ముఖ్యం. నెలవారీ చిన్న పెట్టుబడులు, క్రమశిక్షణతో కూడిన విధానం ద్వారా, మీ ఆర్థిక లక్ష్యాలను సాధించవచ్చు. మరిన్ని వివరాలు ఇలా ఉన్నాయి.. దీర్ఘకాలంలో సంపదను నిర్మించడం అంటే కేవలం అధిక రాబడి ఇచ్చే వాటిలో పెట్టుబడి పెట్టడం మాత్రమే కాదు. క్రమశిక్షణ కలిగిన పెట్టుబడి అలవాట్లను అవలంబించడం. పదవీ విరమణ వంటి దీర్ఘకాలిక లక్ష్యాల కోసం పెట్టుబడి పెట్టాలనుకునే వారికి మ్యూచువల్ ఫండ్లలో %ూఖ్రా%లు (సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్‌లు) ప్రాధాన్యతనిచ్చే పద్ధతిగా మారాయి. ఈక్విటీలతో కొద్ది మొత్తంలో బంగారాన్ని కలిపి, పెట్టుబడిని చాలా కాలం పాటు నిర్వహిస్తే, నెలవారీగా చేసే చిన్న పెట్టుబడి కూడా కాలక్రమేణా గణనీయమైన మూలధనాన్ని పెంచుతుంది. మీరు ప్రతి నెలా రూ.24,000 పెట్టుబడి పెడుతుంటే, ఈ మొత్తాన్ని ఆరు ఈక్విటీ మ్యూచువల్ ఫండ్లలో దాదాపు సమానంగా విభజించారు. పరాగ్ పారిఖ్ ఫ్లెక్సిక్యాప్, కోటక్ మల్టీక్యాప్, ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ రిటైర్మెంట్ ప్యూర్ ఈక్విటీ ఫండ్, ఇన్వెస్కో ఇండియా లార్జ్ అండ్ మిడ్‌క్యాప్, మోతీలాల్ ఓస్వాల్ మిడ్‌క్యాప్, బంధన్ స్మాల్ క్యాప్. ప్రతి ఫండ్‌లోని %ూఖ్రా% దాదాపు రూ.4,001లో ఇన్వెస్ట్ చేశారు. ఆప్టిమా మనీ మేనేజర్స్ %వీణ% పంకజ్ మథ్‌పాల్ ప్రకారం 22 సంవత్సరాలు ఈక్విటీ పెట్టుబడికి అనువైనది. ఈ లెక్కన సగటు వార్షిక రాబడి 12 శాతం అని ఊహిస్తే, మీ ప్రస్తుత %ూఖ్రా% రూ.24,000, 22 సంవత్సరాలలో సుమారు రూ.3 కోట్లు కావచ్చు. అయితే ద్రవ్యోల్బణం ఇంత సుదీర్ఘ కాలంలో డబ్బు వాస్తవ విలువను గణనీయంగా తగ్గిస్తుంది. ఇక్కడే స్టెప్-అప్ %ూఖ్రా%ల ప్రాముఖ్యత వస్తుంది. ప్రతి సంవత్సరం %ూఖ్రా% మొత్తాన్ని 10 శాతం పెంచితే, అదే పెట్టుబడి 22 సంవత్సరాలలో సుమారు రూ.6 కోట్లకు చేరుకుంటుంది. ఆదాయం సాధారణంగా కాలక్రమేణా పెరుగుతుంది, కాబట్టి %ూఖ్రా%లను పెంచడం ఒక ముఖ్యమైన భాగం.




## డైరెక్టర్లే హీరోలైపోతే హీరోల పరిస్థితేంటి బాస్!

బ్లాక్ బస్టర్ సినిమాలతో దర్శకులుగా ప్రత్యేకతను చాటుకున్న దర్శకులు ఇప్పుడు కొత్త అవతారం ఎత్తడం ఆనవాయితీగా మారుతోంది. తమిళంలో భాగ్యరాజా నుంచి ప్రదీప్ రంగనాథన్ వరకు క్రేజీ దర్శకులు హీరోగా మారి వరుస సినిమాలతో ఆకట్టుకోవడం చూస్తూనే ఉన్నాం. ఖైదీ, విక్రమ్ సినిమాలతో టాలెంటెడ్ డైరెక్టర్ల జాబితాలో చేరిన లోకేష్ కనగరాజ్ త్వరలో హీరోగా అరంగేట్రం చేయబోతున్న విషయం తెలిసిందే. ఈ తరహాలోనే మరో యంగ్ డైరెక్టర్ హీరోగా పరిచయం కాబోతున్నాడు. ఒక్క పోస్టర్‌తో మొత్తం క్లారిటీ ఇచ్చేశారు! తనే అభిషన్ జీవింత్. శశికుమార్, సిమ్రాన్ జంటగా నటించిన తమిళ బ్లాక్ బస్టర్ టూరిస్ట్ ఫ్యామిలీ. 2025 ఏప్రిల్ 29న సైలెంట్‌గా విడుదలై తమిళంతో పాటు తెలుగు, మలయాళ, కన్నడ, హిందీ భాషల్లో సంచలన విజయాన్ని సొంతం చేసుకుంది. శ్రీలంకలో ఆర్థిక సంక్షభం తలెత్తడంతో చెన్నైకి చేరుకున్న ఓ శ్రీలంకన్ ఫ్యామిలీ నేపథ్యంలో ఆద్యంత ఆసక్తికరంగా ఈ మూవీని రూపొందించారు. మౌత్ టాక్‌తో బాక్సాఫీస్ వద్ద దాదాపు రూ.100 కోట్లు రాబట్టిన ఈ సినిమా 2025లో విడుదలైన తమిళ సినిమాల్లో దిబెస్ట్ ఫిల్మ్‌గా నిలిచింది. మహాకాళి ఎదుట గ్యాంగ్‌స్టర్ రెహ్మాన్ డెకాయిత్ ఈ సినిమాతో యంగ్ టాలెంటెడ్ అభిషన్ జీవింత్ దర్శకడిగా పరిచయమయ్యాడు. తొలి సినిమాతోనే టాలెంటెడ్ డైరెక్టర్‌గా విమర్శకుల ప్రశంసల్ని దక్కించుకున్నాడు. రాజమౌళి, రజనీకాంత్ సైతం ఈ దర్శకుడిపై ప్రశంసల వర్షం కురిపించడంతో దర్శకుడు అభిషన్ జీవింత్ నెట్టింట ట్రెండ్ అయ్యాడు. దర్శకుడిగా తొలి ప్రయత్నంలోనే వంద కోట్ల క్లబ్‌లో చేరిన సినిమాని అందించి తన సత్తా చాటుకున్న అభిషన్ జీవింత్ ఇప్పుడు మరో అడుగు వేస్తున్నాడు. తను హీరోగా రొమాంటిక్ కామెడీ లవ్‌స్టోరీతో పరిచయం కాబోతున్నాడు. సాయిపల్లవిని ఇబ్బందిపెట్టిన దురంధర్? ఇప్పటికే యంగ్ డైరెక్టర్ ప్రదీప్ రంగనాథన్ హీరోగా మారి లవ్ టుడే, డ్రాగన్, డ్యూడ్ వంటి సినిమాలతో వరుస హిట్‌లని సొంతం చేసుకుని మరో రొమాంటిక్ కామెడీ లవ్ ఇన్సూరెన్స్ కంపనీ తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న వేళ టూరిస్ట్ ఫ్యామిలీ డైరెక్టర్ అభిషన్ జీవింత్ హీరోగా పరిచయం కాబోతుండటం ఆసక్తికరంగా మారింది. అభిషన్ జీవింత్ హీరోగా నటిస్తున్న మూవీ విత్ లవ్. మదన్ డైరెక్టర్‌గా పరిచయం అవుతున్నాడు. రేఖాచిత్రం ఛాంపియన్ సినిమాల ఫేమ్ అనస్వర రాజన్ ఇందులో హీరోయిన్‌గా నటిస్తోంది. సుకుమార్ సినిమాకు చరణ్ టార్గెట్? ఇటీవలే టైటిల్ టీజర్‌ని విడుదల చేశారు. న్యూ ఇయర్‌సందర్భంగా అభిషన్ జీవింత్ ఈ మూవీకి సంబంధించిన కీలక అప్‌డేట్‌ని సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకున్నాడు. విత్ లవ్ మిమ్మల్ని నవ్విస్తుంది. సంతోషపరుస్తుంది. మీరు నిజంగా ప్రేమించబడ్డారనే భావనని కలిగిస్తుంది. సినిమా ఫైనల్ ఔట్‌పుట్ చూసుకున్నాక నేను చాలా హ్యాపీ ఫీలయ్యాను. మా ప్రయత్నాలు అర్థవంతమైన ఫలితాన్ని ఇచ్చాయని తెలిసి నేను చాలా సంతోషించాను. ఇది ప్రతి ఒక్కరికీ ప్రత్యేకమైన సినిమా అవుతుందని నేను నమ్ముతున్నాను అని పేర్కొన్నాడు. రొమాంటిక్ కామెడీ లవ్ డ్రామాగా రూపొందుతున్న ఈ మూవీ ఈ ఏడాది ఫిబ్రవరి 6న ప్రేక్షకుల ముందుకు

## విదేశాల్లో షూటింగ్ అప్పుడు నిధి ఏం చేస్తుందంటే?



సౌత్ బ్యూటీ నిధి అగర్వాల్ హీరోయిన్ గా వస్తున్న సినిమా ది రాజా సాబ్. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా నటించిన సినిమాకు మారుతి దర్శకత్వం వహించారు. కామెడీ హారర్ థ్రిల్లర్ గా తెరకెక్కిన ఈ మూవీలో నిధి అగర్వాల్ తో పాటు మాళవిక మోహనన్, రిద్ది కుమార్ కూడా హీరోయిన్లుగా నటిస్తున్నారు. సంక్రాంతి కానుకగా జనవరి 9న రాజా సాబ్ ప్రేక్షకుల ముందుకు రానుంది. రాజా సాబ్ ప్రమోషన్స్ లో యాక్టివ్ గా పాల్గొంటున్న నిధి బత్తాయిల్ని బత్తాయిలతోనే కొట్టమని చెప్పాడు..యుద్ధం ప్రకటించిన అన్వేష్! రిలీజ్ డేట్ దగ్గర పడుతుండటంతో చిత్ర యూనిట్ ప్రమోషన్స్ ను వేగవంతం చేసింది. అందులో భాగంగానే మీడియా ముందుకొచ్చి రాజా సాబ్ ను తెగ ప్రమోట్ చేస్తున్నారు నిధి. అయితే ప్రస్తుతం నిధి పేరు టాలీవుడ్ ఇండస్ట్రీలో మార్మోగిపోతుంది. రాజా సాబ్ ప్రమోషన్స్ లో భాగంగా ఇంటర్వ్యూల్లో పాల్గొంటున్న నిధి పలు ఇంట్రెస్టింగ్ విషయాలను వెల్లడిస్తున్నారు. విదేశాలకు వెళ్లినప్పుడు నేనే వండుకుంటా షూటింగ్ కోసం గ్రీస్ వెళ్లినప్పుడు బ్రేక్‌ఫాస్ట్, డిన్నర్ కోసం సొంత గ్యాస్ సిలిండర్, పాన్, కిరాణా సామాగ్రిని తీసుకెళ్లానని, బయటకు వెళ్లినప్పుడు హెల్తీ ఫుడ్ కావాలంటే ఇది తప్పని, అన్నీ తీసుకెళ్లి తానే సొంతంగా వండుకుని బ్రేక్‌ఫాస్ట్, డిన్నర్ హెల్తీగా తింటానని నిధి చెప్పుకొచ్చారు. విదేశాలకు వెళ్లినప్పుడు తాను ఫుడ్ గా బ్రెడ్, అవకాడో, ఎగ్స్ ఎక్కువగా తీసుకుంటానని నిధి తెలిపారు. %గూశ్రీంశీ =ఘుఎ% - ఒక్క పోస్టర్‌తో మొత్తం క్లారిటీ ఇచ్చేశారు! షూటింగ్ కు ఇబ్బంది రాకూడదనే.. బయటకు వెళ్లినప్పుడు హెల్తీ ఫుడ్ తినకపోతే ఆరోగ్యం పాడవుతుందని, అందుకే ఆరోగ్యంగా ఉండేందుకు తానే మంచి ఫుడ్ ను వండుకుని తింటానని, షూటింగ్ కు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా ఉండేందుకే తాను ఇలా సెటప్ చేసుకున్నట్లు నిధి చెప్పుకొచ్చారు. అంతేకాదు, ఇది మంచి ఐడియా అని, ఎవరికైనా నచ్చితే ఫాలో అవొచ్చని కూడా ఆమె తెలిపారు. ప్రభాస్ ట్రూ డార్లింగ్ చిత్ర ప్రమోషన్స్ లో భాగంగా ప్రభాస్ గురించి మాట్లాడుతూ, ఆయన ట్రూ డార్లింగ్ అని, చాలా కైండ్, రియల్లీ టాలెంటెడ్ అని, చాలా హంబుల్ మరియు ఎంతో అద్భుతమైన వ్యక్తి అని నిధి చెప్పుకొచ్చారు. ఇక నిధి విషయానికొస్తే ఇస్మార్ట్ శంకర్ మూవీతో బ్లాక్ బస్టర్ అందుకున్న అమ్మడు రీసెంట్ గా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సరసన హరి హర వీరమల్లు సినిమాలో నటించారు. కానీ ఆ సినిమా తనకు నిరాశనే మిగిల్చింది. ప్రస్తుతం నిధి ఆశలన్నీ రాజా సాబ్ పైనే ఉన్నాయి.

## న్యూ ఇయర్ స్పెషల్..
## కొత్త పోస్టర్లతో ఆకట్టుకున్న సెలబ్రిటీస్!



కొత్త ఏడాది అటు ప్రేక్షకులలో సరికొత్త జోష్ నింపడానికి ఇప్పటికే కుర్ర హీరోలను మొదలుకొని స్టార్ హీరోల వరకు తమ సినిమాలకు సంబంధించి కొత్త పోస్టర్లను విడుదల చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటున్నారు . అంతేకాదు ఈ కొత్త ఏడాది న్యూ ఇయర్ సందర్భంగా విడుదల చేసిన ప్రతి పోస్టర్ కూడా ఆడియన్స్ లో అంచనాలు పెంచుతున్నాయి. మరి ఈ నూతన సంవత్సర సందర్భంగా ఎవరెవరు తమ పోస్టర్లతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారో ఇప్పుడు చూద్దాం. స్పిరిట్ - ప్రభాస్: బత్తాయిల్ని బత్తాయిలతోనే కొట్టమని చెప్పాడు..యుద్ధం ప్రకటించిన అన్వేష్! ప్రస్తుతం రెబల్ స్టార్ ప్రభాస్.. మారుతీ దర్శకత్వంలో ది రాజా సాబ్ సినిమా చేస్తున్నారు. ఈ సినిమా సంక్రాంతి సందర్భంగా జనవరి 9న విడుదల కాబోతోంది. అలాగే మరోవైపు సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో స్పిరిట్ సినిమా చేస్తున్నారు. ఇప్పటికే సినిమా షూటింగ్ కూడా మొదలవగా.. తాజాగా న్యూ ఇయర్ సందర్భంగా అర్ధరాత్రి 12 గంటలకు ఈ సినిమా నుండి ప్రభాస్ ఫస్ట్ లుక్ పోస్టర్ ను విడుదల చేశారు. ఇందులో ప్రభాస్ తోపాటు హీరోయిన్ త్రిప్తి కూడా ఉండడం గమనార్హం. %గూశ్రీంశీ =ఘుఎ% - ఒక్క పోస్టర్‌తో మొత్తం క్లారిటీ ఇచ్చేశారు! ది బ్లాక్ గోల్డ్ -సంయుక్త మీనన్: సార్ , విరూపాక్ష వంటి చిత్రాలతో ప్రేక్షకులను ఆకట్టుకున్న సంయుక్త మీనన్ తాజాగా లేడీ ఓరియంటెడ్ మూవీ ది బ్లాక్ గోల్డ్. ఈ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుంది. సమ్మర్లో రిలీజ్ కానున్న ఈ చిత్రం నుండి తాజాగా మేకర్స్ ఫస్ట్ లుక్ పోస్టర్ను రిలీజ్ చేశారు. ఇందులో సంయుక్త గాయాలతో ఒక చేత్తో గన్ను పట్టుకుని.. సీరియస్ లుక్కులో కనిపించింది. యాక్షన్ థ్రిల్లర్ మూవీగా రాబోతున్న ఈ చిత్రం నుంచి విడుదల చేసిన ఈ పోస్టర్ సినిమాపై అంచనాలు పెంచేసింది. ఇక ఈ చిత్రాన్ని యోగేష్ కేఎంసీ దర్శకత్వం వహించగా.. మాగంటి పిక్చర్స్ తో హాస్య మూవీస్ బ్యానర్ పై రాజేష్ దండా నిర్మించారు. మహాకాళి ఎదుట గ్యాంగ్‌స్టర్ రెహ్మాన్ డెకాయిత్ ది పారడైజ్ - నాని: ఇదివరకే దసరా సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న నాని మళ్లీ అదే డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెలతో ది పారడైజ్ అనే సినిమాను చేస్తున్నారు. మార్చి 26న విడుదల కాబోతున్న ఈ సినిమా నుంచి తాజాగా నాని పోస్టర్ ను పంచుకున్నారు మేకర్స్. ఇందులో నాని కళ్ళకు గ్లాసెస్ పెట్టుకొని జడ వేసుకొని యాక్షన్ లుక్కులో కనిపించారు. జడల్ జమన అంటూ నాని పోస్టర్ ను చిత్ర బృందం పంచుకుంది. ఉస్తాద్ భగత్ సింగ్ - పవన్ కళ్యాణ్: పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ గతంలో హరీష్ శంకర్ దర్శకత్వంలో గబ్బర్ సింగ్ సినిమా చేసి మంచి విజయం అందుకున్నారు. ఇప్పుడు మళ్లీ అదే డైరెక్టర్ తో 13 ఏళ్ల తర్వాత ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా చేస్తున్నారు. ఈ న్యూ ఇయర్ సందర్భంగా పవన్ కళ్యాణ్ స్టైలిష్ గా ఒక చేతిలో గన్ మరొక చేతిలో రేడియో పట్టుకున్న ఆయన పోస్టర్ను పంచుకున్నారు మేకర్స్. అంతేకాదు మరో కొత్త ప్రాజెక్టును కూడా ఆయన ప్రకటించారు. సాయిపల్లవిని ఇబ్బందిపెట్టిన దురంధర్? ఇక వీటితోపాటు అఖిల్ - లెనిన్, సూర్య - కరుప్పు, ప్రభాస్ - ది రాజా సాబ్, రవితేజ - భర్త మహాశయులకు విజ్ఞప్తి, విజయ్ దళపతి - జననాయగన్ చిత్రాలతో పాటు మరికొన్ని పోస్టర్లు కూడా ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.

## సాయిపల్లవిని ఇబ్బందిపెట్టిన దురంధర్?



దక్షిణాదిన ఎదురేలేని స్టార్ గా వెలిగిపోతోంది సాయిపల్లవి. వరుసగా బ్లాక్ బస్టర్ హిట్స్ లో నటిస్తోంది. అసలు జయాపజయాలతో పని లేని నటిగా వరుస అవకాశాలు అందుకుంటోంది. తనదైన నటన, అదుతే డ్యాన్సింగ్ స్కిల్‌తో ఇప్పటికే పరిశ్రమలోకి వేవ్స్ పంపిన సాయిపల్లవి ఇటీవల వరుసగా పాన్ ఇండియన్ సినిమాల్లో అవకాశాలు అందుకుంటోంది. ముఖ్యంగా నితీష్ తివారీ తెరకెక్కిస్తున్న రామాయణం లో సీతాదేవి పాత్రలో అవకాశం అందుకుంది ఈ భామ. ఈ చిత్రంలో రణబీర్ కపూర్ శ్రీరాముడిగా నటిస్తున్నారు. దీంతో పాటు మిస్టర్ పర్ఫెక్ట్ అమీర్ ఖాన్ కుమారుడు జునైద్ ఖాన్ సరసన నటించిన రొమాంటిక్ డ్రామా మేరే రహెూ విడుదలకు సిద్ధమైంది. సాయిపల్లవి మరోసారి క్లాసిక్ మూవీతో ఫ్యాన్స్ ని అలరించనుంది. ఒక్క పోస్టర్‌తో మొత్తం క్లారిటీ ఇచ్చేశారు! అయితే సాయిపల్లవి సినిమాకి దురంధర్ బిగ్ బ్రేక్స్ వేసాడని గుసగుస వినిపిస్తోంది. నిజానికి మేరే రహే చిత్రాన్ని గత ఏడాది డిసెంబర్ 12న విడుదల చేయాలని ప్లాన్ చేసారు. కానీ అనూహ్యంగా వాయిదా పడింది. దీనికి కారణం రణ్‌వీర్ సింగ్ నటించిన దురంధర్ అదుతేంగా ఆడుతుండటమే. ఈ చిత్రం విడుదలై కొన్ని వారాల పాటు అద్భుత వసూళ్లను సాధించిన సంగతి తెలిసిందే. అదే సమయంలో కార్తీక్ ఆర్యన్ రొమాంటిక్ కామెడీ కూడా విడుదలైంది. దీంతో ఇది సరైన సమయం కాదని భావించి అమీర్ ఖాన్ బృందం ఈ చిత్రాన్ని తరవాత విడుదల చేయాలని నిర?యించినట్టు తెలిసింది. మహాకాళి ఎదుట గ్యాంగ్‌స్టర్ రెహ్మాన్ డెకాయిత్ ఆమిర్ ఖాన్ ప్రొడక్షన్స్ నిర్మించిన ఈ చిత్రం ఇప్పుడు 2026 వేసవిలో విడుదల కానుంది. పరిశ్రమలోని ప్రముఖులు జూలై రిలీజ్ సరైన ఆలోచన అని సూచిస్తున్నారు. మేరే రహెూ మూవీ చిత్రీకరణ సహా పోస్ట్ ప్రొడక్షన్ పూర్తయింది. ఏప్రిల్ 2025 నాటికి టాకీ చిత్రీకరణ ముగిసింది. ఈ ప్రాజెక్ట్ మార్కెటింగ్ బాధ్యతలను స్వయంగా ఆమిర్ ఖాన్ చూసుకుంటున్నారు. ట్రేడ్ ప్రకారం.. రిలీజ్ తేదీని వాయిదా వేయడం వెనక అమీర్ కీలక పాత్ర పోషించారు. డిసెంబర్ చాలా ఒత్తిడితో కూడిన సమయం. దురంధర్ అదుతేంగా ఆడుతోంది. కార్తీక్ సినిమా కూడా వచ్చింది. అందుకే దీనిని వాయిదా వేసారని తెలుస్తోంది. మేరే వంటి కంటెంట్ ఆధారిత ప్రేమథా చిత్రం బాక్సాఫీస్ వద్ద ఆ రెండిటితో పోటీపడి బలమైన స్థానం సంపాదించుకోవడం కష్టమని ఆ అంతర్గత వ్యక్తి పేర్కొన్నారు. అందుకే జూలై సరైన సమయం అని నిర?యించినట్టు తెలిసింది. ఈ సినిమాకి ఎక్కువ స్క్రీన్లు అవసరమని కూడా అమీర్ భావిస్తున్నారట. సాయి పల్లవి- జునైద్ ఖాన్ నటించిన ఈ చిత్రం 2016 థాయ్ రొమాన్స్ వన్ డే చిత్రానికి హిందీ రీమేక్. ఈ చిత్రానికి సునీల్ పాండే దర్శకత్వం వహించారు. ఇది సాయి పల్లవికి ఒక కీలక మైలురాయి. మేరే రహెూ అధికారిక విడుదల తేదీ ఇంకా ప్రకటించలేదు.

## ఒక్క పోస్టర్‌తో మొత్తం క్లారిటీ ఇచ్చేశారు!

దళపతి విజయ్ నటిస్తున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ జన నాయగన్. సరికొత్త కథలతో దర్శకుడిగా ప్రత్యేకతను చాటుకున్న హెచ్.వినోద్ దర్శకుడు. కన్నడంలో పలు విజయవంతమైన చిత్రాలని నిర్మించి ప్రస్తుతం భారీ పాన్ ఇండియా మూవీస్‌ని కన్నడ, తమిళ, తెలుగు భాషల్లో నిర్మిస్తున్న కె.వి.ఎన్ ప్రొడక్షన్స్ ఈ మూవీని అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మించింది. పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ మూవీలో హీరోయిన్‌గా బుట్టబొమ్మ పూజా హెగ్డే నటిస్తుండగా కథకు కీలకమైన క్యారెక్టర్‌లో ప్రేమలు, డ్యూడ్ చిత్రాల ఫేమ్ మమితా బైజు నటిస్తోంది. మహాకాళి ఎదుట గ్యాంగ్‌స్టర్ రెహ్మాన్ డెకాయిత్ ప్రమోషనల్ కంటెంట్‌తో ఇప్పటికే వార్తల్లో నిలిచి బిజినెస్ పరంగా సరికొత్త రికార్డులు సృష్టిస్తున్న జన నాయగన్ రీసెంట్‌గా మలేసియాలోని కౌలాలంపూర్‌లో రిలీజ్ చేసిన ఆడియో వేడుకతో మరో రికార్డుని సొంతం చేసుకుంది. విదేశాల్లో జరిగిన ఆడియో రిలీజ్ చేసిన తొలి సినిమా నిలిచిన జన నాయగన్ ఈ వేడుకలో 90వేలకు పైగా అభిమానులు పాల్గొనడంతో మలేసియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానాన్ని దక్కించుకుంది. ఇదిలా ఉంటే ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్న ఈ మూవీని తమిళంతో పాటు తెలుగు, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో భారీగా జనవరి 9న రిలీజ్ చేస్తున్నారు. సాయిపల్లవిని ఇబ్బందిపెట్టిన దురంధర్? తెలుగులో జన నాయకుడు గా రిలీజ్ అవుతున్న ఈమూవీపై ప్రారంభం నుంచే ఓ ఆసక్తికరమైన వార్త చక్కర్లు కొడుతోంది. ఈ మూవీని తెలుగు సూపర్ హిట్ ఫిల్మ్ భగవంత్ కేసరి ఆధారంగా రీమేక్ చేస్తున్నారని ప్రచారం జరుగుతోంది. అయితే దర్శకుడు హెచ్. వినోద్ మాత్రం అంగీకరించడం లేదు. అందులో నిజం లేదని చెప్పలేనని అంటూనే అది నిజం కాదని, ఇది పూర్తిగా దళపతి విజయ్ సినిమా అన్నాడు. ఇక %--%భగవంత్ కేసరి%--%కి దర్శకత్వం వహించి అని రావిపూడిదీ అదే మాట. సుకుమార్ సినిమాకు చరణ్ టార్గెట్? ఆది పూర్తిగా దళపతి విజయ్ సినిమా అని చెబుతూనే తనని వారు ఎంత వరకు ఉపయోగించుకున్నారో సినిమా రిలీజ్ తరువాతే తెలుస్తుందని చెప్పడం అనుమానాలకు తావిస్తోంది. దర్శకుడు హెచ్.వినోద్ ఏమో రీమేక్ కాదని చెప్పలేను కానీ ఇది పూర్తిగా విజయ్ సినిమా అంటాడు.. అనిల్ రావిపూడి మాత్రం తనని ఎంత వరకు ఉపయోగించుకున్నారో చూడాలంటాడు. ఈ కన్‌ఫ్యూజన్ స్టేట్‌మెంట్‌లతో ఇద్దరు డైరెక్టర్లు కొంత వరకు ఇది %--%భగవంత్ కేసరి%--% రీమేక్ అనే క్లారిటీ ఇచ్చేస్తే తాజాగా విడుదల చేసిన పోస్టర్‌తో మేకర్స్ ఫుల్ క్లారిటీ ఇచ్చేశారు. %గూశ్రీంశీ =ఘుఎ% - 2050లో 'షారుఖ్ ఖాన్ ఎవరు?' అని అడగొచ్చు జనవరి 9న తమిళంతో పాటు తెలుగు, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో రిలీజ్ కానుండటంతో మేకర్స్ జనవరి 3న తెలుగు వెర్షన్ ట్రైలర్‌ని రిలీజ్ చేయబోతున్నారు. ఇదే విషయాన్ని తెలియజేస్తూ ఓ పోస్టర్‌ని షేర్ చేశారు. ఈ పోస్టర్‌లో విజయ్ గన్ ఫైర్ చేస్తుంటే అదే గన్ పై స్టార్టింగ్‌లో గన్ పట్టుకుని బాబిడియోల్..గన్ ఎడ్జ్‌లో బందీగా కూర్చున్న మమితా బైజు కనిపించింది. దీంతో %--%జన నాయగన్%--% తెలుగు హిట్ %--%భగవంత్ కేసరి%--% రీమేక్ అని తేలిపోయింది. రీమేక్ అని ముందే చెప్పేస్తే ప్రేక్షకులలో ఆసక్తి తగ్గిపోతుంది. దాని వల్ల విజయ్ లాంటి స్టార్ హీరో సినిమాకు ఓపెనింగ్స్ సమస్య తలెత్తే అవకాశం ఉంది. అందుకే మేకర్స్ %--%భగవంత్ కేసరి%--% కోర్ పాయింట్‌తో ఈ సినిమా చేసినా దాన్ని ఎక్కడా బయటపెట్టకుండా జాగ్రత్తపడుతూ వచ్చారు. అయితే పోస్టర్స్, ప్రచార చిత్రాలు దాన్ని దాచలేకపోవడంతో అసలు విషయం బయటపడుతోంది. ట్రైలర్ తో మరింత ఓపెన్ అయిపోవడం కాయమనే కామెంట్‌లు వినిపిస్తున్నాయి.




## అక్కినేని ఫ్యాన్స్ కు గుడ్ న్యూస్..

**వినరో భాగ్యం విష?కథ ఫేమ్ మురళీ కిషోర్ అబ్బూరి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాను అన్నపూర? స్టూడియోస్, సితార ఎంటర్టైన్మెంటస్ బ్యానర్లలో అక్కినేని నాగార్జున, నాగవంశీ సంయుక్తంగా నిర్మిస్తున్నారు.**




అక్కినేని హీరో అఖిల్ నటిస్తున్న తాజా యాక్షన్ మూవీ లెనిన్. వినరో భాగ్యం విష?కథ ఫేమ్ మురళీ కిషోర్ అబ్బూరి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాను అన్నపూర? స్టూడియోస్, సితార ఎంటర్టైన్మెంటస్ బ్యానర్లలో అక్కినేని నాగార్జున, నాగవంశీ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. భారీ బడ్జెట్ తో రూపొందుతున్న ఈ మూవీపై అక్కినేని ఫ్యాన్స్ ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. జనవరి 5న లెనిన్ ఫస్ట్ సింగిల్ ఈ మూవీలో అఖిల్ మాస్ క్యారెక్టర్ లో కనిపించనున్నారని ఆల్రెడీ టైటిల్ గ్లింప్స్ చూస్తే క్లారిటీ వచ్చింది. ఇదిలా ఉంటే ఈ మూవీ నుంచి మేకర్స్ ఇప్పుడో ఎగ్జైటింగ్ అప్డేట్ ను అందించారు. లెనిన్ మూవీ ఫస్ట్ సింగిల్ గురించి చిత్ర యూనిట్ సోషల్ మీడియాలో అప్డేట్ ను ఇచ్చింది. జనవరి 5వ తేదీన లెనిన్ నుంచి ఫస్ట్ సింగిల్ రిలీజ్ కానుందని, సినిమా ఈ ఇయర్ సమ్మర్ లో రిలీజ్ కానుందని ఓ పోస్టర్ ద్వారా అనౌన్స్ చేయగా ఈ వార్త తెలుసుకుని అక్కినేని ఫ్యాన్స్ ఫుల్ జోష్ లో ఉన్నారు. బత్తాయిల్ని బత్తాయిలతోనే కొట్టమని చెప్పాడు..యుద్ధం ప్రకటించిన అన్వేష్! లెనిన్ డిజప్పాయింట్ చేయదు ఇదిలా ఉంటే రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో ఈ సినిమా గురించి నిర్మాతల్లో ఒకరైన నాగవంశీ కొన్ని ఇంట్రెస్టింగ్ కామెంట్స్ కూడా చేశారు. లెనిన్ మూవీ చాలా బాగా వస్తుందని, సినిమాను ఈ ఇయర్ మార్చిలో రిలీజ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నట్టు ఆయన చెప్పారు. లెనిన్ మూవీ చూశాక అక్కినేని ఫ్యాన్స్ ఎవరూ డిజప్పాయింట్ అవరని, ఈ మూవీ కంటెంట్ విషయంలో తాము చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నట్టు వంశీ తెలిపారు. ఒక్క పోస్టర్‌తో మొత్తం క్లారిటీ ఇచ్చేశారు! అఖిల్ కు కీలకంగా మారిన లెనిన్ సక్సెస్ అయితే ఈ సినిమా సక్సెస్ అఖిల్ కెరీర్ కు ఎంతో కీలకం. కెరీర్ స్టార్టింగ్ నుంచి ఇప్పటివరకు అఖిల్ ఖాతాలో ఒక్క సాలిడ్ హిట్ కూడా లేదు. ఏజెంట్ సినిమా బ్లాక్ బస్టర్ అవుతుందనుకుంటే అది టాలీవుడ్ లోని భారీ డిజాస్టర్లలో ఒకటిగా నిలిచింది. అందుకే అఖిల్ కూడా ఈ సినిమా కోసం ఎంతో కసిగా వర్క్ చేస్తున్నారు. లెనిన్ లో తన క్యారెక్టర్ కోసం లుక్, బాడీ లాంగ్వేజ్ ను కూడా మార్చుకుని పూర్తిగా మేకోవర్ అయ్యారు అఖిల్. భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమా రాయలసీమ బ్యాక్ డ్రాప్ లో తెరకెక్కుతుండగా, తమన్ ఈ మూవీకి మ్యూజిక్ ను అందిస్తున్నారు.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com